APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



జూబ్లీహిల్ ఉప ఎన్నికల్లో గెలుస్తాం

2 లో..

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 30-07-2025 | సంపుటి : 15 | సంచిక : 347 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్



## ఫామ్ హౌజ్‌లో కేసీఆర్ అత్యవసర భేటీ!

- కాళేశ్వరం కమిషన్ నేడో? రేపో? నివేదిక సమర్పించనున్న నేపథ్యం
- ప్రభుత్వ స్పందన మేరకు అనుసరించే వ్యూహ, ప్రతివ్యూహాలపై చర్చ
- ఈ నెల 31న నివేదిక ప్రభుత్వానికి అందనున్నట్లు సమాచారం

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త) :


బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో అత్యవసర భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ నేడో రేపో ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందన మేరకు అనుసరించాల్సిన వ్యూహ ప్రతివ్యూహాలపై కేసీఆర్ చర్చించేందుకు ఈ అత్యవసర భేటీ నిర్వహించినట్లుగా సమాచారం. ఈ భేటీలో కేసీఆర్ తో పాటు కేటీఆర్, హరీష్‌రావు, జి.జగదీష్‌రెడ్డి పాల్గొన్నారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై సుధీర్ఘ విచారణ చేసి తుది నివేదినకు సిద్ధం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్ 2023అక్టోబర్ 21న కుంగిన నేపథ్యంలో విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం 2024 మార్చి 14న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

## కాళేశ్వరం నివేదిక రెడీ

- సీల్డ్ కవర్‌లో సిద్ధం చేసిన జస్టిస్ పిసి ఘోష్ కమిషన్
- త్వరలోనే ప్రభుత్వానికి సమర్పించే అవకాశం



2 లో..



# భూసమస్యల పరిష్కారం రీ సర్వేతోనే సాధ్యం

- సమగ్ర భూ సర్వేకు రేవంత్ సర్కారు వెనుకాడటంపై సర్వత్రా సందేహాలు
- మారుతున్న ప్రభుత్వాలు.. తీరని రైతాంగం భూ వివాదాలు
- భూ కబ్జాల వ్యవహారం బయట పడుతుందనే వెనుకాడుతున్నారా?
- ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత రికార్డుల ప్రక్షాళనతో సరి?
- భూమి రికార్డుల్ని డిజిటలైజ్ చేయాలి అన్న కేంద్ర పథకాన్ని వాడుకోలేదు



(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

దశాబ్దాలుగా తెలంగాణ రైతులను వేధిస్తున్న భూమి సమస్యల పరిష్కారానికి సమగ్ర భూ సర్వే ఒక్కటే మార్గమని ఈ రంగంలోని నిపుణులు చెబుతున్నారు. సమగ్ర సర్వేతో ప్రస్తుతం ఉన్న సమస్యల్లో 90 శాతం వరకూ పరిష్కారం ఐపోతాయని తేల్చి చెబుతున్నారు. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

### మారుతున్న ప్రభుత్వాలు.తీరని రైతుల భూమి వివాదాలు

ప్రభుత్వాలు వస్తున్నాయి. పోతున్నాయి. కానీ తెలంగాణ రైతుల భూమి వివాదాలకు మాత్రం ఒక సమగ్ర పరిష్కారం లభించడం లేదు. ప్రభుత్వాధినేతలు భూమి సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇస్తున్నారు కానీ.. క్షేత్రస్థాయిలో అందుకు అవసరమైన నిర్ణయాలు, ఏర్పాట్లు చేయడం లేదని రెవెన్యూ వ్యవహారాల నిపుణులు చెబుతున్నారు. సమస్య ఎక్కడ ఉన్నదిదాన్నిపరిష్కారం ఎలా? అనే దిశలో ఆలోచించకుండా పాలకులు ఆదేశాలిస్తే అధికారులు ఆఫీసులో కూర్చొని కాగితాలు అటూ ఇటూ మార్చడం తోనే సరిపెడుతున్నారని, దీనితో సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ఒక రైతు అసహనం వ్యక్తం చేశారు. భూమి సమగ్ర సర్వే చేయకుండా కాగితాలు ప్రక్షాళన చేస్తే సమస్యలు పరిష్కారమెలా అవుతుందని సదరు రైతు ప్రశ్నించారు. అయితే భూమి సమస్య భూమి వద్దకు వెళితేనే పరిష్కారమవుతుందని ఒక న్యాయవాది స్పష్టం చేశారు. తెలంగాణలో అన్నిరకాల భూముల సమస్యలు క్రోడీకరిస్తే 42 క్యాటగిరీ లుగా ఉంటాయని, వాటిని సమగ్ర సర్వేతోనే పరిష్కరించడానికి వీలుంటుందని ఆయన తేల్చి చెప్పారు. ఈ దిశగా ప్రయత్నాలు సాగాలని ఆయన అన్నారు.

### ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత రికార్డుల ప్రక్షాళనతో సరి?

ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిన తరువాత సీఎం పదవిని చేపట్టిన కేసీఆర్ ఉమ్మడి రాష్ట్రం నుంచి నలుగుతున్న భూమి సమస్యలన్నింటినీ వంద రోజుల్లో పరిష్కరిస్తానని చెప్పి 2017 ఆగస్టు 15 నుంచి డిసెంబర్ 31

మిగతా 2వ పేజీలో..



## కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

- 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు
- అధికారులకు సిఎం రేవత్ ఆదేశం

హైదరాబాద్- నీలగిరివార్త :

హైదరాబాద్‌ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని

మిగతా 2లో..



## 72 గంటలు

- బిసి రిజర్వేషన్ల కోసం నిరాహార దీక్ష
- ప్రభుత్వ అనుమతితో 4 నుంచి దీక్షకు దిగుతా
- లేదంటే ఎక్కడుంటే అక్కడే దీక్ష చేస్తా
- జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరిక

హైదరాబాద్- నీలగిరివార్త :

బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆగస్టు 4, 5, 6 తేదీల్లో తాను 72 గంటల పాటు నిరాహార దీక్ష చేయబోతున్నానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం ప్రకటించారు. ప్రభుత్వ అనుమతి కోరి దీక్షకు దిగుతానని ఒక వేళ అనుమతి ఇవ్వకపోతే ఎక్కడ కూర్చుంటే అక్కడే నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహ సాధన

మిగతా 2లో..

# ఎవరి హయాంలో పివోకె పాక్ చేజిక్కింది

- 1971లో పివోకెను ఎందుకు స్వాధీనం చేసుకోలే
- ఉగ్రవాదులను హతం చేయడానికి తిథి, వారాలు చూడాలా
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ప్రధాని మోడీ



న్యూఢిల్లీ- నీలగిరివార్త :

ఉగ్రవాదుల ఏరివేతకు తిథి,వార, నక్షత్రాలు చూడాలా అని ప్రధాని ఘాటు విమర్శలు చేశారు. ఎవరి హయాంలో పివోకే పాక్ ఆధీనంలోకి వెళ్లిందో తెలియదా అని విమర్శించారు. 1971లో పివోకెను స్వాధీనం చేసుకునే అవకాశం వచ్చినా చేజార్చుకున్నామని అన్నారు. ఆపరేషన్ మహాదేవ్ ద్వారా పహల్గాంలో దాడికి పాల్పడిన ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చినట్లు ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్ సభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విపక్షాల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆపరేషన్ మహాదేవ్ నిన్న ఎందుకు చేపట్టారని ఆరోపిస్తున్నారు. ఎప్పుడు పట్టుకున్నారు.. నిన్ననే ఎందుకు కాల్చారంటూ ప్రశ్నిస్తున్నారు. ఉగ్రవాదుల్ని హతం చేయడానికి తేదీలు, వారాలు చూడాలా అని ప్రశ్నించారు. ఎవరి కాలంలో పీవోకే.. పాక్ కబ్జాలోకి వెళ్లిందో అందరికీ తెలుసు. దేశభద్రత విషయంలో కాంగ్రెస్ మొదటి నుంచీ ఉదాసీనంగానే వ్యవహరించిందని ప్రధాని మోదీ ఆక్షేపించారు. 1971లో పీవోకేను వెనక్కి తీసుకొనే అవకాశం వచ్చినా ఉపయోగించుకోలేదు. అప్పుడు వేలాది మంది పాక్ సైనికులు మనకు బందీలుగా చిక్కారు. 1971లో మన సైన్యం పాక్ భూభాగంలో వేల కిలోమీటర్లు ముందు కెళ్లింది. ముందుచూపుతో వ్యవహరించి ఉంటే పీవోకేను అప్పుడే తిరిగి పొందే వాళ్లం. పీవోకేను తిరిగి పొందే సువర్ణావకాశాన్ని కాంగ్రెస్ వృథా చేసింది. 1974లో కచ్చతీవు దీవులను శ్రీలంకకు అప్పగించారు. కచ్చతీవు దీవులు శ్రీలంకకు వెళ్లిపోవడంతో

మిగతా 2వ పేజీలో..



## బీసీ రిజర్వేషన్ల విషయంలో మభ్య పెడుతున్న కాంగ్రెస్

- పాత రిజర్వేషన్లతో ఎన్నికలు జరిపేలా కుట్రలు
- ఢిల్లీకి వెళతామని కొత్త డ్రామాలకు తెర లేపారు
- ఆగస్ట్ 8న కరీంనగర్ వేదికగా బిసి సభ
- మాజీమంత్రి తలసాని శ్రీనివాస యాదవ్

హైదరాబాద్- నీలగిరివార్త :

బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రజలను కాంగ్రెస్ మభ్య పెడుతోందని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. చివరికి పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్తుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకాలను ప్రజలు తిప్పి కొట్టాలని కోరారు. మాజీ స్పీకర్

మిగతా 2వ పేజీలో..

# రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో భారీ స్కాం

- రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారుల పాత్ర
- ఇడికి ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నేతలు

హైదరాబాద్- నీలగిరివార్త :


రాష్ట్ర పౌరసరఫరాల శాఖ స్కాంలో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులు ప్రత్యక్షంగా పాల్గొన్నారని బిఆర్ఎస్ సీనియర్ నేత పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. ఈ కుంభకోణంలో రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డినే ప్రధాన పాత్రధారులు అని పేర్కొన్నారు. పౌరసరఫరాల శాఖలో కుంభకోణంపై మాజీ మంత్రి గంగుల కమలాకర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి)కి ఫిర్యాదు చేశారు. అనంతరం తెలంగాణ భవన్‌లో వారు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి సుదర్శన్ మాట్లాడుతూ.. పద్దెనిమిది నెలల క్రితం జరిగిన ధాన్యం కొనుగోలు -టె-ండర్ల కుంభకోణంపై ఇప్పటికే ఎనిమిది సార్లు ప్రెస్‌మీట్ పెట్టామని, ఇదే అంశంపై అసెంబ్లీలో తమ నేతలు కెటిఆర్, హరీశ్‌రావు లేవనెత్తినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన రాలేదని అన్నారు. దీనిపై హైకోర్టును కూడా ఆశ్రయించామని తెలిపారు. రైస్ మిల్లర్ల నుంచి బిడ్డర్లు ధాన్యం టన్నుకు రూ.2230 అదనంగా వసూలు చేసి కాంగ్రెస్ పెద్దలకు పంపించారని ఆరోపించారు. అక్రమంగా డబ్బులు చేరిన 187 ఖాతాల

మిగతా 2వ పేజీలో..



## జులై 31 నుంచి పాదయాత్ర

- స్థానికులతో కలిసి శ్రమదాన కార్యక్రమాలు
- మీనాక్షి పాదయాత్రపై పిసిసి చీఫ్ వెల్లడి



హైదరాబాద్- నీలగిరివార్త :

జులై 31 నుంచి ఆగస్టు 6వరకు పాదయాత్ర, శ్రమదానం కార్యక్రమాలు ఉంటాయని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. పరిగి నియోజకవర్గం నుంచి మొదలై వర్ధన్నపేట వరకు పాదయాత్ర కొనసాగుతుందని చెప్పారు. ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగే పాదయాత్ర, శ్రమదానం కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొననున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధతలో భాగంగా వారం పాటు ఎంపిక చేసిన అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు పాదయాత్రలు, శ్రమదానం నిర్వహించనున్నారు. జులై 31న పరిగి

మిగతా 2వ పేజీలో..

# కాళేశ్వరం నివేదిక రెడీ

- సీల్డ్ కవర్‌లో సిద్ధం చేసిన జస్టిస్ పిసి ఘోష్ కమిషన్
- త్వరలోనే ప్రభుత్వానికి సమర్పించే అవకాశం

**హైదరాబాద్- నీలగిరివార్త :** కాళేశ్వరం కమిషన్ నివేదికను పీసీ ఘోష్ కమిషన్ త్వరలోనే ప్రభుత్వంకు ఇవ్వనుందని తెలుస్తోంది. ప్రస్తుతం కాళేశ్వరం కమిషన్ నివేదికను సీల్డ్ కవర్‌లో ఉంచారు. దాదాపు 500 పేజీలతో తుది నివేదికను కమిషన్ ఇవ్వనుంది. 3 వేల పేజీలతో మొత్తం డాక్యుమెంట్‌ను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఆగస్టు ఒకటి లేదా రెండో తేదీన నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి నివేదికను స్వీకరించి.. ప్రభుత్వానికి సమర్పించే అవకాశాలు ఉన్నాయి. కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో చోటుచేసుకున్న లోపాలు, వాటి ఆధారాలతో భారీ నివేదికను సిద్ధం చేశారు.

## జూబ్లీహిల్ ఉప ఎన్నికల్లో గెలుస్తాం: పొన్నం

**హైదరాబాద్- నీలగిరివార్త :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఉందని వివరించారు. పలువురు నేతలు జూబ్లీహిల్స్ నుంచి పోటీకి ఆసక్తి చూపుతున్నట్లు పేర్కొ న్నారు. పార్టీ అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇస్తే వారే పోటీ చేస్తారని తెలిపారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థిపై సర్వే జరుగుతోందని వెల్లడించారు. అభ్యర్థులు ఎవరున్నా.. అందరూ కలిసి పనిచేస్తారని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో ఈసారి కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చేస్తున్నమంచి పనులే గెలిపిస్తాయని అన్నారు.

## కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో పలు కీలక అంశాలపై చర్చించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌లని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గ నిర్దేశం చేశారు.

## 72 గంటలు

మొదటిపేజీ తరువాయి..

కోసం తాను 72 గంటలు దీక్ష చేస్తే నాటి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం దిగివచ్చిందని గుర్తు చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ .... 2018 పంచాయతీ రాజ్ సవరణ చట్టాన్ని సవరణ చేస్తూ తెలంగాణ జాగృతి చేసిన డిమాండ్ తోనే రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసిందని చెప్పారు. తమిళనాడులో గవర్నర్ జాప్యం చేస్తే కోర్టుకు వెళ్లి తీర్పు తెచ్చుకున్నారని మరి తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ వద్ద పెండింగ్ అంశంపై కోర్టుకు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. గవర్నర్, రాష్ట్రపతి వద్ద ఉన్న పెండింగ్ బిల్లులపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్తే సానుకూల తీర్పు వచ్చిందన్నారు.

## ఎవరి హయాంలో పివోకె పాక్ చేజిక్కింది

మొదటిపేజీ తరువాయి..

తమిళ జాలర్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సైన్యంపై నమ్మకం ఉన్నచోటే ప్రజాస్వా మ్యం సురక్షితంగా ఉంటుంది. దేశం సురక్షితంగా ఉన్నప్పుడే విజ్ఞానపరంగా అభివృద్ధి చెందుతాం. కాంగ్రెస్ ఎప్పుడూ నిరాశాభావంలోనే ఉంటోంది. ఆయుధప రంగా ఎంత పటిష్ఠంగా ఉన్నా.. శాంతి కోసమే ప్రయత్నిస్తాం. పీవోకేను తిరిగి కైవసం చేసుకోవాలని విపక్షాలు అడుగుతున్నాయి. పీవోకేను ఎందుకు వెనక్కి తీసుకురాలేదని కాంగ్రెస్ అడుగుతోంది. భారత రక్షణ పరిశ్రమల్లో సంస్కరణలు తీసుకొచ్చాం. రక్షణ రంగంలో ప్రైవేటు పరిశ్రమలకు తలుపులు తెరిచాం. గతంతో పోలిస్తే రక్షణ బడ్జెట్ మూడింతలు పెరిగింది. రక్షణ ఉత్పత్తుల్లో 250శాతం వృద్ధి నమోదైంది. భారత రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు 30 రెట్లు పెరిగాయి. మన రక్షణ ఉత్పత్తులు 100 దేశాలకు చేరుతున్నాయి. రక్షణ ఉత్పత్తుల మార్కెట్‌లో భారత్ జెండా పాతింది. ఆత్మనిర్భర్ ఉత్పత్తులతో భారత యువత సత్తా చాటుతోంది. ఆయుధాలమయమైన ప్రపంచంలో విశ్వశాంతి ముఖ్యం. భారత్ యుద్ధ దేశం కాదు.. బుద్ధ దేశమని మోదీ అన్నారు.

## బీసీ రిజర్వేషన్ల విషయంలో...

మొదటిపేజీ తరువాయి..

మధుసూదనాచారి, పార్టీ నేతలతో కలిసి తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు. ఎలా చేస్తారని అప్పుడు అడిగితే మా వ్యూహం మాకు ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నెపమంతా భాజపా, భారత రాష్ట్ర సమితిపై నెట్టేస్తోంది. 42 శాతం రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్నారు. కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల విషయంలో బీసీలకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. భారత రాష్ట్ర సమితి తరఫున కూడా రాష్ట్రపతిని కలిసి.. 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలని కోరతాం. అధికార యంత్రాంగంలోనూ కీలకమైన స్థానాలను ఓ అగ్రవర్ణం వారికే ఇచ్చారు. కార్పొరేషన్ పదవుల్లో సగం బీసీలకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తలసాని డిమాండ్ చేశారు. ఆగస్టు 8వ తేదీన కరీంనగర్ జిల్లాలో బీసీల భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.

## పౌరసరఫరాల శాఖలో భారీ స్కాం

మొదటిపేజీ తరువాయి..

వివరాలను సేకరించామని తెలిపారు. ఇందులో మనీలాండరింగ్ జరిగిందని పేర్కొన్నారు. తాము సేకరించిన ఆధారాలతో ఇడికి ఫిర్యాదు చేశామని చెప్పారు. ఇడితో పాటు- సిబిఐ, డైరెక్టరేట్ ఆఫ్ ఇం-టె-లిజెన్స్‌కు కూడా ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు. మొత్తం 700 పేజీలకు పైగా బుక్‌లెట్ తయారుచేసి దర్యాప్తు సంస్థలకు పంపిస్తున్నట్లు- వెల్లడించారు.

## జులై 31 నుంచి పాదయాత్ర

మొదటిపేజీ తరువాయి..

నియోజకవర్గంలోని రంగాపుర్‌లో సాయంత్రం 5 గంటలకు పాదయాత్ర ప్రారంభిస్తారు. మీనాక్షి నటరాజన్, మహేశ్ కుమార్ గౌడ్ సహా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలు ఆరోజు రాత్రి అక్కడే బస చేస్తారు. మరుసటి రోజుఆగష్టు 1 ఉదయం శ్రమదానం కార్యక్రమం ఉంటుంది. ఆగష్టు 2న అందోల్ , 3న ఆర్మూర్ , 4న ఖానాపూర్ (ఆదిలాబాద్), 5న చొప్పదండి (కరీంనగర్), 6న వర్ధన్నపేట (వరంగల్) నియోజకవర్గాల్లో పాదయాత్ర, శ్రమదానం కార్యక్రమాలు ఉంటాయి. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేతలు వివరించనున్నట్లు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

# మావోయిస్టులకే ప్రభుత్వాల పెద్దపీట..

**అడవి నుండి పార్లమెంట్ వరకు అధికారం దిశగా ప్రణాళిక..**
**దేశంలో వివిధ రాష్ట్రలలో లొంగిపోతున్న మావోయిస్టుల కంటే తెలుగు రాష్ట్రాల్లో మావోయిస్టులకు ప్రభుత్వాల అధిక ప్రాధాన్యత ఎందుకు ఇస్తున్నాయో?..**
**దేశానికి యువతే వెన్నెముక అని చెబుతున్న ప్రభుత్వాలు బలమైన ప్రతి పక్ష నేతలు అత్యంత గొప్ప ప్రజాస్వామ్యం అని చెప్పుకుంటున్న దేశంలో యువతకు ప్రాధాన్యత లేకుండా ఆదిలోనే యువతను అణచివేస్తున్న తీరుకు ప్రతిక మేరా భారత్.**






పశ్చిమ బెంగాల్ నక్సల్ బరిలో చారు మజుందార్ నేతృత్వంలో పురుడు పోసుకున్న నక్సలిజం కను సన్యాల్ చేసిన తిరుగుబాటు పోరాటం, శ్రీకాకుళంలో సత్యం, నిర్మలలు చేసిన గిరిజన రైతాంగ పోరాటలే తమకు ప్రేరణ అంటూ చెబుతూ అనంతరం వరంగల్ ఖమ్మం ఆదిలాబాద్ కరీంనగర్ గ్రామాలు, విశ్వ విద్యాలయాలు, బొగ్గు గనులు, గిరిజన ప్రాంతాలకు విస్తరించింది ఉద్యమం. కొండపల్లి సీతారామయ్య, కే.జీ.సత్యమూర్తిల ప్రణాళికలతో మహారాష్ట్ర గడ్చిరోలి మీదిగా ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో గిరిజన ప్రాంతాలను హస్తగతం చేసుకొని నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకున్నాయి మావోయిస్ట్ పార్టీలు. దేశ అంతరంగిక భద్రతకు పెను సవాల్ గా నక్సల్స్ సమస్య మారిందని మావోయిస్టుల నిర్మూలనే దెయ్యంగా దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం తీసుకొని నిర్ణయం కేంద్ర ప్రభుత్వం తీసుకొని ఛత్తీస్ ఘడ్, ఒడిశా, ఝార?ండ్, మహారాష్ట్ర ప్రభుత్వాలచే కఠినమైనా చర్యలను అమలు చేయడం అవసరమైన చోట కేంద్ర బలగాలను ఏర్పాటు చేసి కగార్ ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుంది. గడిచిన ఏడాదినరాలో ఒక్క బస్తర్ డివిజన్ లో 1600కు పై గా మావోయిస్టులు లొంగిపోగా, తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఎదుట 300 మందికి పైగా మావోయిస్టులు లొంగిపోవడం మొత్తంగా నాలుగు వేలకు పైగా మావోయిస్టులు లొంగిపోయినట్ల వందలాది మంది పట్టుబడినట్లు తెలుస్తోంది. గత సంవత్సరం 2024 నుంచి నేటి వరకు వివిధ ఎన్కౌంటర్ లలో 470 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. దేశంలో వివిధ రాష్ట్రలలో లొంగిపోతున్న మావోయిస్టులకంటే తెలుగు రాష్ట్రాలకు చెందిన లొంగిపోతున్న తెలుగు మావోయిస్టులకు ఇక్కడి ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తూ లక్షలాది రూపాయలను చెక్కుల రూపంలో అందించడం మరికొన్ని చోట్ల లొంగిపోయిన తెలుగు మావోయిస్టులకు ఇచ్చే ఆర్థిక వివరాలు ప్రజలకు తెలియనీయకుండా ఉమ్మడి రాష్ట్రాల పోలీస్ శాఖలు వ్యవహరించడం గమనార్హం. తెలుగు రాష్ట్రాల్లో మావోయిస్టుల లొంగుబాటు విషయంలో కొందరు ప్రజాప్రతినిధులు పోలీస్ శాఖతో ప్రత్యేక సంప్రదింపులు చేయడం లక్షలాది రూపాయలు పునరావాసం కింద ప్రజల నిధిని అందించడం పైగా మావోయిస్టులకే రాష్ట్రంలో రాజకీయ అవకాశాలు గుర్తింపు ఇస్తూ మునుముందు పార్లమెంట్ కు పంపే ఆలోచన చేయాలని అర్బన్ మావోయిస్టులు పిలుపు ఇవ్వడం పట్ల ప్రజల నుండి వ్యతిరేకత కనిపిస్తుంది. దేశానికి యువతే వెన్నెముక అని చెబుతున్న ప్రభుత్వాలు బలమైన ప్రతి పక్ష నేతలు అత్యంత గొప్ప ప్రజాస్వామ్యం అని చెప్పుకుంటున్న దేశంలో యువతకు ప్రాధాన్యత లేకుండా ఆదిలోనే యువతను అణచివేస్తున్న తీరుకు ప్రతిక మేరా భారత్ అంటున్న యువకుల సంఖ్య నానాటికి పెరుగుతున్నది. రెండు దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో రాజకీయ పార్టీల గెలుపు కోసం కావచ్చు అన్ని రాజకీయ పార్టీల కోసం అహర్నిశలు శ్రమించిన, శ్రమిస్తున్న యువతకు రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు ఇచ్చిన అవకాశాలు లేకబెట్టాలంటే రెండో చేతి వేళ్ళు అవసరం లేదన్నది నక్సల్సకు ప్రాధాన్యత ఇచ్చి నవ యువకులను అణచివేయడం అన్యాయం అంటున్నారు యువకులు.

**- జర్నలిస్ట్**
**అనిల్ భగత్..**

# భూసమస్యల పరిష్కారం రీ సర్వేతోనే సాధ్యం

మొదటిపేజీ తరువాయి..

వరకు షెడ్యూల్ ప్రకటించారు. ఈ వంద రోజుల్లో భూమి రికార్డుల ప్రక్షాళన చేపట్టారు. తరువాత 2020 సెప్టెంబర్ 11 నుంచి ధరణి చట్టాన్ని అమలులోకి తీసుకు వచ్చారు. అవినీతి వీరే కారణమంటూ నాటి క్షేత్రస్థాయిలో పనిచేసిన వీఆర్వోల వ్యవస్థనే రద్దు చేశారు. ఇంతజేసీ భూసమస్యల్ని మాత్రం పరిష్కారం కాలేదని, పైగా కొత్త సమస్యలు వచ్చాయని రైతు సంఘాల నేతలు చెబుతున్నారు. దానికితోడు సమస్య పరిష్కరించే అధికారాలను తహశీల్దార్లు,ఆర్డీవోలనుంచి తీసేయడంతో రైతుల పరిస్థితి ఆనాడు ఘోరంగా తయారైందని గుర్తు చేస్తున్నారు.

### భూమిరికార్డుల్ని డిజిటలైజ్ చేయాలి అన్న కేంద్ర పథకాన్ని వాడుకోలేదు

భూమి రికార్డులను డిజిటలైజ్ చేయాలని ఆనాటి కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకు నిధులను కూడా విడుదల చేసింది. ఆ నిధులను వెచ్చించి రికార్డులు డిజిటైజ్ చేసి ఉంటే సమస్యలన్నీ అప్పుడే పరిష్కారమై ఉండేవి. ఎవరు ఏ భూమిపై పొజిషన్‌లో ఉన్నారో గుర్తించి, రికార్డులను సరి చేస్తే తెలంగాణ యావత్ భూమికి సమగ్ర రికార్డు ఉండేది. ఇందుకోసం ఆనాడు సుదీర్ఘ కాలం రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న బీఆర్ మీనా, 7 నెలల కాలం సీసీఎల్ఏగా ఉన్న రేమండ్ పీటర్ వివిధ రాష్ట్రాలలో, దేశాలలో సర్వే జరిగిన తీరును అధ్యయనం చేశారు. సర్వేతో ప్రయోజనాలను వివరించి, కేసీఆర్‌ను ఒప్పించే ప్రయత్నాలు కూడా చేశారని అప్పట్లో వార్తలు వచ్చాయి. కానీ ఏమైందో ఏమోగానీ నాటి కేసీఆర్ సర్కార్ ఆ అంశాన్ని పక్కకు పెట్టేసింది. దీర్ఘకాలిక కసరత్తులతో కంటే ఇన్‌స్టంట్‌గా పేరు రావాలని భావించి రికార్డుల ప్రక్షాళనకే పరిమితం కావడంతో అది కాస్తా బూమరాంగ్ అయింది. ఈ పరిస్థితిని సావకాశంగా చేసుకున్న నాటి ప్రతిపక్ష కాంగ్రెస్ ధరణి సమస్యలపై ప్రత్యేక ఎజెండాతో పనిచేసింది. తాము అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో పడేసి కొత్త చట్టం తీసుకొస్తామని ప్రకటించింది.ఇది కూడా ఆపార్టీ పట్ల సానుకూలతను కల్పించి గత ఎన్నికల్లో విజయం సాధించేందుకు దోహదం చేసింది.



### సర్వే విషయంలో రేవంత్ సర్కారుదీ నాన్చుడు ధోరణే?

రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా భూ సమస్య పరిష్కారానికి ఆసక్తిగా లేదన్న చర్చలు కొంతకాలంగా చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో వినిపిస్తున్నాయి. ధరణి స్థానంలో భూభారతిని తీసుకొచ్చి మమ అనిపించారని, చట్టం గట్టిగానే ఉన్నా అమలులో పాత ధరణిలానే తయారైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్నింటికి మించి సమగ్ర భూ సర్వేకు రేవంత్ సర్కారు కూడా వెనుకాడటంపై సర్వత్రా సందేహాలు వెలువడుతున్న నేపథ్యం. రాచకురుపు మానాలంటే మందులు వేయాలి. కానీ పైపై పూత మందులతో సరిపెడితే లోపలంతా కుళ్లిపోయి పరిస్థితి చేయి దాటిపోతుంది. రేవంత్ రెడ్డి సర్కారు తీరు కూడా అలానే ఉన్నది అని న్యాయ నిపుణుడొకరు వ్యాఖ్యానించారు.

### భూమి రికార్డులను డిజిటలైజ్ చేయాలని

తెలంగాణలో భూమి సమగ్ర సర్వే నిజాం కాలంలో జరిగింది. వాస్తవంగా భూ సమగ్ర సర్వే ప్రతి 30ఏళ్లకు ఒకసారి చేయాలి. కానీ హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం అయిన తరువాత ఒక్కసారి కూడా సమగ్ర సర్వే చేపట్టలేదు. ఒక్క కమతం పంపకాలతో అనేక కమతాలుగా చీలిపోయి ఉన్నది. రికార్డులు సరిగ్గా లేవు. తాజాగా పొజిషన్‌లో ఎవరు న్నారు ఎంత భూమిలో ఉన్నారు? ఒక్కో సర్వే నంబర్‌లో వాస్తవంగా ఉన్న భూమి ఎంత? రికార్డులో ఉన్నదెంత? ఇలా అనేక వివరాలు సమగ్ర సర్వేతోనే వెలుగులోకి వస్తాయి. పైగా ఆనాడు మాన్యువల్‌గా భూమిని కొలిచారు. నేడు డిజిటల్ పద్ధతిలో కొలవడానికి కావాల్సిన టెక్నాలజీ అందుబాటులో ఉన్నది. అయినా ప్రభుత్వాలు సమగ్ర సర్వేకు ఎందుకు ముందుకు రావడం లేదన్న సంశయాన్ని యావత్ రైతాంగం వ్యక్తం చేస్తున్నది.

### సమగ్ర సర్వేతో 90 శాతం సమస్యల పరిష్కారం

భూమి సమగ్ర సర్వే చేస్తే 90 శాతం భూమి సమస్యలు పరిష్కారం అవుతాయని పదవీ విరమణ చేసిన సర్వే సెటిల్‌మెంట్ అధికారి ఒకరు అన్నారుసమగ్ర సర్వేతో అనేకమంది భూ కబ్జాల వ్యవహారం బయట పడుతుందనే వెనుకాడుతున్నారా? అన్న సందేహాలుకూడా వ్యక్తం చేస్తున్నారు ఒక్కసారి సర్వే జరిగితే రెవెన్యూ శాఖ లంచాలకు ఫుల్‌స్టాప్ పడుతుందని సదరు రిటైర్డ్ అధికారి అభిప్రాయపడ్డారు. మరోవైపు అవసరమైన వారికి సర్వే చేయడానికి లైసెన్స్డ్ సర్వేయర్ల వ్యవస్థను తీసుకు వస్తున్నారని, ఇది మంచిదే కానీ వీరికి నిత్యం ఉపాధి కలిగేలా చూడాలన్నారు. లేదంటే వేరే మార్గం చూసుకొని మరో వృత్తికి వెళ్లే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా లైసెన్స్డ్ సర్వేయర్ల వ్యవస్థ ఉందని కానీ దీనిని మన రెవెన్యూ వ్యవస్థనే బతకనీయలేదని విమర్శించారు. కర్ణాటకలో లైసెన్స్డ్ సర్వేయర్ల వ్యవస్థను ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. కంప్యూటర్‌లో భూ యజమాని దరఖాస్తు చేసుకోగానే ఆటోమెటిక్‌గా ఒక లైసెన్స్డ్ సర్వేయర్‌కు అది అలాట్ అవుతుంది. ఆయన వచ్చి సర్వే చేస్తారు. ఇలాగైతేనే ఈ వ్యవస్థ బతుకుందని, లేకుంటే గతంలో మాదిరిగా ఫెయిల్ అయ్యే ప్రమాదం కూడా ఉందని అంటున్నారు. దానికి కూడా ముందుగా భూ సమగ్ర సర్వే అవసరమంటున్నారు విశ్లేషకులు . సర్వేయర్లు దరఖాస్తు చేసుకున్న వారి భూములు మాత్రమే సర్వే చేసే అవకాశం ఉంటుందని గుర్తు చేస్తున్నారు. ముందుగా సమగ్ర సర్వే చేసిన తర్వాత ఈ వ్యవస్థ ఉపకరిస్తుందని చెబుతున్నారు.

# అతడే హరిత విప్లవకారుడు..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**






సింగరేణిలో డైరెక్టర్ హోదాలో ఏసీ గదిలో విధులు నిర్వహిస్తు ఖరీదైన వాహనాల్లో తిరుగుతూ మెయిన్ స్ట్రీమ్ మీడియాకు తప్ప మరే ఇతర మీడియాకు కనిపించని అధికారుల గురించి తెలియని వ్యక్తులు కోల్ బెల్ట్ లో ఉండరు. అలాంటి విధి నిర్వహణకు మాత్రమే పరిమితం కాకుండా ఓ వైపు సింగరేణి సంస్థ అభివృద్ధికి పాటుపడుతూ మరోవైపు భావితరాల భవిష్యత్తు కోసం పర్యావరణానికి ప్రాణం పోస్తూ మానవత్వం ఉన్న మనిషిగా ప్రత్యేక చొరవతో భూములు కోల్పోయిన బాధితులను వెతికి పట్టుకొని ఉపాధి అవకాశాలను అందిస్తున్న సింగరేణి సవ్యసాచి అతడు. భూగర్భంలో రాకాసి బొగ్గు గనులో దినదినం గండంగా బ్రతుకుతున్న బండ కింద బ్రతుకులకు బరోసా అతడు. ప్రమాదవశాత్తు గాయపడిన వారికి ధైర్యం నిరూపిస్తూ, మరణించిన కార్మికుల మృత దేహాలు ముందు కుటుంబ సభ్యులు మాదిరిగా కంటతడి పెట్టుకుంటు బాధిత కుటుంబానికి అండగా నిలుస్తున్న సింగరేణి అధినేత సీఎండీ ఎన్.బలరామ్ జన్మదినం సందర్భంగా మంగళవారం నాటికి 20000 వేల మొక్కలు నాటి దేశంలో మరెక్కడ నమోదు కాని విశిష్టమైన రికార్డు సృష్టించారు. 2019లో ఆరేళ్ల క్రితం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగింపుగా మంగళవారం తన జన్మదినం సందర్భంగా మరో 225 మొక్కలు నాటి 20 వేల మొక్కలను నాటిన అరుదైన మైలురాయిని అధిగమించి ప్రపంచ రికార్డు పొందారు బలరాం నాయక్. కొత్తగూడెం ఏరియాలో జీకే ఉపరితల గని సమీపంలో మంగళవారం ఉదయం ఆయన ఏకబిగిన 225 మొక్కలను స్వయంగా నాటి నీరు పోశారు. పర్యావరణకు మేలు చేసే ఈ అరుదైన సందర్భాన్ని ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అయిన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు నేరుగా వీక్షించారు. అనంతరం జరిగిన సభా వేదిక పైన ఎన్.బలరామ్ కు సర్టిఫికెట్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ పత్రాన్ని అందజేశారు. పర్యావరణ హితం కోరి 20 వేల మొక్కలను స్వయంగా నాటి వాటిని మినీ వనాలుగా పెంచడం ప్రపంచంలోనే ఒక అరుదైన రికార్డుగా భావిస్తూ ఈ వరల్డ్ రికార్డ్స్ పత్రాన్ని అందజేస్తున్నట్లు విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ మేనేజింగ్ డైరెక్టర్ సత్య ఓలు రాంబాబు పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ అధికారుల్లో ఇలాంటి ఘనతను దక్కించుకున్నది సింగరేణి సంస్థ అధినేత బలరామ్ అని కొనియాడారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి తనకు మొక్కలు నాటడంపై ఎక్కువ ఆసక్తి ఉండేదని, సింగరేణికి వచ్చాక ఒక రెండు ఎకరాల స్థలంలో మొక్కలు నాటాలని మొదట అనుకున్నప్పటికీ, ఆ తరువాత సంస్థ చేపట్టిన పర్యావరణ కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని సింగరేణిలోని అన్ని ఏరియాల్లోనూ తాను మొక్కలు నాటానని అన్నారు. 35 ప్రదేశాలలో తాను పెద్ద మొత్తంలో నాటిన మొక్కలు మినీ అడవులుగా రూపుదిద్దుకోవడం, అందులో పశు పక్షాదులు చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ క్రమంలో తాను ఈరోజు చేరుకున్న 20వేల మొక్కల అరుదైన రికార్డును తన తల్లిదండ్రులకు, సింగరేణి కార్మికులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. పర్యావరణం ప్రమాదంలో పడిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, వాటిని పెంచాలని, అది బాధ్యతగా స్వీకరించాలని పేర్కొన్నారు. ప్రముఖ పర్యావరణహిత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు సింగరేణి వ్యాప్తంగా భూగర్భ జలాలకు పెంపుదలకు చేపట్టిన నీటి బిందువు జల సింధువు కార్యక్రమంలో 62 చెరువులు నిర్మించడం కూడా ఒక గొప్ప పర్యావరణహితకు ప్రాణం పోసిందని ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ ఎస్డీఎం సుభాని, కొత్తగూడెం జీఎం షాలెం రాజు, జీఎం(ఎన్విరాన్మెంట్) సైదులు, గుర్తింపు సంఘం నాయకులు జక్కుల గట్టయ్య, ప్రాతినిధ్య సంఘం నాయకులు ఎండీ రజాక్, అధికారుల సంఘం నాయకులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరివార్త
సంపాదకీయం

# పులుల సంరక్షణతోనే జీవ వైవిధ్యం !

దేశంలో పర్యావరణంపై ఆసక్తి, శ్రద్ధ లేకుండా పోతోంది. మానవజాతి పెరుగుతున్నా కొద్దీ పక్కనున్న ప్రకృతిని, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారు. అడవులను నరికివేస్తూనే..అడవుల్లోని జంతుజాలాన్ని కూడా ఉనికి లేకుండా చేస్తున్నారు. దీంతో ఇప్పటికే అనేక జంతుజాతులు నశించాయి. మనం బతికితే చాలు...మిగతా ఏమయితే ఏమిటన్న ధోరణి ప్రబలింది. ఈ క్రమంలో అడవుల విధ్వంసంతో జంతుజాలం నశిచింది. ప్రపంచవ్యాప్తంగా విచక్షణారహితంగా అడవుల నరికివేత, అక్రమంగా పులులను వేటాడడం లాంటి పలు కారణాలతో పులి జాతి అంతరించే స్థాయికి చేరడాన్ని గమనించిన ఐరాస ప్రతి ఏట 29 జులై రోజున 'అంతర్జాతీయ పులుల దినం లేదా ఇంటర్నేషనల్ టైగర్ దే' పాటించడం ఆనవాయితీగా మారింది.2010 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. పులులను కాపాడుకోవడం, వాటి ఆవాసాలను సంరక్షించుకోవడం, అక్రమ వేటలను మానుకోవడం, జీవ వైవిధ్యాన్ని కాపాడే ప్రాధాన్యాన్ని వివరించడం, టైగర్ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేయడం, టైగర్ రిజర్వులను నియంత్రించడం లాంటి అంశాల్లో సామాన్య జనాలకు అవగాహన కల్పించడానికి ఈ వేదికలను ఉపయోగించుకోవాలి. పిల్లుల జాతిలో అతి పెద్ద జంతువుగా పులికి పేరుంది. 2025 అంతర్జాతీయపులుల దినం ఇతివృత్తంగా మానవులు, పులులు సామరస్యంగా సహజీవనం చేయడం అనే అంశాన్ని తీసుకొని పులుల సంరక్షణ బాధ్యతలను వివరించడం జరుగుతుంది. ఇటీవల ఆదిలాబాద్ కవ్వాల్ రక్షణకు జివో 49ని తెలంగాణ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. కానీ అందరూ ఒక్కటై దానిని అమలు చేయకుండా పక్కన పెట్టేయించారు. ఇది అమలు చేయడం ద్వారా పులుల సంరక్షణకు ప్రభుత్వం పూనుకుంది. కానీ గిరిజనుల జీవనానికి ఇది అడ్డంకిగా మారిందన్న ఆందోళనతో పులుల రిజర్వ్ ఫారెస్ట్ రోణ పక్కకు పోయింది. నిజానికి ఇది ప్రజల్లో అవగాహన లేమి కారణంగా జరుగుతున్నదని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. జీవవైవిధ్యం కాపాడటంలో పులులదే కీలక పాత్ర. వాటికి తెలియకుండానే అడవిని రక్షిస్తుంటాయి. మొక్కలను తినే జీవ జాతులను పులులు చంపి తినకపోతే అడవి అనేదే మిగలదు. అంటే...సాధు జంతువులను వేటాడుతూ...పులులు ఎకో సిస్టమ్‌ను బ్యాలెన్స్ చేస్తూ ఉంటాయి. అయితే రానురాను అడువులు ధ్వంసం అవుతుండటం వల్ల వీటి సంఖ్య తగ్గిపోతోంది. అవి మనుగడ సాగించేందుకు అవసరమైన అనుకూల వాతావరణం ఉండటం లేదు. క్రమంగా ఇవి అంతరించి పోయే ప్రమాదముందని గుర్తించిన ప్రపంచ దేశాలు, ఏటా జులై 29న అంతర్జాతీయ పులుల దినోత్సవం జరుపుకుంటున్నారు. ఒక పులి సంచరించే ప్రాంతం చుట్టు-పక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్లో అగ్రస్థానంలో ఉండే పెద్ద పులి నివసించాలంటే ప్రాంతంలో చిన్నా, పెద్దా అన్నిరకాల జంతువులుండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతో కూడిన దట్టమైన అడవి ఉండాలి. అందుకే ఈ లెక్కన ఇప్పుడున్న పరిస్థితుల్లో పులులు. మనుగడ సాగించాలంటే...ఒక్కో పులికి 25 వేల ఎకరాల అడవిని కాపాడుకోవాల్సి ఉంటుందని శాస్త్రవేత్తలు తేల్చిచెప్పారు. పులి తన ప్రాణాలు కాపాడుకోవడానికి నానా తంటాలు పడుతుంది. మూడేళ్ల వయసు రాగానే మగ పులి సొంత సామ్రాజ్యాన్ని ఏర్పాటు- చేసుకునేందుకు ప్రయత్నిస్తుంది. అయితే అడవులు అంతరించడం. అడవుల్లో నీటి కుంటలు లేకపోవడం వల్ల అవి ఊళ్లలోకి రావాల్సి వస్తోంది. నగరాలు పెరగడం, గ్లోబలైజేషన్ ప్రభావంతో రానురానూ అడవులు తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం 93 శాతం పులులు కేవలం అడవుల నరికివేత వల్ల అంతరించిపోతున్నాయని ఓ అధ్యయనంలో వెల్లడైంది. ప్రస్తుతం కేవలం ఆరు జాతుల పులులు మాత్రమే మనుగడ సాగిస్తున్నాయి. అనేక టైగర్ జాతులు పూర్తిగా అంతరించి పోయాయి. 2014 వరల్డ్ వైడ్ ఫండ్ లెక్కల ప్రకారం వందేళ్ల క్రితం సుమారు లక్ష పులులు ఉండేవి. కాని ఇప్పుడు వాటి సంఖ్య చాలా తగ్గిపోయిందని వరల్డ్ వైడ్ ఫండ్ ప్రతినిధులు చెబుతున్నారు. పులుల సంఖ్య పెరగడం ద్వారా ఎకో సిస్టమ్ లో మంచి మార్పులు రావడమే కాకుండా, పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుంది. పులులు అంతరిపోవడానికి వేట, వాతావరణ మార్పులతోపాటు, పులులకు షెల్టర్ లేకపోవడం ముఖ్యమైన కారణాలు. అంతేకాకుండా పులి చర్మం, గోళ్లకు డిమాండ్ ఎక్కువ. చైనీస్ సంప్రదాయ వైద్యంలో పులుల గోళ్లు, పళ్లు,మీసాలను ఉపయోగిస్తారు. వాటి కోసం ఎక్కువ ధర చెల్లిస్తారు. అందుకే పులుల వేట, స్మగ్లింగ్ కూడా ఎక్కువైంది. దీంతో కేవలం పులులు మాత్రమే కాదు. ఇతర జీవులు కూడా మెల్లగా అంతరిస్తున్నాయి. కేవలం అడవుల్ని నరకడం వల్లనే దాదాపు 93 శాతం వాటి ఆవాసాల్ని కోల్పోతున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయి. పులుల్ని, ఇతర జీవరాశులని సంరక్షించుకోవాలంటే.. అడవులు పెంచడం ఒక్కటే మార్గమని అర్థం అవుతోంది. అడవులు పెంచడం ద్వారా జంతువుల సంఖ్య పెరగడమే కాక పర్యావరణ సమతుల్యం కూడా దెబ్బ తినకుండా ఉంటుంది. వాతావరణ మార్పులు కూడా జంతువులు అంతరించ డానికి కారణం కాబట్టి వాతావరణ మార్పులకు కారణమయ్యే ప్లాస్టిక్, కాలుష్యాన్ని కూడా తగ్గించాల్సిన అవసరం ఏర్పడింది. మనదేశంలో పులి జాతీయ జంతువు కాబట్టి కొంతవరకైనా పులుల్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా మేలుకోకపోతే ఉన్న నాలుగు జాతులు కూడా అంతరించిపోయే ప్రమాదం ఉందని గత కొన్నేళ్ల నుంచి -టైగర్ ట్రాకర్స్ వ్యవస్థను బలపరిచారు. ప్రపంచం మొత్తం మీద ఉన్న పులుల సంఖ్యలో సగానికి పైగా మనదేశంలోనే ఉన్నాయి. పులులను కాపాడుకోవల్సిన అవసరాన్ని మనదేశం ఎప్పుడో గుర్తించింది. 1972లోనే పులిని జాతీయ జంతువుగా ప్రకటించి, తర్వాతి ఏడాది నుంచే ప్రాజెక్ట్ -టైగర్ ను ప్రారంభించింది. పులుల్ని వేటాడే వారికి కఠిన శిక్షలు పడేలా చట్టాలు తెచ్చినా వాటి అంతం ఆగడం లేదు. వాటి సంరక్షణ కోసం భారీగా ఖర్చు చేస్తోంది. దేశంలో 48 పులి అభయారణ్యాలను ఏర్పాటు-చేశారు. పులుల సంరక్షణ గురించి ప్రజల్ని చైతన్యవంతం చేయడం కోసం ఇండియన్ రైల్వే.. టైగర్ ఎక్స్ ప్రెస్ పేరుతో టూరిస్ట్ రైలు సేవలను కూడా ప్రారంభించింది. ఇందులో బాంధవగడ నేషనల్ పార్క్, కన్హా నేషనల్ పార్కులో సఫారీకి తీసుకెళ్తారు.ప్రపంచ పులుల్లో 70 శాతానికి పైగా భారత్‌లోనే ఉండడం విశేషం. నేడు పులుల జనాభా వృద్ధి రేటు- 6.1 శాతంగా నమోదు అవుతున్నది. శతాబ్దం క్రితం ఒక లక్ష వరకు ఉన్న పులులు నేడు కేవలం 5,574 మాత్రమే ఉండడం విచారకరం. పులుల ఆవాసాలైన అడవులను నరికి వేస్తుండటంతో అవి మానవ ఆవాసాల్లోకి రావడం జరుగుతోంది.పులుల్లో చాలా అరుదైన జాతి రాయల్ బెంగాల్ -టైగర్.. దీన్ని పెద్ద పులి అంటారు. ఇది మన దేశం లో తప్ప ఇంకెక్కడా కనిపించదు. బెంగాల్ టైగర్ గాండ్రింపు సుమారు రెండు కిలోమీటర్ల వరకు వినిపిస్తుంది. ఇవి రోజుకు దాదాపు 21 కిలోల మాంసాన్ని తింటాయి. పులులు అడవిలో వాటి సరిహద్దులను అవే ఏర్పాటు- చేసుకుంటాయి. ఆ సరిహద్దులకు లోపల వున్న ప్రాంతమంతా వాటి సామ్రాజ్యమే. ఆ సరిహద్దులు దాటి ఏ ఇతర జంతువులు ప్రవేశించినా వాటికి మరణమే. ప్రతి రెండేళ్లకోసారి ఒక్కో ఆడ పులి రెండు నుంచి నాలుగు పిల్లల్ని పెడుతుంది. పులులు పుట్టిన 18 నెలల నుంచే వేటాడటం మొదలు పెడతాయి. ఇలా పులలను రక్షిస్తేనే అడవులు పెరుగుతాయి. జీవవైవిధ్యం పెరుగుతుందని గుర్తించాలి.

# శివధనుర్భంగం.. దాని ప్రాదుర్భావం

పూర్వం దక్ష ప్రజాపతి శివుడికి హవిస్సులు ఇవ్వకుండా యాగము ప్రారంభించాడు. శివుడు లేని చోట మంగళం ఎలా ఉంటుందని దక్షుని కుమార్తె అయిన సతీదేవి (పార్వతీదేవి) యోగాగ్నిలో శరీరాన్ని వదిలింది. ఆగ్రహించిన శివుడు రుద్రుడయ్యాడు.అసలు ఇలాంటి యాగా నికి దేవతలు ఎందుకు వెళ్ళారని ఆయన ధనుస్సు పట్టుకున్నాడు. వెంటనే దేవతలు ప్రార్థించగా ఆయన శాంతించాడు.ఆ ధనుస్సుని జనక మహారాజు వంశములో పుట్టిన దేవ రాతుడు అనే రాజు దగ్గర న్యాసంగా (అంటే కొంత కాలం ఉంచారు) ఉంచారు.అప్పుడా దేవరాతుడు ఆ ధనుస్సుని ఒక మంజూషలో (పెద్దపెట్టె) పెట్టాడు. చక్రాలున్న ఆ మంజూషలో శివ ధనుస్సు ఉండగా తొయ్యాలంటే దాదాపు 5000 మంది కావాలి.అలా ఆ విదేహ వంశీయులు ఆ శివ ధనుస్సుని రోజూ పూజిస్తూ పరమ పవిత్రంగా చూసుకుంటూ ఉన్నారు.సంతానము కొరకై యజ్ఞనియమముగా జనక మహారాజు భూమిని దున్నగా అలా దున్నుతున్నప్పుడు నాగటి చాలుకి తగిలి ఒక బాలిక తనంత తానుగా పైకి లేచింది. నాగటి చాలుకి తగిలి పైకి వచ్చింది. అలాగే భూమికి ఉన్నంత ఓర్పు ఉన్నది కనుక ఆమెని సీతా అని పిలిచారు.(జనకుని కూతురు కనుక జానకి, మిథిలా నగరంలో పుట్టింది కనుక మైథిలి,దేహం మీద భ్రాంతిలేని విదేహ వంశంలో పుట్టింది కనుక వైదేహి అని సీతమ్మకి పేర్లు).ఆమె అయోనిజ,ఒక స్త్రీ కడుపుతో గర్భవాసం చేసి పైకి వచ్చినది కాదు.ఆమె అద్భుతమైన సౌందర్యరాశి. ఆమెని చూసిన దేవతలు, రాక్షసులు, యక్షులు మొదలైన వాళ్ళం దరూ ఆమెని తమ భార్య చేసుకొం దామన్న వ్యామోహం పొందారు. అందుకని ఆమెని వీర్య శుల్కగా (పరాక్రమము చేత గెలుచుకోబడవలసినది) ప్రకటించి శివ ధనుస్సుని ఎక్కుపెట్టిన వాడికి ఇస్తాను అన్నాను.అలా ఎందరో రాజులు వచ్చారు శివ ధనుస్సుని ఎక్కుపెట్టడానికి, కొంతమంది ఆ ధనుస్సుని చూడగానే పడిపోయారు. ఎవరూ కనీసం దాన్ని కదపలేకపోయారు.వచ్చిన వాళ్ళందరూ భగ్నహృదయాలతో వెనుదిరిగే వారు.ఈ జనకుడు పెట్టిన పరీక్షలో ఎవరమూ గెలవలేము,ఆ ధనుస్సుని ఎవరమూ ఎక్కుపెట్టలేము. కనుక మనందరమూ ఒకటై జనకుడి మీదకి యుద్ధానికి వెళదాము అని నిర్ణయించుకున్నారు. అందరూ కలిసి మిథిలా రాజ్యం మీదకి యుద్ధానికి వచ్చారు.అప్పుడు రాజ్యం చుట్టూ ఒక పెద్ద అగడ్త (భూమిని తవ్వి దానిని నీళ్ళతో నింపుతారు) తవ్వి, ద్వారాలు మూసేశాము.ఒక సంవత్సరం పాటు యుద్ధం జరిగాక ఆహార నిల్వలు క్షీణించి పోయాయి. అప్పుడు జనక మహారాజు తపస్సు చేసాడు. తపస్సుకి మెచ్చిన దేవతలు తమ సైన్యాన్ని జనక మహారాజుకు కటాక్షించారు. ఆ దేవతా సైన్యంతో రాజులని ఓడించాడు జనకుడు. ఇదంతా జనకుడు విశ్వామిత్రుడికి ఆయన వెంట వెళ్ళిన రామలక్ష్మణులకి చెప్పాడు.ఆ తరువాత జనకుడు "ఒకవేళ ఈ రాముడు శివ ధనుస్సుని ఎక్కుపెట్టగలిగితే, నేను నా కూతురు సీతని కన్యాదానముగా ఇస్తాను" అన్నాడు.ఆ శివ ధనుస్సుని తెప్పిస్తే మా పిల్లలు ఒకసారి చూస్తారు అని విశ్వామిత్రుడు అన్నాడు.అప్పుడా ఎనిమిది చక్రాలు కలిగిన మంజూషని లాక్కొని వచ్చారు.ఒక మనిషి అసలు ఈ ధనుస్సుని పైకి ఎత్తి, వింటినారిని లాగి కట్టడం జరుగుతుందా! సరే ఏదో అడిగారు కాబట్టి ఆ ధనుస్సుని తీసుకోచ్చాము చూడండి అని జనకుడు అన్నాడు.అప్పుడు విశ్వామిత్రుడు ఆ ధనుస్సుని ఒకసారి చూడమని రాముడితో చెప్పాడు. అప్పుడు రాముడు ఆ మంజూషని తెరువగా అందులో పాము పడుకున్నట్టు ఆ ధనుస్సు ఉంది.క్షత్రియుడైన రాముడు ఆ ధనుస్సుని చూడగానే చాలా ఉత్సాహపడి ఈ ధనుస్సు ఎంతో బాగుంది.దీన్ని ముట్టు కుంటాను.తరువాత ఎక్కుపెడతాను అని విశ్వామిత్రుడిని అడిగాడు. ఆయన అలాగే ఎక్కుపెట్టు అన్నాడు.రాముడు ఆ ధనుస్సుని ఎంతో తేలికగా,కష్టం లేకుండా పైకి ఎత్తి,నారి కడదామని లాగేసరికి,వంగిన ఆ ధనుస్సు మధ్యలో "ఫడేల్" అని గట్టి శబ్దంతో విరిగిపోయింది. పిడుగులు పడే శబ్దంతో ఆ శివ ధనుస్సు విరిగేసరికి రాముడు, లక్ష్మణుడు, విశ్వామిత్రుడు, జనకుడు తప్ప అక్కడున్న మిగతా వారందరూ మూర్ఛ పోయారు.అప్పుడు జనకుడు 'మహానుభావ విశ్వామిత్రా! నీకు తెలుసు.అందుకే ఈ పిల్లలు ఇద్దరినీ తీసు కొచ్చావు, రాముడు దశరథాత్మజుడు ఈ సంఘటన అద్భుతం, ఊహించరానిది,ఎవరూ వాదించరానిది.సీతమ్మ మా వంశంలో జన్మించి తగిన భర్తని పొంది మా వంశ గౌరవాన్ని నిలబెట్టింది" అన్నాడు.అలా శివధనుర్భంగం జరిగింది.

### శివ పూజ....

ఒక గ్రామంలో నిత్యం శివ పూజ చేసే శివ భక్తుడు ఉండేవారు.శివ నామ స్మరణ చేయకుండా మంచి నీళ్ళు కూడా ముట్టుకోని మహా భక్తుడు కొద్దిగా వ్యవసాయ భూమి ఉంటే సాగు చేసుకుంటూ కుటుంబ పోషించు కునేవారు. నిత్య అనుష్ఠానపరుడు శివనామమే ఊపిరిగా బతికే ఆ శివ భక్తుడు ఏ పని చేసిన శివ నామ స్మరణతో చేయడం వల్ల అది మహా తపస్సు అయ్యింది.అతనికి రకరకాల పూలతో శివయ్య ని అలంకారం చేసి మురిసిపోవడం పూలతో అర్చన చేయడం చాలా ఆనందంగా ఉండేది. వీరి భక్తిని ఒక మేకలు కాచే గొల్లవాడు గమనిస్తూ వారి లాగా పూజ చేయలేక పోయిన శివ నామ స్మరణ చేయడం అలవాటు చేసుకున్నాడు. వారిలాగా మంత్రాలతో అనుష్ఠానం చేయలేను కనుక కనీసం వారు చేసే పూజలో ఎదో రూపంలో పాలు పంచుకోవాలి అని ఆశతో ఒక రోజు శివ గానం చేస్తూ అనేక రకాల పూలు చెట్లల్లో సేకరించి శివ భక్తుని గుమ్మం ముందు నిల్చుని వివిధ రకాల పుష్పాలు వారికి చూపించి స్వామి నేను మీలాగా మంత్రాలతో కీర్తనలతో స్వామి కి పూజ చేసి మెప్పించ లేను నాకు అంత చదువు లేదు శివ నామ స్మరణ తప్ప ఇంక ఏమీ తెలియదు మీరు చేసే శివ పూజ నాకు చాలా ఇష్టం ఈ పూలను శివ పూజకు ఉపయోగిస్తే స్వామి కరుణించాడని సంతోషిస్తాను.మీరు అనుమతిస్తే ప్రతి రోజు మీ పూజకు పువ్వులు సేకరించి సేవ చేసుకుంటాను అని వేడుకున్నాడు.మహా భక్తుడు అయిన ఆయన అతన్ని గమనిస్తున్నారు ఆ గొల్లవాని మొహంలో అమాయకత్వం తప్ప అసూయ అహంకారం లేదు చదువు లేకున్నా మాటలో సంస్కారం ఉంది.పేదవాడు శుభ్రంగా ఉతికిన వస్త్రాలు ధరించాడు పైగా శివ నామ స్మరణతో పువ్వులు తెస్తాను అంటున్నాడు ఇస్తున్నది శివయ్యకే కదా అని చాలా సంతోషం అలాగే కానివ్వు అని ఒప్పుకున్నారు. శివుడే వరం ఇచ్చినట్టుగా అతను పొంగిపోయాడు.ప్రతి రోజు శివ నామ స్మరణ చేస్తూ పూలను తెచ్చి ఇచ్చే వాడు పూజ జరిగే సమయంలో కిటికీ లోనుండి చూసి శివ నామ స్మరణతో పొంగిపోయే వాడు. ఇలాగే కాలం గడిచింది ఇరువురికి కైవల్య ప్రాప్తి కలిగింది శివ భక్తుడి కోసం శివ గణాలు వచ్చారు.ఆ గొల్లవాని కోసం శివుడు పూల పల్లకిని పంపిస్తాడు.అది గమనించిన శివ భక్తుడు ఆ గొల్లవాన్ని తీసుకొని వెళ్లడానికి ఆ పల్లకీ వచ్చింది ఎందుకు అని అడుగుతారు. 'అతను మహా శివ భక్తుడు శివ నామ స్మరణతో ప్రతి నిత్యం నామ స్మరణ చేస్తూ ఒక మహా శివ భక్తుడు చేసే శివ పూజకు భక్తిగా పూలు సమర్పించే వాడు అతను భక్తిగా సేకరించే సమయంలోనే ఆ పూలు శివ పాదాల చెంతకు చేరేవి అతని భక్తికి మెచ్చి అతను ఒక భక్తుడికి మంచి మనసుతో సహాయం చేయడం వల్ల తన కర్మల నుండి విముక్తి కలిగి ఆ శివయ్యే పూల పల్లకీ పంపారు' అని వివరించారు.ఆ శివ భక్తుడికి ఆశ్చర్యం తో పాటు నిస్వార్ధమైన సేవకు దక్కిన ఫలితాన్ని చూసి ఆనంద పడ్డారు.శివ గణాలతో వెళ్లిన శివ భక్తుని కన్నా ముందే పుష్ప పల్లకీలో ఆ గొల్లవాడు శివుని సన్నిధి చేరుకున్నాడు.

**"తోడు తొడటన్న తొడనే ఉన్నాడు**
**లేదు లేడటన్న లేనె లేడు**
**కాదు కాదటన్న కానేకాడు**
**విశ్వదాభిరామ వినురవేమ"**

భగవంతుని విషయంలో నమ్మేవారు కొందరు నమ్మనివారు కొందరు,అటు ఇటుగా కొందరు ఉంటారు. భగవంతుడు కూడా అలాగే ఉంటాడు.పరమేశ్వరుడు ఉన్నాడు అని పూర్తిగా నమ్మి, సంపూర్ణమైన భక్తి విశ్వాసములతో ఎవరైతే ఆయనను సేవిస్తూ ఉంటారో అటువంటి వారు ఎపుడైనా ఆపద వచ్చినప్పుడు పరమేశ్వరా నీవే దిక్కు అని తలిస్తే చాలు తప్పకుండా ఆదుకుంటాడు.అదే విధంగా లేదు అన్న వారికి లేనట్లుగాను, కాదు అన్న వారికి కానట్లుగాను ఉంటాడు.భగవద్గీతలో శ్రీకృష్ణుడు కూడా అదే చెప్పాడు.నన్ను ఎవరెవరు ఏవిదంగా తలిస్తే వారిని నేను అవిధంగానే గానే అనుగ్రహిస్తున్నాను అని చెప్పాడు కదా!

### విభూతి ధారణ ప్రాముఖ్యత

విభూతిని ధరించి నప్పుడు మనకు ఈశ్వరుడు స్మరణకు వస్తాడు.బ్రహ్మ మన లలాటంపై లిఖించిన కీడు ఈశ్వరుని కరుణవలన తొలగి మన బాధలు నశిస్తాయి.

కనుక ప్రతివాడు ప్రాతఃకాలంలో లేచి స్నానాది కాలకృత్యాలు నెరవేర్చుకొని, ఫాల భాగంపై విభూతిని ధరించి సంధ్యా వందనం, దేవతారాధనచేసి ఈశ్వరకృపకు పాత్రుడై దినచర్యలకు సమాయత్తం కావాలి. విభూతి ధారణ పరమేశ్వరుని స్ఫురింపజేస్తుంది.



### "విభూతిర్భూతిరైశ్వర్యమ్'

విభూతి అంటేనే ఐశ్వర్యం. లక్ష్మీ నిలయమైన గోవు పృష్ఠభాగాన్నుండి వెలువడే ఆవుపేడతో విభూతి తయారు చేసికోవాలి.లక్ష్మీ గోవు యొక్క పృష్ఠభాగంలో ఉన్నట్లే ఇతరదేవతలు కూడ గోవు యొక్క వివిధ శారీరక భాగాల్లో వుంటారు.కనుక గోమలానికి విశేషమైన ప్రాముఖ్యం ఉంది. దానినుండి తయారు కాబడే విభూతి సంపదకు చిహ్నం.

లక్ష్మీ ప్రధానంగా ఐదు ప్రదేశాల్లో నివసిస్తుంది.గోవు యొక్క పృష్ఠభాగం,వివాహిత స్త్రీ యొక్క పాపటభాగం,గజం యొక్క కుంభస్థలం,పద్మము, బిల్వదళాలు.

**"వినా భస్మ త్రిపుండ్రేణ వినా**
**రుద్రాక్షమాలయా ! పూజితో పి మహాదేవో**
**నా భీష్ట ఫలదాయక!"**

భస్మం నొసట మూడు రేఖలు ధరింపనిదే రుద్రాక్ష మాలను కంఠమున ధరింపనిదే శంకరుని పూజించినను భక్తుల కోరికలు నెరవేరవు.అమరేశ్వరునికి ప్రీతిపాత్రమైన విభూతిని ధరించి అశుతోషుడైన పరమేశ్వరుని కన్నీటి ధార నుండి వెలువడిన రుద్రాక్ష ధారణ చేసి ఎవరైతే శివప్రీతికరమైన పంచాక్షరీ మంత్రాన్ని జపిస్తారో వారిని అదృష్టం వెన్నంటి ఉంటుందంటారు. విభూతి, భసితరి,భస్మ, క్షారము రక్షక పర్యాయ వాచక పదాలు. అణిమ, మహిమ, గరిమ, లఘుమ,ప్రాప్తి, ప్రాకమ్యం, ఈశిత్వం, వశిత్వం అనే అష్టసిద్దులను బాసింప చేస్తుంది. కనుక భసితమైందనీ, పాపాలను భజించడంవల్ల భస్మమైంది. ఆపదల నుండి కాపాడడంవల్ల క్షారమైంది.భూత,ప్రేత పిశాచాది గ్రహ బాధల నుండి సర్వదా రక్షించేది కాబట్టి రక్ష అయ్యింది. 'విభూతి' ని శరీరంపై పూసుకోవటంవల్ల తిర్యక్త్రిపుండ్రం పెట్టుకోవడంవల్ల స్నానం చేసిన ఫలం లభిస్తుందని వేద ప్రమాణముండడంచే సదానొసట విభూతిని ధరించి తీరాలని మనం పూజా కార్యక్రమాలాంటివి చేయకపోయినా నిత్యం విభూతి ధరిస్తే శివపూజతో సమానమని మన శాస్త్రాలు ధృవీకరిస్తున్నాయి.విభూతి ధారణవల్ల అజ్ఞాన స్వరూపమైన అవిద్య పూర్తిగా నశించి విద్యా స్వరూపమైన విజ్ఞానం సులభతరం అవుతుందని శృతులు తెల్పితే విభూతి ధరించేవారు దీర్ఘవ్యాధులు లేకుండా పూర్ణాయుర్దాయ వంతులై జీవించి సునాయాస మరణాన్ని పొందుతారని, దుఃఖాలు,రోగాలు తొలగి శుభాలను కల్గిస్తుందని పురాణాల ద్వారా మనకు విదితమౌతుంది.విభూతి మూడు విధాలు. 'శ్రౌతము' అంటే చెప్పబడిన విధి విధానంతో, అంటే వేదములలో నిర్ణయింపబడినట్లుగా యజ్ఞ యాగాదులు చేసి ఆ హెూమాదులవల్ల ఏర్పడిన భస్మం. 'స్మార్తము' అంటే నిత్యాగ్ని హెూత్రాదులు చేయగా ఏర్పడిన భస్మం. 'లౌకికము' ఆవు పేడను కాల్చడం ద్వారా తయారైన భస్మము.ఇలా మూడు విధాలైన భస్మములను పవిత్రమైన 'విభూతి' గా భావిస్తారు. వైరాగ్యమునకు, నిర్లిప్తతకు ప్రతీకగా భస్మమును భావించి త్రిపుండ్ర ధారణ చేయుట సర్వోత్తమము.

సర్వసృష్టికి హేతుభూతమైన నిత్యచైతన్య శక్తికి చిహ్నంగా మనం విభూతిధారణ చేస్తాం. ప్రపంచంలో ప్రతివిషయం శివమయమని, అదేమనకు అంతిమలక్ష్యమని విభూతి విశదీ కరిస్తుంది.ఒక వస్తువును కాలిస్తే, అది ముందు నల్లగా మారుతుంది.దానినింకా కాలిస్తే అది తెల్లటి బూడిదగా పరిణమిస్తుంది.దాన్ని ఇంకాకాల్చిన దానిలో మార్పు ఏమీ సంభవించదు.కనుక అన్నిరకాలైన దేహాల యొక్క చరమస్థితి బూడిద మాత్రమే. కనుక భౌతికరంగంలోని విభూతి ఆధ్యాత్మిక రంగంలో శివునితో సామ్యస్థితి కల్గియున్నది.విజ్ఞానమనే అగ్నిగుండంలో మనం ప్రతివస్తువును కాలిస్తే చివరకు మిగిలేది శివుడు లేక పరబ్రహ్మము మాత్రమే.

### శివపంచాక్షరీ స్తోత్రంలో....

**"పంచాక్షరమిదం పుణ్యం యః పఠేచ్ఛివసన్నిధౌ**
**శివలోకమవాప్నోతి శివేన సహ మోదతే**
**ఇతి శ్రీమచ్ఛంకరాచార్యవిరచిత"**
**శివపంచాక్షరీ స్తోత్రం సమాప్తం.**

నాగేంద్రుని హారము వలె ధరించిన, మూడు నేత్రములు కలిగిన, శరీరమంతా భస్మవిలేపనము కలిగిన, మహేశ్వరుడైన, శాశ్వతుడు, శుద్ధమైన వాడు, దిగంబరుడు, 'న' కార రూపుడయిన ఆ శివునికి నా నమస్కారములు. మందాకినీ మొదలగు నదుల జలములతో అర్చించబడి, గంధ లేపనము చేయబడి, మందారము మొదలగు బహు సుపుష్పములచే పూజించబడే, నంది మొదలగు ప్రమథ గణములకు అధిపతి అయిన 'మ' కార రూపుడైన శివునికి నా నమస్కారములు.సకల శుభకరుడు, కమలము వంటి గౌరీ దేవి వదనమును వికసింప చేసే సూర్యుడు,దక్ష యజ్ఞము నాశనము చేసిన వాడు,నీలకంఠుడు, వృషభము (ఎద్దు) పతాకముపై చిహ్నముగా కలవాడు, 'శి' కార రూపుడు అయిన శివునికి నా నమస్కారములు.వశిష్ఠుడు,అగస్త్యుడు, గౌతముడు మొదలగు మునీంద్రులచే పూజింపబడిన శిరస్సు (లింగం) కలిగిన, చంద్రుడు, సూర్యుడు,అగ్ని త్రినేత్రములుగా కలిగిన, 'వ'కార రూపుడైన శివునికి నా నమస్కారములు. యక్ష రూపములో ఉన్న,జటాఝూటములు కలిగిన, పినాకము (అనే ధనుస్సు) చేత కలిగిన,సనాతనుడు (ఆది/అంతము లేని వాడు, అన్నిటికన్నా ముందు వచ్చిన వాడు),దివ్యమైన వాడు,దేవ దేవుడు,దిగంబరుడు, 'య'కార రూపుడు అయిన శివునికి నా నమస్కారములు.

### ఫల శృతి....

శివుని సన్నిధిలో ఈ పంచాక్షరి స్తోత్రమును పఠనం చేసిన వారికి శివలోక ప్రాప్తి,శివుని సహవాసం కలుగును.ఇది శ్రీమచ్ఛంకరాచార్యులు రచించిన పంచాక్షరీ స్తోత్రంలో వివరించబడింది.

# కాశ్మీర్‌లో సాధారణ పరిస్థితి ఉందని ఎలా చెబుతారు

## -ఉగ్రవాదుల దాడికి ఎవరు బాధ్యులో చెప్పరా?-పహల్గామ్ దాడి ముమ్మాటికీ నిఘా వైఫల్యమే

## -సిందూర్‌పై చర్చలో ప్రియాంక విమర్శలు

**న్యూఢిల్లీ,జూలై29(ఆర్‌ఎన్‌ఎ):**

జమ్మూకశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని కేంద్రం చెబుతుండటంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. అంతా సజావుగానే ఉంటే, శాంతి భద్రతలు నెలకొని ఉంటే పహల్గాం ఉగ్రదాడి ఎలా జరిగిందని ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై లోక్‌సభలో రెండో రోజు మంగళవారం జరిగిన ప్రత్యేక చర్చలో ప్రియాంక గాంధీ మాట్లాడారు. భారత సాయుధ బలగాల సేవలు, త్యాగాలను ప్రశంసించారు. జాతీయ భద్రతపై చెక్కుచెదరని వారి సంకల్పాన్ని కొనియాడారు. పహల్గాంలో పర్యాటకులను దారుణంగా చంపారని, వివరాలు అడిగి మరీ చంపారని ప్రియాంక ఆవేదన వ్యక్తం చేశారు. భార్య కళ్లముందే శుభమ్ అనే వ్యక్తిని చంపేశారని అన్నారు. పహల్గాంలో పర్యాటకుల దగ్గర భద్రతా సిబ్బంది ఎందుకు లేరని సూటిగా ప్రశ్నించారు. పర్యాటకుల భద్రత కేంద్ర ప్రభుత్వానిది కాదా? అంటూ నిలదీశారు. ఇది నిఘా సంస్థల వైఫల్యం కాదా? అని ధ్వజమెత్తారు.పహల్గాం ఉగ్రదాడి బాధ్యత ఎవరిది? ప్రధాన మంత్రిదా? హోం మంత్రిదా? రక్షణ మంత్రిదా? నేషనల్ సెక్యూరిటీ- అడ్వయిజర్‌దా? ఎవరైనా రాజీనామా చేశారా? అని ప్రశ్నించారు. జాతీయ భద్రత విషయంలో తీవ్రలోపం జరిగిందన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించామని అమిత్‌షా చెబుతున్నారని, అయితే కశ్మీర్‌లో గతంలోనూ టీఎఆర్‌ఎఫ్ దాడులు చేసిందని గుర్తు చేశారు. టీఆర్‌ఎఫ్ వరుస దాడులు చేస్తుంటే కేంద్రం ఏం చేస్తోందన్నారు. రక్షణమంత్రి గంటసేపు సభలో చాలా విషయాలు మాట్లాడారని, కానీ ఒక పాయింట్ ప్రస్తావించలేదన్నారు. ఏప్రిల్ 12న పట్టపగలే ఉగ్రదాడి ఎలా, ఎందుకు జరిగిందో చెప్పలేదన్నారు.2008 బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్‌లో టెర్రరిస్టులను చంపినందుకు సోనియా గాంధీ కంటతడిపెట్టారంటూ హోంమంత్రి అమిత్‌షా ఆరోపించడాన్ని ప్రియాంక గాంధీ తిప్పికొట్టారు. తన కుటుంబం కూడా వ్యక్తిగతంగా నష్టపోయిందన్నారు. ఉగ్రవాదుల చేతిలో తన తండ్రి ప్రాణాలు కోల్పోయినప్పుడు తన తల్లి కన్నీళ్లు పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# సంక్షోభంలో " ప్రకాశంజిల్లా " సంక్షేమ వసతి గృహాలు..?

-కొందరు లంచాగొండి అధికారులతో పర్యవేక్షణ కరువు..?

-ఉదయం వచ్చి సాయంత్రం ఇళ్లకు వెళ్లిపోతున్న వార్డెన్లు..?

-అడిగేవారు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కొంతమంది సిబ్బంది..?

-పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్న ఉన్నతాధికారులు..?

-తల్లిదండ్రుల్లో ఆందోళన..?

-చాలా హాస్టళ్లలో మౌలిక వసతులు కరువు..?

బ్యూరో ఇంచార్జీ

(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) :

నీలగిరి వార్త

పేద,మధ్యతరగతి వర్గాలకు వరం వసతి గృహాలు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పట్టణంలో చదువుకోవడానికి వసతి గృహాలు ఎంతో అనుకూలం...

రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో సంక్షేమ వసతిగృహాలకు మంచి రోజులు వచ్చినట్లేనని పలువురు పేర్కొంటున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో సంక్షేమ వసతిగృహాలను పూర్తిగా నిర్వీర్యం చేసింది. మెయినటెనెన్స్ ఫండ్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఒక్క భవనాన్ని నిర్మించకపోగా.. ఉన్న వాటిని శిథిలావస్థకు చేర్చేసింది.వసతిగృహాల్లో కనీస మౌలిక వసతులు కల్పనను పెడ చెవిన పెట్టింది. దీంతో వసతి గృహాల్లో ఉండే పేద విద్యార్థులు బిక్కుబిక్కు మంటూ ఐదేళ్లు గడిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వసతి గృహాల్లోని విద్యార్థులతో పాటు ఆయా సంక్షేమశాఖల అధికారుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.కానీ వైకాపా ప్రభుత్వంలో పనిచేసిన మరికొందరు వసతి గృహాల వార్డెన్ల పనితీరు పై క్షేత్రస్థాయి అధికారుల పర్యవేక్షణ లోపిం చడంతో బీసీ సంక్షేమ వసతి గృహాలు సంక్షోభంలో ఏర్పడ్డాయి. మరికొన్ని చోట్ల బీసీ సంక్షేమశాఖ వసతిగృహాల పై విద్యా ర్థులు, తల్లి దండ్రులకు నమ్మకం సన్నగిల్లు తోందా..? నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే పాఠ శాలలు, కళా శాలలకు వెళ్లి, విద్యార్థులను వసతిగృహాల్లో చేర్పించే బాధ్య తలను ఆ శాఖ వార్డెన్లు మరుస్తు న్నారా..? ఆ కారణంగానే బీసీ వసతి గృహాలవైపు విద్యార్థులు కన్నెత్తి చూడటం లేదు. సంక్షేమ హాస్టళ్లలో ఉండాల్సిన వార్డెన్లు ఇళ్లకు వెళ్లిపోతుండడంతో విద్యా ర్థులు ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తు న్నారు. ప్రకాశంజిల్లా పరిధిలోని అనేక హాస్టళ్లలో విద్యార్థులు ఎప్పుడు బయటకు వెళతారో, ఎప్పుడు తిరిగి వస్తారో కూడా తెలియని పరిస్థితి కూడా నెలకొని ఉంది. అధికశాతంగా బయట వ్యక్తులు కూడా హాస్టళ్లలో ఉంటున్నట్టు వాస్తవి కంగా పలు నిరుపణలు ఉన్నాయి. అయిన ప్పటికీ కొందరు లంచాగొండి అధి కారులు పట్టించు కోవడం లేదు. ప్రకాశంజిల్లా లోని అనేక వసతి గృహాల్లో విద్యార్థులు ఇప్పటికీ ఇష్టారాజ్యంగా వ్యవ హరిస్తు న్నారు. నచ్చినప్పుడు వెళ్లడం, రావడం పరిపాటిగా మారింది. సదరు విద్యార్థి ఎక్కడకు వెళుతున్నాడన్న విష యాన్ని అడిగే నాథుడు లేదు.నిత్యం హాస్టల్‌లో ఉండాల్సిన వార్డెన్లు ఉదయం పది గంటలకు వచ్చి, సాయంత్రం ఐదు గంటలు దాటకముందే ఇళ్లకు వెళ్లి పోతున్నారు. కుక్, వాచ్‌మన్లకు విద్యార్థుల పర్య వేక్షణ బాధ్యతలను అప్పగిస్తున్నారు. అయితే వారి మాటను విద్యార్థులు లెక్క చేయడం లేదు.కొన్నిచోట్ల డబ్బులిచ్చి వారిని మేనేజ్ చేస్తున్నారు. ఎర్రగొండ పాలెం, పుల్లలచెరువు, పెద్దార వీడు, దోర్నాల, దొనకొండ, కంభం, తర్లుపాడు వంటి బిసి బాలురు వసతిగృహాలకు మరుగు దొడ్లకు నీటి సౌకర్యం లేక విద్యా ర్థులు ఇబ్బంది పడుతున్నారు. బయటి నుంచి బకెట్లలో నీరు తెచ్చుకొని హాస్టల్ ఆవరణలో స్నానాలు చేస్తున్నారు .బహి ర్భూమికి హాస్టల్ వెలుపలి ప్రాంతాలకు వెళ్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావ డంతో బయటికెళితే ఏ పురుగు పుట్ర బారిన పడాల్సి వస్తుందోనని ఆయా వసతి గృహాల్లోని విద్యార్థులు ఆందోళన చెందుతు న్నారు. ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో వసతి గృహాల్లో కనీస మౌలిక వసతులు కల్పిం చాలని విద్యార్థులు,వారి తల్లి దండ్రులు కోరుతున్నారు.పూర్తి ఆధా రాలతో కూడిన వార్త విశేషాలను, మరి కొందరు వార్డెన్ల




నిర్లక్ష్య విధి నిర్వహణల పై,హాస్టల్లో షాడో సిబ్బంది వివరాలను, అజ్ఞాత వ్యక్తుల అజమాయిష్షుల పై, మరి కొందరు లంచగొండి యూనియన్ నాయ కులకు కొందరు లంచగొండి వార్డెన్లకు మధ్య లావాదేవీల వ్యవహారాల తీరు పై, పక్క ఆధారాలతో కొందరు వార్డెన్ లు దొరికినప్పటికీ చర్యలు తీసు కోలేని మరికొందరు క్షేత్రస్థాయి లంచగొండి అధికారుల నిర్లక్ష్య ధోరణిల పై క్రమం తప్పకుండా వీక్షకుల ముందుకు వాస్త వాలను బట్టబయలు చేయడానికి వార్తల రూపంలో మీ " నీలగిరి దినపత్రిక " లో త్వరలో వీక్షకుల ముందుకు రానున్నట్లుగా తెలియజేస్తున్నాం.

# ప్రభుత్వ రాయితీలు సద్వినియోగపరుచుకోవాలి

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

మండలంలోని అంకుపాలెం సచివాలయంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. బెన్నవోలు .అంకుపాలెం గ్రామాల రైతులు అందరూ కూడా ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా సర్పంచ్ కోరారు. ఒక్కొక్క యూరియా బస్తా ధర 280 రూపాయలని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మూడెడ్ల శంకర్రావు. నాగులపల్లి రాంబాబు. కార్యదర్శి సతీష్ కుమార్. అగ్రికల్చర్ అసిస్టెంట్ వంశీ ప్రియ సచివాలయ సిబ్బంది రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఇదే కాకుండా మండలంలోని అంకుపాలెం, బెన్నవోలు గ్రామ సచివాలయాల్లో మంగళవారం రైతాంగానికి యూరియా పంపిణీ ప్రారంభించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం వరి నారు కొన్నిచోట్ల వరి ఉడుపులు ప్రారంభం కావడంతో రైతాంగానికి ఈ దశలో యూరియా అవసరం ఉంటుందని గ్రామ సర్పంచులు తెలిపారు. అయితే మోతాదుకు మించి యూరియా వాడకం చేయరాదని వ్యవసాయాధికారులు సూచించిన మేరకు మాత్రమే యూరియా రసాయనక ఎరువులు వాడవలసినదిగా వారు రైతాంగాన్ని కోరారు. బెన్నవోలు, అంకుపాలెం గ్రామాల్లో రైతాంగం అందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా సర్పంచ్ లు విజ్ఞప్తి చేశారు. ఒక్కొక్క యూరియా బస్తా ధర 280 రూపాయలు మాత్రమేనని అధిక ధరలకు బయట చిల్లర దుకాణాలలో కొని మోసపోవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూడెడ్ల శంకర్రావు, అంకుపాలెం సర్పంచ్ నాగులపల్లి రాంబాబు, కార్యదర్శి సతీష్ కుమార్, అగ్రికల్చర్ అసిస్టెంట్ వంశీ ప్రియ సచివాలయ సిబ్బంది, రైతులుపాల్గొన్నారు.



# ఏపీటీఎఫ్ అధ్యక్షునిగా జిపిఏ నాయుడు

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

ఏపీటీఎఫ్ చీడికాడ మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం తురువోలు హైస్కూల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి పరిశీలకులుగా ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ శ్యాం కుమార్ ఎన్నిక నిర్వాహకులుగా ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దేముడుబాబు హాజరయ్యారు. చీడికాడ మండల ఏపీటీఎఫ్ కార్యకర్తలు సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవ తీర్మానంతో కార్యకర్తలు సభ్యులందరూ అంగీకరించారు. గౌరవ అధ్యక్షులుగా లెక్కల ప్రసాద్ రావు, అధ్యక్షులుగా జిపిఏ నాయుడు,ప్రధాన కార్యదర్శిగా మండల ఫణి కుమార్, జనరల్ బాడీ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం ద్వారా ఎన్నుకోన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి మండల ఫణి కుమార్ మాట్లాడుతూ ముందు పని చేసిన పాటూరి వరాహమూర్తి సేవలను అంకితభావాన్ని ఆదర్శంగా తీసుకొని ఏపీటీఎఫ్ నాయకత్వంలో ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసి పరిష్కరించి ఈ బాధ్యతను అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. అధ్యక్షులు జిపిఏ నాయుడు మాట్లాడుతూ పూర్వ ప్రధాన కార్యదర్శి పాటూరి వరాహమూర్తి మండలానికి సంఘానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ ఆయనతో సంఘానికి ఉన్న అనుబంధాన్ని పంచుకోన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ తురువోలు హెచ్ఎం రామకృష్ణ మాస్టారు దక్షిణామూర్తి, ఎఫ్ టి ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు



# కురిచేడు 'రెవెన్యూ'లో అవినీతి బాగోతం..

-భూ సమస్యల పరిష్కారానికి రూ.లక్షల్లో డిమాండ్..

-సామాన్యునికీ ప్రభుత్వ స్థలం ఇవ్వడం కుదరదు : "తహశీల్దారు"...?

-రాజకీయ నేత ఇంట్లో సభ్యులకు ప్రభుత్వ స్థలం చెల్లును : తహశీల్దారు "...?

-తహశీల్దారు ఇచ్చిన ఫిర్యాదుకు..యఫ్ .ఐ.ఆర్ నమోదు చేయుని : యస్ ఐ..?

-యస్ సి కమీషన్ ను సైతం తప్పుదోవ పట్టించడాన్నికీ ప్రయత్నిస్తున్న : " తహశీల్దారు "..?

-దళితుని కుటుంబంకు అడ్డంగాను.. అగ్రవర్ణాలకు అనుకులంగా రెవిన్యూశాఖ..?

-నిద్రావస్థలో జిల్లా రెవిన్యూ యంత్రాంగం పై ప్రజా సంఘాలు అగ్రహం..?

బ్యూరో ఇంచార్జీ (కంచర్ల. నాగేశ్వరరావుగౌడ్ ) : నీలగిరి వార్త

రెవెన్యూ శాఖ అంటే ప్రభుత్వ భూములు, ఆదాయాలు,పన్నులు,రిజిస్ట్రేషన్లు,సర్వే మరియు ఇతర సంబంధిత విషయాలను నిర్వహించే ప్రభుత్వ శాఖ.ఇది భూమికి సంబం ధించిన చట్టాలు మరియు నిబంధ నలను రూపొందించి,అమలు చేస్తుంది మరియు భూమి ఆదాయాన్ని వసూలు చేస్తుంది. ఈ నేపథ్యంలో భాగంగానే ప్రకాశం జిల్లా కురిచేడు మండల కేంద్రంలో కంభంపాటి. మరియ బాబు అనే నిరుద్యోగ దళితున్నికీ యావత్తు సమాజంలోని కొందరు అగ్రవర్ణాల వారి చేతులో చిక్కి గూడు,కూడు లేకుండా అనుదినం కుటుంబ సభ్యులతో అర్థ ఆకలితో పస్తులుంటూ,ఇటు రెవిన్యూలో గల కొందరు లంచగొండి అధికారులతో శాంతియుతంగా పోరాటం సాగిస్తూన్న వైనం పై ఇటు పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు " కొత్తపల్లి.విజయ్ కుమార్ " మరియు పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ ప్రకాశంజిల్లా




అధ్యక్షులు " షేక్ మాగ్బుల్ భాష " స్పందించి నిరుద్యోగ దళితున్ని శాంతి యుత పోరాటాన్నికీ అండగా నిలిచారు... ఈ సందర్భముగా ప్రభుత్వ స్థలంలో అయిన సర్వేనెంబర్ 246/2%ూ% లో 0.02 సెంట్లు బాధితున్ని జీవన మార్గ మైనా సంధ్యా వాటర్ ప్లాంట్ సర్వీసింగ్ సెంటర్ ను దౌర్జన్యంగా, అధికారపార్టీ, కొందరు ప్రభుత్వ లంచా గొండి అధి కారుల అండతో వీధీరౌడిల్లా ప్రవర్తించి, బాధితున్ని,అతని కుటుంబ సభ్యులను ఆరు బయటకు లాగి పడేసి, ఇంట్లో, దుకాణంలోని సామాగ్రిని, రేకుల షెడ్డును డోజర్ తో నేలమట్టం చేసి నడిరోడ్డు పై నిలబెట్టడం పై సభ్య సమాజం మౌనం వహించడం జరిగింది.. అప్పుడే బాధితున్ని కుటుంబాన్నికీ అండగా " పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా " మరియు " పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ " ప్రజా నాయకులు ముందుకు రావడం గమనార్హం.ఈ పరిణామాల పై వరుస కథనాలతో వీక్షకుల ముందుకు మీ " నీలగిరి వార్త దినపత్రిక " లో ప్రచురించబడును.

# మండలంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

చీడికాడ: నీలగిరి వార్త ప్రతినిధి



మండలంలో నెలకొన్న విద్యుత్ సంస్థల పరిష్కారానికి కృషి చేస్తామని విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ తెలిపారు. మండలంలోని సిరిజంలో వాలిపోయి ఉన్న విద్యుత్ వైర్లను స్తంభం వేసి సరిచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేశారు. ఈ సందర్భంగా లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్ వరహాల బాబు మాట్లాడుతూ మండలంలోని 23 పంచాయతీల పరిధిలో విద్యుత్ వల్ల వినియోగదారులు ఇబ్బందులు పడకూడదు అని ఎవరికి ఏ సమస్య వచ్చిన తమను సంప్రదించినట్లయితే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. గతంలో వేసిన విద్యుత్ స్తంభాలు దూరంగా ఉండటం వల్ల వైర్లు వేలాడిపోతున్నాయని సమస్య ఉన్న చోట మరో విద్యుత్ స్తంభం వేసి ఆ సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. మండలంలో ఎక్కడ విద్యుత్ సమస్యలు లేకుండా వినియోగదారులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీడీ కాడ ఉపవిద్యుత్ కేంద్రం ఏఈ వెంకట్రావు చర్యలు తీసుకుంటున్నారని ఆయన ఆదేశాల మేరకు గ్రామాల్లో విద్యుత్ సమస్యలు లేకుండా చూస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు

# ప్రజా ఆరోగ్యాంపై దృష్టి సారించాలి

## ఎపిడమిక్ సీజన్ ప్రజలకు అప్రమత్తం చేయాలి:

## దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ కేంద్రంలో పి హెచ్ సి లో సచివాలయం సిబ్బంది,ఏ.ఎన్ ఎం,ఆశ వర్కర్స్ తో ఎపిడమిక్ సీజన్ కావడంతో ప్రజారోగ్యాంపై అప్రమత్తం చేయాలని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి సమావేశం నిర్వహించారు ఈ సందర్బంగా దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రజారోగ్యం దృష్ట్యా ప్రజలకు అప్రమత్తం చేయాలని ఎపిడమిక్ సీజన్ ప్రారంభం కావస్తుంది కాబట్టి ప్రతి ఒక్కరు వేడి నీళ్లు త్రాగాలని ఇంటి పరిసరాలు పరిశు భ్రంగా ఉంచాలని జలుబు జ్వరం వచ్చిన వెంటనే వైద్య సిబ్బందిని కలిసి రక్త నమోదు చేసి రక్త పరీక్ష చేయించుకుని తగిన మందులను వాడాలని దగ్గు జలుబు జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా ఉండి వైద్యుల సూచనలు తీసుకోవాలని గ్రామాల్లో ఆశ వర్కర్,ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను అవగాహనా కల్పించాలని ఎపిడమిక్ సీజన్ లో ప్రజలు జాగ్రత్తగా ఆరోగ్యంగా ఉంచవలసిన బాధ్యత ఆశ వర్కర్స్, సచివాలయం ఎ ఎన్ ఎం ప్రజలకు అప్రమత్తం చేయాలని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి సూచనలు చేసారు ఈ కార్యక్రమంలో సచివాలయం మహిళా పోలీస్, ఆశ వర్కర్స్, అగ్రికల్చర్ అసిస్టెంట్,పాల్గొన్నారు



# ప్రజా స్వామ్యాని చంపేస్తున్న పాలకులు

## బీసీవై పార్టీ అల్లూరి జిల్లా ఇంఛార్జి (రైతు సంక్షేమ సేవ సంఘం) రాష్ట ప్రధాన కార్యదర్శి కిల్లో రాజన్

పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి



ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యము కలిగిన మన భారతదేశంలో రాజ్యాంగం నేడు పాలకుల చేతిలో బుగ్గి పాలవుతుంది నాడు వైసిపి పాలనలో ప్రజా స్వామ్యనీ కూని చేసి నియంత పాలనన్ను కొనసాగించి ప్రశ్నించే గొంతుపై కత్తి పెట్టారు అదే శాపంగా మారి ఈ రోజు ప్రతి పక్షంలో కూడా లేకుండా పోయింది ప్రజా స్వామ్యని అనగతొక్కాలని చూస్తే చివరికి ఇదే పరిస్థితి ఉంటుందని ఇదే నిదర్శనం , అదే తరహాలో నేడు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తే భవిష్యత్తులో కనుమరుగవక తప్పదు, కారేడు రైతుల ఆర్త నాదాలు విని రైతుల కష్టాలు తెలుసుకోవడం కోసం బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడే రామ చంద్ర యాదవ్ రైతుల వద్దకు వెళ్లకుండా అపడం అప్రజాస్వామ్యం ప్రజాస్వామ్య బద్దంగా చట్టాలకు సామరస్యంగా ప్రశ్నించే వారిని అడ్డుకోవడం విడ్డూరం, ఆనాడు వైసిపి చేస్తే ఈనాడు టీడీపీ చేయడం బాధాకరం ఇదే పందాను కొనసాగిస్తే వైసిపికి కూటమి తేడా ఏముందని అన్నారు...? గత ప్రభుత్వ హయాంలో బీసీవై పార్టీ అధినేతపై ఎన్నో కేసులు బానాయిచి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు నేటి ప్రభుత్వం కూడా అదే తరహాలో ఉద్యమాలను అడ్డుకుంటూ లాండ్ ఆర్డర్ పేరుతో సెక్షన్లను అడ్డంగా పెట్టీ ప్రజల దగ్గరకి వెళ్ళ కుండా చెయ్యడం రాజ్యాంగ వ్యతరేకం, వెనుక బడిన వర్గాలకు రాజ్యదికారం వైపు నడిపించటానికి కంకణం కట్టుకోన్ని నిలబడిన బోడే రామ చంద్ర యాదవ్ పై కుట్రలు అళ్ళడం విడ్డూరం, బీసీల నుండి పార్టీ పెట్టీ రాజ్యాధికారం గుండా నడిపించి వెనుక బడిన వర్గాలను చైతన్యం చేయడం ఈ అగ్ర పార్టీలకు మింగుడు పడటం లేదు అని అన్నారు ఎన్ని అవంత్రయాలు ఎదురైన బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం చేజిక్కించే దిశలోనే బీసీవై పార్టీ ముందడుగు వేస్తుందని అన్నారు, రాష్ట్రంలోని ఎక్కడ రైతులకు అన్యాయం జరిగినా బీసీవై పార్టీ చట్టాలకు లోబాడి ప్రజాస్వామ్యానికి గౌరవిస్తూ సామరస్యంగా ఉద్యమాలు చేస్తుందని అన్నారు, ఈ ప్రజా పోరటాని అడ్డుకుంటే వైసీపీకి పట్టిన గతి కూటమికి పడుతుందని హెచ్చరించారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. కొవ్వూరు నియోజకవర్గం మూడు మండలాల లబ్ధిదారులకు కూటమి నాయకులతో కలిసి చెక్కులను అందజేశారు

చాగల్లు మండలం - 12 చెక్కులు - రూ. 5,37,803/-

కొవ్వూరు మండలం - 11 చెక్కులు - రూ. 14,38,804/-

తాళ్ళపూడి మండలం - 8 చెక్కులు - 15,15,358/-

కొవ్వూరు టౌన్ - 4 చెక్కులు - 1,99,500 మొత్తం 35 చెక్కులు రూ. 36 లక్షల 91 వేల 465 రూ.. లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలిచిందని అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ సీఎం ఫండ్ ప్రతి ఒక్కరు అప్లై చేసుకోవాలని కూటమి ప్రభుత్వము ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని, సీనియర్ తెలుగుదేశం నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దామన రామకృష్ణ బొల్లిన నాగేంద్ర బిజెపి నాయకులు ముత్యాలరావు, జనసేన నాయకులు కొప్పాకు విజయ్ కుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# డిప్యూటీ సి ఏం కాన్వాయ్ ని అడ్డుకున్న బీజేపీ నేతలు

**తాండూరు, జూలై 29 :**

రాష్ట్ర డిప్యూటీ సి ఏం బట్టి విక్రమార్క కాన్వాయ్ ని బీజేపీ నేతలు అడ్డుకున్నారు. మంగళవారం యాలాల మండలం దౌలపూర్ లో రూ. 200కోట్ల తో ఇంటిగ్రెడెడ్ పాఠశాల నిర్మణానికి శంకుస్థాపన చేసి తాండూరు వస్తుండగా కాగ్నా బ్రిడ్జి పై ఇటీవల పడిన రాంధ్రన్ని పరిశీలన చేయాలని బీజేపీ నేతలు అడ్డుకున్నారు. పోలీసులు బీజేపీ నాయకులను అరెస్టు చేసి కొడంగల్ పోలీస్ స్టేషన్కు తరలించారు. దింతో పోలీసులు నాచించాలని బీజేపీ నాయకులు నిరసన చేశారు. నిరసన చేపట్టిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్, సాహు శ్రీలత, పటేల్ విజయ్, కృష్ణ ముదిరాజ్, భద్రశ్వర్, తదితరులు ఉన్నారు.



# పేద రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి – కేవీపీస్,దళిత,ప్రజాసంఘాలు

**తాండూరు, జూలై 29 :**

పేద రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కేవీపీస్,దళిత,ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. మంగళవారం ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క శంకుస్థాపన చేసిన శిలా పాలకం ముందు కెవిపిఎస్, వ్యాకాస ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిరసన వ్యక్తం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప మాట్లాడుతూ యాలాల మండలం చెన్నారం గ్రామానికి చెందిన తాల్రపల్లి అశోక్,సర్వే నంబర్ 73, విస్తీర్ణం 1:20 గుంటల భూమి, కొనిగిరి చంద్రప్ప,కొనెగేరి మాదిరప్ప,దౌలపూర్ రెవిన్యూ గ్రామంలో సర్వే నంబర్ 73/5/3 విస్తీర్ణం రెండెకరాలు భూమి ని ప్రభుత్వం గత 50 సంవత్సరాల క్రితం నుండి దళిత కుటుంబాలకు సాగు చేసుకుని జీవించడానికి రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇవ్వడం జరిగింది.ఇట్టి భూమిలో కనీసం రైతులకు సమాచారం ఇవ్వకుండా స్థానిక తాహ సిల్దారు జెసిబిల సాయంతో తవ్వి శిలాఫలకం కట్టించడం జరిగిందన్నారు. దళిత రైతులకు సమాచారం ఇవ్వకుండా శిలాఫలకం కట్టించి భూమిని గుంజుకోవాలని చూస్తున్న తహసిల్దార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారంగా భూమికి భూమి ఇవ్వాలని అదేవిధంగా ఎకరానికి రైతుకు 50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. లేనిపక్షంలో రైతులందరిని సమీకరించి యాలాల తాహసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కోనగిరి వెంకటమ్మ,కోనెగేరి రాములమ్మ,కోనెగేరి చంద్రప్ప,కోనేగేరి మాధరప్ప,కోనేగేరి సిద్దు తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శమూర్తికి రాష్ట్ర మంత్రులు అభినందనలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



మహబూబ్ నగర్ జిల్లాలోనీ మారుమూల తిరుమల గిరి గ్రామంలో జన్మించి చిన్నతనం నుంచి పేదరికంలో అనేక కష్టాలను ఎదుర్కొని పై స్థాయికి ఎదిగిన ఎన్.బలరామ్ పర్యావరణ పట్ల తనకు గల అభిమానంతో మొక్కలు నాటడాన్ని ఒక ఇష్టమైన కార్యక్రమంగా చేపట్టారు. 2019 జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా 108 మొక్కలను కొత్తగూడెం బంగ్లోస్ ఏరియాలో నాటి తన వృక్షమహా యజ్ఞాన్ని ప్రారంభించారు. అనంతరం సింగరేణిలోని మొత్తం 12 ఏరియాల్లో 56 ప్రదేశాలలో ఆయన విస్తృతంగా మొక్కలు నాటారు. సంస్థలో ఉన్నతాధికారిగా ఉంటూ, తన విధులలో తలమునకలై ఉన్నప్పటికీ పర్యావరణ పట్ల ప్రేమతో ఆయన మొక్కలు నాటడానికి సమయాన్ని కేటాయిస్తూ ప్రతి పర్యావరణ దినోత్సవం, పండుగలు, ముఖ్యమైన రోజులను పురస్కరించుకొని మొక్కలు నాటారు. ప్రతి చోటా కనీసం 50 మొక్కలు నుండి గరిష్టంగా 1,250 మొక్కలను తాను ఒక్కడే నాటుతూ మొక్కలు నాటే సందర్భంలో ఇతరుల సహకారం తీసుకోకపోవడం విశేషం. సాధారణంగా ఉన్నత స్థాయి అధికారులు మూడు నాలుగు మొక్కలు నాటి అనంతరం సందేశాలు ఇచ్చి వెళ్లిపోవడం మనం గమనిస్తాం కానీ ఎన్.బలరామ్ అన్ని మొక్కలు తానే నాటడం ఒక అరుదైన విశేషం. రామగుండం–3 ఏరియాలోని ఓపెన్ కాస్ట్ బర్డన్ డంపు పై 2019 సెప్టెంబర్ 15 న 1,251 మొక్కలను తాను ఒక్కడే నాటి రికార్డు సృష్టించారు. శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గని బర్డన్ డంపు పై 1,237 మొక్కలను నాటి హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ చే ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. శ్రీరాంపూర్ గీతా మందిర్ సమీపంలో 1,006 మొక్కలు, భూపాలపల్లిలో ఓల్డ్ నర్సరీ వద్ద 600 మొక్కలు సింగరేణి క్వార్టర్స్ ఎదురుగా 626 మొక్కలు, మణుగూరు ఓపెన్ కాస్ట్ సమీపంలో 440 మొక్కలు ఇలా ప్రతి ఏరియాలో మొక్కలు నాటి వనాలను సృష్టించారు. ఆయన నాడు నాటిన మొక్కలు నేడు చిన్నపాటి అడవులుగా పెరుగుతూ పశు పక్షాదులు ఆకర్షిస్తున్నాయి. తన స్వగ్రామమైన తిరుమలగిరిలో కూడా 416 మొక్కల్ని ఆయన నాటారు. ఆదిలాబాద్ దుర్గ కాలనీలో, న్యూఢిల్లీలోని పార్కులో, ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ వద్ద, ఆస్ట్రేలియాలో ఇంకా ఇతర ప్రాంతాల్లో కూడా ఆయన మొక్కలు నాటడం జరిగింది. జియో ట్యాగింగ్ ద్వారా మొక్కల పెరుగుదల పర్యవేక్షణ తాను మొక్కలు నాటిన 40కి పైగా ప్రదేశాలకు జియో ట్యాగింగ్ చేయడం మరో గొప్ప విశేషం. కేవలం మొక్కలు నాటి వదిలివేయడం కాకుండా తాను మొక్కలు నాటిన ప్రదేశాలను జియో జియో ట్యాగింగ్ చేయడం ద్వారా నిత్యం ఆ మొక్కలు ఏ విధంగా పెరుగుతున్నాయి అనేది ఎన్. బలరామ్ నిత్యం పర్యవేక్షిస్తుంటారు. చనిపోయిన మొక్కలు స్థానంలో కొత్త వాటిని నాటడం వల్ల ఆయన నాటిక మొక్కలు 90% శాతం నేడు వృక్షాలుగా ఎదిగాయి. మొక్కలు నాటే కార్యక్రమాన్ని 20వేల వద్ద ముగించడం లేదని ఇకపై కూడా మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగిస్తూనే ఉంటానని, ప్రతి ఒక్కరూ ఇదే తరహాలో మొక్కలు నాటుతూ పర్యావరణ. పెంపుదలకు కృషి చేయాలని ఎన్. బలరామ్ పిలుపునిచ్చారు. హరిత విప్లవం సృష్టించిన సింగరేణి అధినేత స్వయంగా 20 వేల మొక్కలు నాటి ప్రపంచ రికార్డును సృష్టించడంపై రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ నాయకత్వానికి గొప్ప ఉదాహరణ, అర్థవంతమైన కార్యాచరణ ద్వారా ప్రతీ ఒక్కరిలో స్ఫూర్తి నింపే ప్రయత్నమని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొంటున్న సింగరేణిని ప్రశంసించారు. అలాగే సింగరేణిలోని గుర్తింపు, ప్రాతినిధ్య, అధికారుల సంఘ నాయకులు, ఉద్యోగులంతా దీనిపై తమ హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కరించడం ప్రజా ప్రతినిధి లక్ష్యం, లక్షణం

## - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

**తాండూర్, జూలై 29 :**

ప్రజా సమస్యల పరిష్కరించడం ప్రజా ప్రతినిధి లక్ష్యం, లక్షణమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. మంగళ వారం తాండూర్ నియోజక వర్గంలో పలు సంక్షేమ అభివృద్ధి శంకు స్థాప నలు, రేషన్ కార్డుల పంపిణీ కార్య క్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఐటీ భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు శాసన సభ్యులు మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందనెల్లి జిపిఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సభలో ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజా సమస్యలు, బాధలను అర్థం చేసుకొని ప్రజా పాలనను చేపట్టడం జరుగు తుందన్నారు. గత పది సంవత్సరాల్లో చేపట్టని పనులన్నింటిని పెద్ద మొత్తంలో నిధులను కేటాయించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇంకా భవిష్యత్తులో అధిక నిధులను కేటాయిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డు లేని అర్హులైన పేదవారికి కార్డులను అందిస్తు న్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో కోటి 20 లక్షల కుటుంబాలకు గాను 95 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులను అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇండ్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణాల నిమిత్తం ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతగా 3500 మంజూరు చేస్తూ, ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారుడికి 5 లక్షల చొప్పున దంగదును జమ చేయడం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవాడికి వైద్య సదుపాయి నిమిత్తం ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల రూపాయలను అందించడం జరుగుతుంది ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుం బాల పిల్లలు ఉన్నత చదువులు చదువు కునేందుకు వీలుగా 25 ఎకరాల్లో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇలాంటి పాఠశాలలు భవిష్యత్తు తరాలకు ఎంతగానో దోదపడుతుందని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యా వ్యవస్థను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం నిన్నేం తీసుకుందని ఆయన అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయంగా మహిళలకు ఆర్టీసీల్లో బస్సులను అద్దెకివ్వడం, సోలార్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం మహిళలకు తోడ్పాటు అందిస్తుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతుల పక్షపాతిగా రైతుల బాధలను తెలుసుకున్న ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలతో ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చాక ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నా యన్నారు. గత ముఖ్యమంత్రి పదేళ్ళలో ఎనిమిది లక్షల కోట్ల అప్పులు చేశారని, ఇప్పుడు దానికి నెలకు ఆరు వేల 500 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు.అప్పులకు వాయిదాలు, వడ్డీలు కడ్తూనే మరోవైపు పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.కోట్ పల్లి ప్రాజెక్టు అభివృద్ధి కోసం 90 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయనీ అని





తెలిపారు.పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలు పొందేందుకు రేషన్ కార్డు ఎంతగానో దోదపడుతుందన్నారు. రేషన్ కార్డులు ఉన్నవారికి సన్న రకం బియ్యం పొద్దు తారని, దీనివల్ల ఎంతమంది పేదలు లబ్ధి పొందుతారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రతి అరుదైన పేదవారికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరుగు తుందన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో 75 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు రుణమాఫీని చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వికారాబాద్ నుండి తాండూర్ వరకు 63 కోట్ల వ్యయంతో రోడ్ల నిర్మాణాలకు నాంది పలకడం జరిగిం దని మంత్రి సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుం దన్నారు. వికారాబాద్ జిల్లాలో కొత్తగా 22,503 రేషన్ కార్డులు ఇస్తూ 71 వేల మందికి లబ్ధి చేకూర్చడం జరుగు తుంద న్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు అభివృద్ధి నా లక్ష్యం అన్నారు. గతంలో ఎన్నడూ లేని విదంగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రమేష్ మహారాజ్, డిసిసిబి చైర్మన్ సత్తయ్య, ఎస్పీ నారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మురళి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు పట్లోళ్ల బాల్ రెడ్డి , అంజయ్య, మాధవరెడ్డి, నాయకులు దారసింగ్, జిల్లా అధి కారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఆదివాసి, గిరిజన యువత నాయకులుగా ఎదగాలి

**-రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పోటీ చేయాలి**

**-ఆదివాసి గిరిజన ఎస్సీ ఎస్టీ బీసీల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం**

**ఎల్బీనగర్ నీలగిరి వార్త :**

తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ అధ్యక్షులు బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో నిజామాబాద్ పట్టణంలో జరుగుతున్న ఉమ్మడి జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ శిక్షణ శిబి రానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజర య్యారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క , మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ , మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి , సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి,, జిల్లా అధ్యక్షులు యాదగిరి తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.

మధు యాష్కి మాట్లాడుతూ..

దేశం లో ఎవరి జనాభా ఎంతో లెక్క తీసి వారికి అంతే వాటా దక్కాలన్న రాహుల్ గాంధీ గారి ఆలోచనల మేరకు తెలంగాణ లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల గణన చేపట్టిందన్నారు. ఆదివాసీ యువ కులు నాయకులుగా ఎదగి.. రాజకీయ, ఆర్థిక రంగాల్లో రాణించాలన్నారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం గత 11 ఏళ్లుగా ఆదివాసి హక్కులను, రాజ్యాంగ విలు వలను ధ్వంసం చేస్తున్న విషయాలను తెలుసుకొని.. వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో ఆదివాసి బిడ్డలు సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ లుగా ఎన్నికవ్వాలని, జనరల్ స్థానాల్లోనూ పోటీ చేయాలని ఆకాంక్షించారు. బలహీన





వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. ఆదివాసి, గిరిజన బిడ్డలు అత్యధికంగా ఉన్న ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీకి అధిక సీట్లు వచ్చాయన్నారు. వారికి కాంగ్రెస్ పార్టీపై ఉన్న విశ్వాసాన్ని మరింత పెంచేలా వారి అభ్యున్నతికి పార్టీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఆదివాసి బిడ్డలు ఉన్నత చదువులు చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు.

# గాయత్రీ పరివార్ ఆధ్వర్యంలో జన్మదినోత్సవ సంస్కార్ నిరాడంబరంగా పుట్టినరోజు వేడుకలు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో అఖిల విశ్వ గాయత్రి పరివార్ శాంతికుంజ్ హరిద్వర్ వారి ఆధ్వర్యంలో వేములవాడ పట్టణం లో భవంతరావునగర్ లో మన గాయత్రీ పరివార్ కార్యకర్త అయినా శ్రీ కొక్కు గోపాల కృష్ణ –నీల గార్ల కూతురు కుమారి మాధవి యొక్క జన్మదినోత్సవ సంస్కారం కార్యక్రమం చేయనైనది. ఈ సంస్కారం సందర్భంగా దీపాయజ్ఞం నిర్వహించనైనది ఇట్టి వేడుకలో గాయత్రి మాత టెంపుల్ ఇన్చార్జి సనుగుల భాస్కర్ గాయత్రి మాత శిష్యులు మహిళలు తదితరులు పాల్గొని పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు

# జాతీయ ఓబీసీ మహాసభ గోడప్రతులను ఆవిష్కరించిన సీతక్క,షబ్బీర్ అలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:**



నీల నాగరాజు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వచ్చే నెల ఆగస్ట్ 7న గోవా రాష్ట్రంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభ గోడ ప్రతులను ఆవిష్కరించినరాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క మరియు ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ,మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ.దేశంలో మొదటిసారి మండల కమీషన్ సిఫార్సులైన ఓబీసీ లకు ఉద్యోగ రంగంలో 27 శాతం రిజర్వేషన్ల్ అమలు చేస్తున్నట్లు మాజీ ప్రధాని పీవీ సింగ్ ప్రకటించిన ఆగస్ట్ 7 రోజున గోవా రాష్ట్రంలో 10వ ఓబీసీ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సభకు 29 రాష్ట్రాల నుండి పది వేల ఓబీసీ ప్రతినిధులు హాజరువుతున్నారన్నారు.జిల్లా నుండి పెద్ద ఎత్తున బీసీ ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు,యువజన సంఘం అధ్యక్షుడు ఐరెని సందీప్,ప్రధాన కార్యదర్శి గోవర్ధన్,జిల్లా ఉపాధ్యక్షులు హాఫీజ్,మాజీ జెడ్పీటీసీ కొత్తపల్లి మల్లన్న, అబ్రబోయిన రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబ్జి ఆధ్వర్యంలో క్షయ పై అవగాహనా ర్యాలీ

**జి మాడుగుల /పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

టీబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా మంగళవారం జి మాడుగుల వారపు సంతలో డాక్టర్ బాబ్జి (గెమ్మెలి పిహెచ్సి) వారి ఆధ్వర్యంలో క్షయ పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల వయసు పైబడిన వాళ్ళు, మధు మేహం వ్యాధిగ్రస్తులు, ధూమపానం చేసేవాళ్ళు,మధ్యపానం చేసేవాళ్ళు, గతంలో టిబి రోగులు , టిబి రోగుల ఇంట్లో ఉన్న వాళ్ళకి ఈ కార్యక్రమం ధ్వారా అవగా హన కల్పించడం జరిగిందన్నారు. టిబి లక్షణాలు ఉన్నవాళ్ళు కఫం పరిక్ష చేయించు కోవాలని సూచించారు. లక్షణాలు లేనివాళ్ళు క్సరేయ్ తియించు కోవాలన్నారు. టీబీఎంబీఏ స్టాల్ ద్వార టిబి లక్షణాలు ఉన్నవారికి కఫం సేకరించి పాడేరు సీబీనాట్ కు పంపడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో టీ బి సూపర్వైజర్ రెహమాన్ ల్యాబ్ సూపర్వైజర్ నగేష్, ఫీల్డ్ కోఆర్డినేటర్ ధన్ రాజ్ ఎనమ్స్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామన్నపేట గ్రామం చేయూత దారుల పెన్షన్ల సమావేశం

**నీలగిరి వార్త: (జూలై 29) ఆర్మూర్ ప్రతినిధి**

ఆగస్టు 5 నాడు ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని ఎం ఆర్ గార్డెన్స్ లో జరుగు వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల సన్నాహక గర్జన సదస్సుకు హాజరై విజయవంతం చెయ్యాలని బీడీ కార్మికులకు, వృద్ధులకు విజ్ఞప్తి చెయ్యడం జరిగింది.ఈ సదస్సుకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరవుతారని తెలియచేయడం జరిగింది. ఈ సమావేశంలో ఏం ఆర్ పి స్ జిల్లా ఇంచార్జి కుడాల స్వామి మాదిగ, జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ ఏం ఆర్ పీస్ వేల్పూర్ మండల అధ్యక్షులు తెడ్డు శివరాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బక్కోళ్ల ప్రశాంత్ అధికార ప్రతినిధి సుమన్ మరియు బాలకిషన్ దార్ల సురేందర్ తెడ్డు భూమేశ్వర్ మరియు మహిళలు పాల్గొనడం జరిగింది.చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి గ్రామ కమిటీ కూడా వెయ్యడం జరిగింది



# "మునగాల మండలనూతన ప్రెస్ క్లబ్ కమిటీఎన్నిక"(2025)

"నూతనప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులుగా సంగెపు ఉపేందర్"

"ప్రెస్ క్లబ్ ప్రధానకార్యదర్శిగా లింగంపల్లి నాగబాబు,, లు ఏకగ్రీవ ఎన్నిక"

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: జులై 29



మునగాల: మునగాల మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియ గౌరవ అధ్యక్షులు అలుగుబెల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈకమిటీకి అధ్య క్షుడిగా సంగేపు ఉపేందర్ ను, ప్రధాన కార్యదర్శిగా లింగంపల్లి నాగబాబు,ను ఏక గ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్షుడు సంగేపు ఉపేందర్ మాట్లాడుతూ, నూతన ప్రెస్ క్లబ్(2025) కమిటీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని అన్నారు. గౌరవ సలహాదారులుగా కాంచాని కృష్ణమూర్తి, ప్రెస్ క్లబ్ మండల ఉపాధ్య క్షులుగా అనంతుల వెంకట రామ నరసయ్య (కృష్ణ), కోశాధికారిగా, సుంకరి సతీష్, సహాయ కార్యదర్శులుగా, పాతకోట్ల నాగరాజు, బంగారపు శ్రీనివాస్, టి సందీప్, తోకల సైదులు, ఎన్నుకున్నారు, కార్యవర్గ సభ్యులుగా,పాముల రాఘవేంద్రరావు, పసుపులేటి సందీప్, రాయల సతీష్, షేక్ నాగుల్ మీరా ఎం శ్రీను, ఎం రవి, లను ఎన్నుకున్నారు.

## కమ్మ సామాజికవర్గం పై. "నేతల అనుచిత వ్యాఖ్యలు. అభ్యంతరకరం" నియోజకవర్గ కమ్మ సంక్షేమసంఘం మాజీ ఉపాధ్యక్షుడు "డాక్టర్ వేమూరి సత్యనారాయణ

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: జూలై 29



మునగాల: ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి. చెందిన బిజేపి పార్టీ యంపీ. సీఎం రమేష్. తెలంగాణ రాష్ట్రానికి చెందిన. భారత రాష్ట్రసమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు. కమ్మ సామాజిక వర్గం పై అసభ్య.అనుచిత వ్యాఖ్యలు చేశారని,అలాగే వారిపై కొన్ని. రాజ కీయ విమర్శలు చేశారు అని,వాటిపై కేటీఆర్. స్పందిం చాలని మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన నియోజకవర్గ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం మాజీఉపాధ్యక్షుడు సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ. సీఎం రమేష్ మాట్లాడుతూ అందుకుసంబంధించిన,ఆదారాలు ఉన్నాయనితానే స్వయంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ, చెప్పారని.కానీ. రెండు రోజులు గడిచినా. కేటీఆర్. కమ్మ సామాజిక వర్గం పై. ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు అని ఖండించక పోగా.రమేష్ చేసిన రాజకీయ విమర్శలుఅయిన. బీఆర్ఎస్ పార్టీ . బిజేపి లో విలీనం వార్తలు ఖండించి.కమ్మ సామాజిక వర్గం పై చేసినవ్యాఖ్యలు ఖండించక పోవడం చూస్తే.వారు. కమ్మ సామాజిక వర్గం పై. ఉద్దేశపూర్వకంగా నే చేశారు అని భావించవలసి వస్తుందని.కేటీఆర్ ఈవ్యాఖ్యలు.చేయకపోతే. ఖండించాలని.లేకపోతే. బహిరంగంగా కమ్మ సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పాలని. లేని పక్షంలో.రాబోయే రోజుల్లో. రాజకీయంగా.బుద్ది చెపుతామని. రాజకీయాల్లో. ప్రజలుఇచ్చిన తీర్పును గౌరవించాలని.గెలుపు ఓటములు సహజమని గుర్తించాలని, అధికారం కోల్పోయిన తర్వాత.సహనం కోల్పోయి.దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని. కులాలను నిందించడం. ఓటరులను.దుర్భాషలాడటం. రైతులపట్ల. అమార్యాదగ మాట్లాడటం. దురదృష్ట కరమని. ఇటీవల.ఇతరత్రా కేసులలో విచారణ ఎదుర్కొంటు. మతి భ్రమించి. ఎవేవో మాట్లాడుతూ. ప్రజలలో పలచన అవుతున్నారని. తక్షణమే. కమ్మ సామాజిక వర్గం పై ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయకపోతే ఖండించాలని. లేకపోతే కమ్మ సామాజిక వర్గానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు.

## ఆగస్టు 1న జరిగే చేయూత పెన్షన్, దారుల జిల్లా సన్నాకసభను జయప్రదం చేయండి

ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ

మునగాల: ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: జూలై 29



మునగాల: మునగాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ మాట్లాడుతూ, ఆగస్టు ఒకటో తేదీన హుజూర్నగర్ కేంద్రంలో జరిగే చేయూతపెన్షన్ దారుల జిల్లాసన్నాక సభను విజయవంతం చేయాలని, పిలుపునిచ్చారు.ఈసభకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని కావున వితంతువులు ఒంటరి మహిళలు ఆసరా పెన్షన్ దారులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలకు 4000/బి రూపాయలు వికలాంగులకు 6000/బి రూపాయలు పూర్తిగా అంగవైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలు పెన్షన్, పెంచాలని ఆగస్టు 13న హైదరాబాదులో జరిగే వికలాంగుల ఆసరా పింఛన్ మహా గర్జన సభను జయప్రదం చేయుట కొరకే ఆగస్టు 1న హుజూర్నగర్ లో వికలాంగుల చేయూత ఆసరా పెన్షన్ మహాసభ జరుగుతుందని, వారు తెలిపారు. ఈ యొక్క సన్నాక సభను అత్యధిక జనాభా పాల్గొని విజయవంతం చేయాలని ఈసందర్భంగా కోరారు.

## బోనస్ పేరు చెప్పి బోగస్ మాటలు...

రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లిస్తామని చెప్పిందంతా బోగస్ అని తేలిపోయింది" "మాజీ జెడ్పిటిసి కోలా ఉపేందర్ రావు"

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: జులై 29



మునగాల: మునగాల మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యులు కోల ఉపేందర్ రావు, సోమవారం రాత్రి తాడ్వాయి గ్రామంలో రైతుల తో నిర్వహించిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. యాసంగి సీజన్లో ప్రభుత్వానికి విక్రయిం చిన ధాన్యానికి ఇప్పటి వరకు బోనస్ రాకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని ఆయన అన్నారు. దీంతో సన్నాలు సాగు చేసిన రైతుల ఆశలు అడియాశలు అయ్యాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మితే మద్దతు ధర రూ. 2320తో పాటు రూ. 500 బోనస్ ఇస్తామనడంతో ధాన్యాన్ని బయట అమ్మ కుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించారు. క్వింటాలు ధాన్యానికి 5కిలోల తరుగుపోతున్నా బోనస్ వస్తుందనే ఆశతో కొనుగోలు కేంద్రాల్లో అమ్మితే తీరా మద్దతు ధర రూ. 2320 మాత్ర మే చెల్లిస్తోంది. మద్దతు ధర డబ్బులే ఖాతాలో పడినట్లు మెసేజ్ రావడంతో రైతులు అయోమ యంలో పడ్డారు.అధికారులను అడిగితే సమాధానం దాట వేస్తున్నారని వాపోతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పేందుకు రైతులంతా ఏకం కావాలన్నారు.ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు మాతంగి వెంకన్న, బీసీ సంఘంనాయకులు కోల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## బస్సులో పోగొట్టుకున్న సెల్ఫోన్ను అందించిన ఆర్టీసీ కి చెందిన ప్రవేట్ బస్సు డ్రైవర్ కండక్టర్

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ ఆర్టీసీ డిపోకు చెందిన ప్రైవేట్ బస్ డ్రైవర్ ఎం. శ్రీను కండక్టర్ సాయిబాబా బస్సులో దొరికిన విలువైన మొబైల్ ఫోన్ ను బాధితురాలికి అప్పగించి నిజాయితీ చాటుకున్నారు. మల్లేపల్లి నుండి దేవరకొండ దేవర కొండ కి వస్తున్న బస్సులో చెందిన మహ బూబి తన మొబైల్ ని పోగొట్టు కున్నాడు. డ్రైవర్ ఎం. శ్రీను , గమనించి భద్రంగా డిపోలో బాధితురాలి బంధువు కి అప్పగించారు. ఈ సందర్భంగా బాధితుడు ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. నిజాయితీగా విధులు నిర్వహించిన సిబ్బందికి డిపో అధికారులు అభినందనలు తెలిపారు.

## భారత జవానులకు కృతజ్ఞతలు తెలియజేసిన ఆర్మీ జవాన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్

పహల్గాం గాయానికి ప్రతీకారం తీర్చుకున్న భారత జవాన్లు

ఆపరేషన్ మహదేవ్ పై హర్షం వ్యక్తం చేసిన ఆర్మీ జవాన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్

దేవరకొండ నీలగిరి వార్త




పహల్గాం దాడి సూత్రధారి అయినా ఉగ్ర ముష్కరుడు హసీం మూసా అలియాస్ సులేమాన్ అలియాస్ ఆసిఫ్ భద్రత దళాలు సోమవారం మట్టుబెట్టాయి. జమ్మూ కాశ్మీర్లో శ్రీనగర్ శివారులోని అటవీ ప్రాంతంలో ఆపరేషన్ మహాదేవ్ పేరిట జరిగిన భీకర ఎన్కౌంటర్లో సులేమాన్ తో పాటు మరో ఇద్దరు ఉగ్రవాదులను ఎలైట్ పారా కమాండో దళాలు కాల్చి పారేయడం పట్ల దేవరకొండ పట్టణానికి చెందిన ఇండియన్ ఆర్మీ జవాన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్ ఒక ప్రకటనలో భారత జవానులకు భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఆపరేషన్ సింధూరిలో ఇండియన్ ఆర్మీ అతన్ని చంపేశారు. చాలా గర్వంగా ఉంది. మన భారత సైన్యానికి నాయొక్క కృతజ్ఞతలు. మన ప్రధానమంత్రి మోడీ ,ఆర్మీ త్రివిధ దళాలకు, ప్లాన్ మీదే, అటాక్ మీదే, నాకు ఇన్ఫర్మేషన్ ఇయ్యండి అని చెప్పాడు.అందుకు మన ఇండియన్ ఆర్మీ చాలా ముందుకు సాగుతుంది. అని ఆయన తెలిపారు. అఖిల భారత యాదవ సంఘం స్టేట్ కన్వీనర్ జె శ్రీనివాస్ యాదవ్ .

## క్రీడాకారులకు ప్రోత్సహాన్ని అందిస్తున్న మాజీ కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి

-క్రీడాకారులకు గ్రౌండ్లో విద్యుత్తు సౌకర్యం -క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్ బహూకరణ

దేవరకొండ నీలగిరి వార్త

విద్యార్థులు క్రీడా రంగాలలో నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని మండల జిల్లా రాష్ట్ర జాతీయ నేషనల్ స్థాయిలో రాణించి దేవరకొండకు పేరు ప్రఖ్యాతులను తీసుకురావాలని ఉద్దేశంతో క్రీడాకారులకు అన్ని రకాలుగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని దేవరకొండ పట్టణానికి చెందిన 20వ వార్డు మాజీ కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని జూనియర్ కళాశాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రతిరోజు కళాశాల , పాఠశాల విద్యార్థులకు కబడ్డీ తో పాటు ఇతర క్రీడలపై పి ఈ టి చరణ్ శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటికే పూజ , స్టాలిన్ లతో పాటు మరో విద్యార్థులు నేషనల్ లో సెలెక్ట్ కావడం జరిగిందని తెలిపారు. రాత్రి సమయంలో క్రీడాకారులకు లైట్లు లేకపోవడం తో మాజీ కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరిని పి ఈ టి చరణ్ అడగడంతో వెంటనే స్పందించిన ఆమె గ్రౌండ్లో లైట్స్ సౌకర్యం క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్సును మంగళవారం ఏర్పాటు చేసి అందించడం జరిగింది. ఈ సందర్భంగా పిఈటి లు చరణ్, రజిత లు ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో నాగసింహ, కరాటే శీను ,తదితరులు పాల్గొన్నారు.



## శిధిలా వ్యవస్థకు చేరిన కలకోవ ప్రాథమిక పాఠశాల భవనం

పాత భవనాన్ని కూల్చివేయాలని జిల్లా కలెక్టర్ కు మండల అధికారులకు వినతిపత్రం అందజేసిన అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పనస రవీణవిజయ్

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు)

నీలగిరివార్త: జులై 29



మునగాల: మండల పరిధిలోని కలకోవ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రస్తుతం ఉన్నటువంటి పాత భవనం శిధిలాయస్థకు చేరినందున సోమవారం జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో స్కూల్ డిస్మెంటల్ కు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పనస రవీణ, దరఖాస్తు ఇవ్వడం జరిగింది,వారు తెలిపారు.అలాగే సంబంధించినటువంటి మండల ఎంపీడీవో, రమేష్ దీన్ దయాల్ కు దరఖాస్తు ఇవ్వడం జరిగినది ప్రైమరీ స్కూల్లో ఉన్నటువంటి పాత భవనాన్ని డిస్మెంటల్ చేయడం ద్వారా స్కూల్లో ఉన్నటువంటి విద్యార్థులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదు అలాగే స్కూలు యొక్క ప్లేగ్రౌండ్ విద్యార్థులకు ఆడుకోవడానికి విశాలంగా ఉంటుందని భావిస్తూ జిల్లా కలెక్టర్ కి మరియు మండల అధికారులకు వినతి పత్రాలు అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పనస రవీనా విజయ్ ఓ ప్రకటనలో తెలిపారు.

## "నేడు మండల కేంద్రంలో రైతువేదికలో నూతన రేషన్ కార్డుల పంపిణీ" తహసిల్దార్ రామకృష్ణారెడ్డి"

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: జులై 29



మునగాల: మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తహసిల్దార్ రామకృష్ణారెడ్డి, మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు, మండలంలో 717 రేషన్ కార్డులు మంజూరైనట్లు వారు తెలిపారు.ఆయా గ్రామాలలో రేషన్ డీలర్లతో నూతన రేషన్ కార్డులు తీసుకోవాలని సూచించారు. గ్రామాల వారిగా మంజూరైన రేషన్ కార్డుల వివరాలు నేలమర్రి 34, తాడువాయి 37, వెంకట్రాంపురం 10, మాధవరం 41, రేపాల 28, సీతానగరం 16, జగన్నాధపురం 38,విజయ రాఘవపురం 15, నరసింహులగూడెం 53, కలకోవ 37, మునగాల 81,నారాయణ గూడెం 63, గణపవరం 52, కొక్కిరేణి 10, తిమ్మారెడ్డి గూడెం 11, బరాఖాతీగూడెం 90, ఆకు పాముల 33, కోదండరామపురం 13, నరసింహాపురం 22, ముకుందాపురం 33, మంజూరైనట్లు మండల తహసిల్దార్ రామకృష్ణారెడ్డి తెలిపారు.

## మారకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్

దేవరకొండ నీలగిరి వార్త



మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తు జీవితాలను ముగిపాలు చేసుకోవద్దని కొండ మల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్ అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి లోని క్రాంతి జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వీటిపట్ల దూరంగా ఉండాలని తద్వారా విలువైన సమయాన్ని వృధా చేయరాదని చదువుపై దృష్టి సారించి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని జయించి ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని తెలిపారు. తల్లిదండ్రుల సైతం విద్యార్థుల యొక్క మానసిక స్థితిగతులను గమనించి ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని తెలిపారు.మత్తు పదార్థాలు మనుషులపై తీవ్ర ప్రభావం చూపుతాయని, వాటికి బానిసలు కాకుండా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు గురికావద్దని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఉన్నత భవిష్యత్తు కోసం అహర్నిషలు శ్రమిస్తూ కళాశాలలకు పంపిస్తున్నారు , వారి కలలను సాకారం చేయాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందన్నారు. తెలిసీ తెలియని వయస్సులో ప్రేమలో పడి కన్న తల్లిదండ్రులను మోసం చేయరాదని గుర్తు చేశారు. మాదక ద్రవ్యాలు విక్రయించేవారు చిన్నపిల్లలను టార్గెట్ చేస్తారని అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అపరిచిత వ్యక్తులతో మాట్లాడవద్దని, చాక్లెట్లు, స్టిక్కర్ల రూపంలో మత్తు పదార్థాలు ఉండవచ్చని, జాగ్రత్తగా ఉండాల ని సూచించారు. ద్విచక్ర వాహనాలపై లిఫ్ట్ ఇస్తామంటే వెళ్లకూడదని తెలిపారు.సమావేశంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుండిగళ్ళ అశోక్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుంటోజు ఆంజనేయులు, ఏవో యర్రమాద గోవర్ధన్రెడ్డి, పోలీసు సిబ్బంది ప్రవీణ్, సంతోష్ రెడ్డి, శేఖర్, రమేష్, కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య రాజకీయ రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలి

## జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు

నీలగిరి వార్త, సూర్యాపేట:-



ఆగస్టు మూడవ తేదీన హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే ఆర్యవైశ్య రాజకీయ రణభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నందు జరిగిన వైశ్య రాజకీయ రణభేరి గోడ పత్రికను ఆర్యవైశ్య నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయ చైతన్యం కలిగి ఉండాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పోటీ చేయాలని పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీల తరపున ఆర్యవైశ్యులు పోటీల్లో నిలబడాలని ఏ పార్టీ టికెట్ ఇవ్వకున్నా స్వతంత్ర్య అభ్యర్థిగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్యవైశ్యులకు జనాభా ప్రాతిపదికన రాబోయే స్థానిక సంస్థలు, ఎమ్మెల్యే ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు కూడా టికెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్యవైశ్యులను అన్ని రాజకీయ పార్టీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆర్యవైశ్యులు సంఘటితంగా వుండి హక్కుల సాధన కోసం కలిసిమెలిసి పని చేయాలని అన్నారు. మేమెంతో మాకంత అనే నినాదంతో ఆగస్టు మూడవ తేదీన వైశ్య వికాస వేదిక అధ్యక్షులు కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సూర్యాపేట నుంచి పెద్ద సంఖ్యలో కార్లు బస్సులలో బయలుదేరి రావాలని ఆయన పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లాలోని అన్ని మండలాల నుంచి కూడా ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి పాల్గొనాలని అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్య సంఘం మాజీ అధ్యక్షులు కర్నాటి కిషన్, పొలిటికల్ జేఏసీ చైర్మన్ కక్కిరేణి శ్రీనివాస్, క్రమశిక్షణ సంఘం చైర్మన్ బండారు రాజా, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, నాయకులు కక్కిరేణి చంద్ర మోహన్, తప్పి గాంధీ , కలకోట లక్ష్మయ్య, గుండా శ్రీధర్ , మంచాల రంగయ్య, రాచకొండ శ్రీనివాస్, మిర్యాల సుధాకర్, గుండా లక్ష్మయ్య, మిట్టపల్లి రమేష్, నోముల వెంకటేశ్వర్లు, యామా సంతోష్, మిట్టపల్లి రమేష్, శ్రీరంగం రాము, తేరటపల్లి సతీష్, బచ్చు పురుషోత్తం, కొండ్లె కృష్ణయ్య, అక్కినపల్లి సత్యనారాయణ, బెలిదెఅశోక్, సోమ ప్రవీణ్ కుమార్, మహంకాళి సోమయ్య, చల్లా సత్యనారాయణ, కందిబండ సూరయ్య, తాటికొండ రంగారావు,వాసా నాగేశ్వరరావు, కర్ణాటి శ్రీనివాస్, బొగ్గారపు అశోక్, చీదెళ్ల శ్రీనివాస్ , గుండా సైదులు,గుండా జానకి రాములు, చల్లా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ రోగులకు ఉచిత ఫుడ్ బాస్కెట్స్ పంపిణీ

**నాంపల్లి నీలగిరి వార్త జులై,29:**

నల్లగొండ జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆదేశాల మేరకు నాంపల్లి పీహెచ్సీ సిబ్బంది ఆధ్వర్యంలో మండలంలోని టీబీ రోగులందరికి ఉచితంగా ఫుడ్ బాస్కెట్స్ పంపిణి చేసారు.ఫుడ్ బాస్కెట్స్ కి హాస్పిటల్ సిబ్బంది ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫుట్ బాస్కెట్స్ ప్రతినెల నుండి ఆరు నెలల వరకు వారికి అందజేయనున్నట్లు తెలిపారు. ఆహార పోషకాలు అందించారు. అలాగే టీబీ నిర్మూలనార్ధం అందిస్తున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో మండల వైద్యాధికారులు డాక్టర్ భవాని సాగర్ తరుణ్, పీహెచ్సీ సిబ్బంది ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఏకానతం, సూపర్వైజర్ అంజలి, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్, ఓస్, ఎమ్మెల్ హెచ్ పి లు, ఏఎన్ఎమ్ లు, హెల్త్ అసిస్టెంట్స్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# హరిహర వీరమల్లు సినిమాను ఆదరించాలి
## బుధవారం రోజు 4 ఆటలు ఉచిత టికెట్ల పంపిణీ
## బీజేపీ పట్టణ కార్యదర్శి బచ్చు వంశి కృష్ణ

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో జులై 30 బుధవారం రోజున శివరామకృష్ణ సినీ టాకీస్ లో బీజేపీ ఆధ్వర్యంలో ఉచితంగా ప్రదర్శించనున్న హరిహర వీర మల్లు సినిమా టికెట్లను ఆర్గనైజింగ్ స్పాన్సర్ బీజేపీ పట్టణ కార్యదర్శి బచ్చు వంశి కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం పలువురికి పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సినిమాలు దేశ చరిత్ర కారుల, హిందూ సనాతన ధర్మాన్ని చాటి చెబుతాయన్నారు హరిహర వీర మల్లు సినిమాను ఆదర్శంగా తీసుకొని దేశం కోసం పాటు పడాలని భావి తరాలకు ప్రపంచ దేశాలకు చరిత్ర కారుల దేశ భక్తిని చాటి చెప్పాలన్నారు ప్రతీ ఒక్కరూ సినిమా వీక్షించాలని కోరారు నాలుగు ప్రదర్శనలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రేగుల శ్రీకాంత్ మారం ప్రవీణ్ కుమార్ లక్ష్మి రాజం తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ లో నాగుల పంచమి సందర్బంగా ఆలయాల్లో భక్తుల రద్దీ
## పుట్టలో పాలు పోసి మొక్కలు చెల్లించిన భక్తులు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో నాగుల పంచమి పర్వదినం పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో పలు ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పట్టణంలోని భీమేశ్వర ఆలయం సాయిబాబా ఆలయం నాగులమ్మ గుడి వంటి ప్రముఖ దేవాలయాల్లో భక్తుల రద్దీ పెరిగింది ప్రతీ ఏడాది శ్రావణ మాసంలోని శుక్ల పక్ష పంచమి నాడు జరుపుకునే ఈ పర్వదినానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది నాగ దేవతను ఆరాధిస్తూ పుట్టల వద్ద పాలు పోసి చల్లగా చూడు తల్లి అంటూ భక్తులు వేడుకుంటారు. మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి కుటుంబ సమేతంగా ఆలయాలకి హాజరయ్యారు. పుట్టల వద్ద పాలు పోసి పూజలు చేశారు ఈ సందర్భంగా ఆలయాల వద్ద పూజారులు ప్రత్యేక హెూమాలు అభిషేకాలు నిర్వహించారు భక్తులు తమ ఇంట్లోనూ నాగదేవతకు పూజలు చేసి పత్రులు పాలు పెరుగు తేనెతో పుట్టలు అలంకరించారు నాగదేవత పూజ ద్వారా వంశవృద్ధి ఆరోగ్యం శాంతి చేకూరుతుందని భక్తులు తెలిపారు అలాగే దేవాలయాల పరిసరాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించారు పట్టణం తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు నాగులచవితి ఘనంగా నిర్వహించుకొన్నారు



# టిపీసీసీ సమావేశంలో పాల్గొన్న గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:**

గాంధీ భవన్ లో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంకు ఇంచార్జి మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. ఈ సమావేశం లో కామారెడ్డి కి చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ నెలాఖరులో రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు నిర్వహించనున్న పాదయాత్ర, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల విషయం చర్చించడం జరిగింది. రాబోయే జడ్పిటిసి, ఎంపీటిసి, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ పటిష్టత, గెలుపు విషయాల గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు, ఆది శ్రీనివాస్, మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్ రావు, బల్మూరి వెంకట్, టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పరకాల పట్టణం అభివృద్ధి చెందాలి
## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**పరకాల నీలగిరి వార్త**

హనుమకొండ పరకాల పట్టణం దినదినం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం పరకాల పుర పాలక సంఘం కార్యాలయ ఆవరణలో 15వ ఆర్థిక సంఘం, టైడ్ గ్రాంట్స్ ద్వారా రూ. 47.74 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన జెసిబి యంత్రం, అదేవిధంగా రూ. 87.55 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన ఆరు స్వచ్ఛ ఆటో లను హనుమ కొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధి కారులు, స్థానికుల సమక్షంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రారంభిం చారు. పారిశుద్ధ్య సిబ్బందికి ఎమ్మెల్యే, కలెక్టర్ల చేతుల మీదుగా దుస్తుల పంపిణీ చేశారు.వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం కార్యాలయ ఆవరణ లో ఎమ్మెల్యే, కలెక్టర్ మొక్కలు నాటారు. వంద రోజుల కార్యాచరణ ప్రణా ళికలో భాగంగా మెప్మా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్ ను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాల స్టాల్స్ ను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇందిరమ్మ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అనేక ప్రాధాన్య కార్యక్రమాలతోపాటు పరిశు భ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు ప్రాధాన్యత నిస్తుందన్నారు. గ్రామాలు, పట్టణ ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యతని ఇస్తుందని, ప్రజా ప్రతినిధుల బాధ్యత కూడా అని పేర్కొన్నారు. పరకాల పట్టణంలోని పలు డివిజన్లను పరిశీలించి నప్పుడు 34 వేలకు పైగా జనాభా ఉన్నారని, పరకాల పట్టణం దినదినం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. పరకాలకు చరిత్ర ఉందని అన్నారు. రజాకార్ల ఉద్యమంలో, స్వాతంత్ర్య ఉద్యమంలో ఇక్కడి నుండి పాల్గొన్న వారు ఉన్నారని గుర్తుకు చేశారు. ఇక్కడ ఉద్యమకారులు రజాకారుల చేతుల్లో ఊచ కోత కోయబడ్డారని అన్నారు. దానికి గుర్తుగా రకాల పట్టణంలో అమరధామం నిర్మించారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరకాల పురపాలక సంఘానికి ఒక్కో స్వచ్ఛ ఆటోను 15 లక్షల వ్యయంతో కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రజలు తడి పొడి చెత్తగా వేరు చేయాలని సూచిం చారు. ప్రతి గ్రామం, మున్సి పాలిటీలో చెత్త, వ్యర్థాల నిర్వహణ సమస్యగా మారిం దన్నారు. 100 రోజుల కార్యాచరణ



ప్రణాళిక లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు తడి పొడి చెత్త నిర్వహణకు సంబంధించి శిక్షణ కార్య క్రమాలు నిర్వహిస్తామన్నారు. కాలనీల్లో కంపోస్టు యూనిట్ ను ఏర్పాటు చేయా లన్నారు. మహిళలకు మరిన్ని శిక్షణ కార్య క్రమాలు నిర్వహించాలన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి నైపుణ్యాలను పెంపొందించే విధంగా కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళలకు అందిస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరకాలకు ఇందిరమ్మ ఇండ్లు పెద్ద ఎత్తున మంజూరు చేయడం జరిగిందని, వాటి పురోగతి తక్కువగా ఉందన్నారు. ఇంకా ఇండ్ల నిర్మాణ పనులు మొదలుపెట్టనివి వంద వరకు ఉన్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణాలు ప్రారంభించుకొని వారికి మెప్మా ద్వారా బ్యాంకు లింకేజీ రుణాలను ఇప్పిస్తా మన్నారు. వారం రోజుల్లో ఇండ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టాలని, నిర్మాణ పనులు మొదలుపెట్టిన లబ్ధి దారులు త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసు కోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ వెంకట రెడ్డి, పరకాల పురపాలక సంఘం కమిషనర్ సుష్మ, ఆర్డిఓ డాక్టర్ కే నారాయణ, తహ సిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో ఆంజ నేయులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదిత రులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రతి మహిళను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుంది
## -రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి:**

**నీలగిరి వార్త: సుందర్:**

రాష్ట్రంలోని ప్రతి మహిళను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా శిశుసంక్షేమ శాఖ మరియు జిల్లా ఇంచార్జిమంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామంలోని శ్రీ వనదుర్గ పెద్దమ్మతల్లి కళ్యాణ మండపంలో దోమకొండ, బీబీపేట్ మండలాల్లోని లబ్ధిదారులకు నూతన ఆహార భద్రత కార్డుల పంపిణీ మరియు అదనపు సభ్యుల చేర్పు లేఖలను రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా శిశుసంక్షేమ శాఖ మరియు జిల్లా ఇంచార్జిమంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మరియు ప్రభుత్వ సలహాదారు ( ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, మైనారిటీ సంక్షేమం) షబ్బీర్ అలీ లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా దోమకొండ మండలం లోని 352 మంది లబ్ధిదారులకు, బీబీపేట్ మండలంలోని 555 మంది లబ్ధిదారులకు నూతన ఆహార భద్రత కార్డుల పంపిణీ మరియు అదనపు సభ్యుల చేర్పు లేఖల పంపిణీ చేశారు. జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ 2004 నుండి 2014 వరకు పేద వారికి ప్రభుత్వం రేషన్ కార్డులను అందించిందని, తిరిగి ఈ రోజు పంపిణీ చేసుకోవడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డు ద్వారా ఇంట్లో ప్రతి ఒక్కరికి 6 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, దీని ద్వారా ఒక్క బియ్యం కొరకు పెట్టే ఖర్చు ఎంత తగ్గుతుందో ఒక సారి ఆలోచించుకోవాలని అన్నారు. పేదల కడుపు నింపడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని. మూడు నెలలకు సరిపడా సరుకులు ముందస్తు గానే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, వడ్డీలేని రుణాలు అన్ని కేవలం మహిళల పేరిట మాత్రమే ఇవ్వడం జరుగుతుందని. మహిళలు సంతోషంగా ఉంటేనే సమాజం, కుటుంబం బాగుంటుందని భావించి ప్రభుత్వం ఏర్పడ్డ మొదటగా చేతిలో చిల్లీ గవ్వ లేక పోయిన చదువుకోడానికి, పనులకు వెళ్లే అడ కూతుళ్ళకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామనీ, దేశంలో ఎక్కడ లేని విధంగా పెద్దింటి బిడ్డల కోసం 500 లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ప్రస్తుతం మహిళా సంఘ సభ్యులకు వడ్డీ భారం పడకుండా 26 వేల కోట్ల రూపాయలు ఇస్తున్నామని, కోటి రూపాయలు స్త్రీ నిధి అందిస్తున్నామని, ఈ డబ్బులను వృధా చేసుకోరాదని అన్నారు. మహిళా సంఘంలో ఎవరైన ఆపతిలో ఉంటే వారికి ఆ సమయంలో వడ్డీ లేని రుణాలు ఇవ్వడంతో పాటు , ప్రదవశాత్తు మహిళ చనిపోయే వారికి 10 లక్షల ప్రమాద బీమా ఇవ్వడం జరుగుతుందని, ఇప్పటి వరకూ చనిపోయిన వారికి 40 కోట్ల రూపాయలను, ప్రతిఒక్కరికి 10 లక్షల చొప్పున ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. మహిళా సంఘంలో రుణం తీసుకున్న తర్వాత అనుకొని కారణాలతో మహిళా చనిపోతే ఆ రుణభారం వారి కుటుంబాలపై పడకుండా 2 లక్షల రూపాయలు ప్రభుత్వం మాఫీ చేస్తుందని, అదేవిధంగా 60 ఏండ్లు దాటిన మహిళకు, 15 సంవత్సరాలు దాటిని బాలికలకు మహిళా సంఘంలో సభ్యులుగా ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని తెలిపారు. ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని. ఇళ్లు కట్టుకునే ఆర్థిక స్థోమత లేని వారికి మహిళా సంఘాల ద్వారా రుణం కూడా ఇప్పిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాల మహిళలకు ప్రతి నెల అద్దె



బస్సుల రాబడిని అందించడం జరిగిందని అంతేకాకుండా కుట్టు మిషన్ పై ఆధారపడిన వారికి స్కూల్ యూనిఫామ్ పని అప్పగించడం, పెట్రోల్ బ్యాంకులు ఇప్పించడం జరుగుతుందని, ప్రభుత్వం ఏదైనా పేదలకు రేషన్ కార్డు ద్వారా బియ్యం పంపిణీ చేయడం ఆగకూడదని గతంలోనే చట్టం తీసుకురావడం జరిగిం దని తెలిపారు. తల్లి దండ్రుల లేని పిల్లకు మిషన్ వాత్సాల కార్యక్రమం కింద నెలకు సబ్సిడీ అందిస్తున్నామని, ఆరోగ్య శ్రీ అవకాశం కూడా కల్పించడం జరుగు తుందని అన్నారు. షబ్బీర్ అలీ లబ్ధి దారులను ఉద్దేశించి మాట్లాడుతూ దాదాపు 13 సంవత్సరాల తరువాత నూతన రేషన్ కార్డులు దాదాపు 4 వేల పైన పంపిణీ చేయడం జరిగిందని, కొత్తగా పిల్లల పేర్లు రేషన్ కార్డులలో జమ చేయడం జరిగిందని, ఇది నిరంతర ప్రక్రియ అని, ఎప్పటికప్పుడు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు, ఇది ఇందిరమ్మ రాజ్యమని అందరి సంక్షేమం కొరకు పని చేస్తుందని అన్నారు. లబ్దిదారులందరికీ సన్న బియ్యం అందిస్తున్నామని, భారత దేశంలో ఏ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ లేదని ఒక్క తెలంగాణ లోనే సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు, ప్రభుత్వం ఏర్పడ్డ కొంత కాలంలోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని, మహిళలు కోటీశ్వరులను చేయాలని పెట్రోల్ పంపులు, ఉచిత రవాణా సదుపాయం కల్పించామని, 5 లక్షలు ఇంటి నిర్మాణం కొరకు ఇస్తున్నామని, ఇళ్ల మంజూరులో చిన్న చిన్న సమస్యలతో కొందరు లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారని వారి పట్ల సానుకూలంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. మండలం ఆర్థికంగా వెనుకబడి ఉందని 85 శాతం మహిళలు బీడీ కార్మికులకు ఉన్నారని, వారి అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, ప్రతి ఒక్కరికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చివరిగా అనాథ పిల్లలకు ఆరోగ్య శ్రీ కార్డులను, నూతన లబ్ధిదారులకు రేషన్ కార్డులను, బ్యాంకు లింకేజి 45 సంఘాలకు 5 కోట్లు, స్త్రీనిధి ఒక కోటి రూపాయల చెక్కులను పంపిణీ చేసి వనమహెూత్సవం కార్యక్రమలో భాగంగా మంతులు, కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, మార్కెట్ కమిటీ చైర్మన్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ చైర్మన్, డిఆర్డిఓ, జిల్లా సంక్షేమ అధికారి, ఇతర అధికారులు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం తనే అభివృద్ధి

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుందని కూటమి నాయకులు కార్యకర్తలు ముంచంగిపుట్ మండలం జర్జుల పంచాయతీ బలడ పీ ఆర్ బి టి రోడ్డు నుండి సిర్గంపుట్ గ్రామం వరకు సుమార1.05 కిలోమీటర్ బిటి రోడ్డు దాని అంచనా విలువ కోటి రూపాయలు శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గడ్డంగి రామ్మూర్తి గారు, మండల ఉపకార్యదర్శి బోగాదైత్ రామారావుగారు, పీసా ఉపాధ్యక్షులు కోడా తిలక్ గారు పంచాయతీ ఉప సర్పంచ్ కోడా సాధురావు పంచాయతీ సెక్రెటరీ గారు ఇంజనీరింగ్ అసిస్టెంట్ గారు పంచాయతీ గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# కూటమి ప్రభుత్వం తనే అభివృద్ధి

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుందని కూటమి నాయకులు కార్యకర్తలు ముంచంగిపుట్ మండలం జర్జుల పంచాయతీ బలడ పీ ఆర్ బి టి రోడ్డు నుండి సిర్గంపుట్ గ్రామం వరకు సుమార1.05 కిలోమీటర్ బిటి రోడ్డు దాని అంచనా విలువ కోటి రూపాయలు శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గడ్డంగి రామ్మూర్తి గారు, మండల ఉపకార్యదర్శి బోగాదైత్ రామారావుగారు, పీసా ఉపాధ్యక్షులు కోడా తిలక్ గారు పంచాయతీ ఉప సర్పంచ్ కోడా సాధురావు పంచాయతీ సెక్రెటరీ గారు ఇంజనీరింగ్ అసిస్టెంట్ గారు పంచాయతీ గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# మేయర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్లు, అధికారులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణికు కమిషనర్ చాహత్ బాజ్ పాయి, బల్దియాలోని వివిధ డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, ఉన్నత అధికారులు అధికారులు, సిబ్బంది సోమవారం ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్స్ లో పూల మొక్కలు పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి కార్పొరేటర్లు అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో బల్దియా పరిధిలోని కార్పొరేటర్లు, బల్దియా ఉన్నతాధికారులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఊకల్ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని ఊకల్ గ్రామం శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి నాగుల పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకం తమలపాకులతో అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సముద్రాల సుదర్శన్ ఆచార్య వర్యులు మాట్లాడుతూ శ్రావణ మాసం మంగళవారం నాగుల పంచమి పర్వదినం కలిసి రావడం మహాద్భుత యోగ కారణంగా భావిస్తూ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అత్యంత ప్రీతి కరమైన పర్వదినం అని ముఖ్యంగా సంతాన యోగం, కాలసర్ప దోష నివారణ, ఋణ బాధా నివారణ, ఇత్యాదుల ఈతి బాధల నివారణ నాగుల పంచమి నాడు రైతుల ద్వారా తెలియక సర్పాలపై పాదం పడ్డా లేక నాగలి తో బాధింప బడినా అట్టి దోషం సంపూర్ణంగా నివారణ జరిగే విధంగా నాగుల పంచమి నాడు పుట్టలో పాలు పోయడం ఆవశ్యకం అని అన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన మండల పార్టీ సిద్ధంగా ఉండాలి.

## డాక్టర్ వన్నాల వెంకటరమణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నెక్కొండ మండలంలో భారతీయ జనతా పార్టీ కార్యాశాలలి, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అనూష అశోక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు : డాక్టర్ వన్నాల వెంకటరమణ అనంతరం డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన, భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉండాలని ఎన్నికల్లో బూత్ స్థాయి నుండి మండల అధ్యక్షుల వరకు ప్రతి ఒక్కరు కష్టపడాలని. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు చేసే అద్భుతమైన పాలనా, అమృత కల సేవ, సూపరిపాలన, పేదలకు సంక్షేమ పథకాలు, ప్రతి గ్రామపంచాయతీలో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిచే విధంగా. నరేంద్ర మోడీ పథకాలు ఉన్నాయని. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్త మీద ఉందని. ఆయన అన్నారు. ప్రతి కార్యకర్త స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఒక సైనికుడిలా పనిచేయాలని సూచించడం జరిగింది . నెక్కొండ మండలంలో ప్రతి బూత్ స్థాయి నుంచి కార్యకర్తలు కష్టపడాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ప్రభారీ కుడికాల శ్రీధర్,మండల ఉపాధ్యక్షులు దామచర్ల రామారావు, సుధానపు సారయ్య, ప్రధాన కార్యదర్శి, రాంపల్లి రాజగోపాల్, కార్యదర్శులు సూత్రపు శీను, మల్లం మల్లేష్ , సీనియర్ నాయకులు. శ్రీరంగం శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు ,సింగారపు సురేష్, సురేతాలూరి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ పింగిలి మోహన్ రెడ్డి, లౌడియా శ్రీనివాస్, భరతం రాజు, ఉల్లెంగుల రాజు, కందుకూరి వెంకన్న, బొమ్మనపల్లి జయప్రకాష్, తౌడుశెట్టి శ్రీనివాస్ ,గుగులోతు వెంకన్న, అనిల్, యువ నాయకులు కుడికాల సుధీర్, తేజావత్ వంశీ ,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు,




# కార్పొరేటర్ కుటుంబాన్ని పరామర్శించిన మేయర్

## కార్పొరేటర్ అత్తమ్మ చిత్రపటానికి నివాళి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బల్దియా కు చెందిన 9 వ డివిజన్ కార్పొరేటర్ చీకటి శారద అత్తమ్మ చీకటి కొమురమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందడం తో మంగళవారం హన్మకొండ లోని కార్పొరేటర్ ఇంటికి వెళ్లిన నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మృతురాలి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్ కుటుంబ సభ్యులు చీకటి ఆనంద్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# బోగస్ వాహన రిజిస్ట్రేషన్, ఇన్సురెన్స్ సర్టిఫికేట్ల తయారీ ముఠా అరెస్టు






వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిస్తూ బోగస్ వాహన రిజిస్ట్రేషన్, ఇన్సురెన్స్ సర్టిఫికేట్లను తయారీ చేసున్న రెండు ముఠాలకు సంబంధించి 15 మందిని కేటు గాళ్ళను టాస్క్ ఫోర్స్, హన్మకొండ, మీల్స్ కాలనీ, కెయూసి పోలీసులు ఆర్.టి.ఏ అధికారులతో సంయుక్తంగా కలిసి అరెస్టు చేయగా మరో ఐదుగురు నింది తులు ప్రస్తుతం పరారీలో వున్నారు. పట్టుబడిన నిందితుల నుండి పోలీసులు 6 డెస్క్ టాప్ కంప్యూటర్లు, 2 ల్యాప్ టాప్లు, 2 థర్మల్ ప్రింటర్స్, 17 సెల్ ఫోన్ల తో పాటు కంప్యూటర్ చిప్ తో కూడిన పివిసి కార్డులు, కార్డు ప్రింటింగ్ కు అవసరమైన సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1. యం.డి ఆసిఫ్ ఖురేషి (46), హన్మకొండ, 2. వడ్లకొండ శ్రీనివాస్(46) హన్మకొండ, 3. యం.డి నవాబ్ (60), లెబర్ కాలనీ, వరంగల్, 4. యం.డి సాబీర్ (44), ఎల్.బి నగర్, 5. మణికంటి ప్రభాకర్ రెడ్డి(50), నయీంనగర్, హన్మకొండ, 6. గుగ్గిళ్ళ చెర్రిబాబు (50), కాపువాడ, హన్మకొండ, 7. కెషోజు రాజ్కుమార్ అలియాస్ డి.ఎల్ రాజు (49), గుడిబండల్, హన్మకొండ, 8. యం.డి ఆసిఫ్ (29), కరుణాపురం, ధర్మసాగర్, 9. అంకం శ్రీనివాస్ (50), ధర్మసాగర్, 10. గొనెల రమేష్ అలియాస్ వాగ్దేవి రమేష్ (41), సుధానగర్, హన్మకొండ, 11. ఎన్. శశివర్ధన్(31), ఫోర్టు వరంగల్, వరంగల్, 12. నరిశెట్టి రాజేష్ (37), కరీమాబాద్, వరంగల్, 13.తండ దిలిప్ కుమార్ (29), శాయంపేట హవేలి, గీసుగొండ, 14. ముజ్జిగ ఓంప్రకాశ్ (31), నక్కలపెల్లి, వరంగల్, 15. ముషిపట్ల అక్షయ్ కుమార్ (29), ఫాతిమానగర్, కాజీపేటకు చెందిన వారిగా గుర్తించడం జరిగింది. ప్రస్తుతం పరారీలో వున్న నిందితులు లక్ష్మమ్మ, సతీష్, వేల్పుల ప్రశాంత్, దేవులపల్లి శ్రావణ్, మామిడి రాజు ఏ భూపాలపల్లి రాజు వున్నారు. పట్టుబడిన నిందితుల్లో అధికశాతం ఆర్.టి.ఓ బ్రోకర్లు వాహన కన్స ల్టెన్సీ యజమానులు వున్నారు.ఈ అరెస్టు కు సంబంధించి సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా వివరాలను వెల్లడిస్తూ. ఈ రెండు కేసులకు సంబంధించి హన్మకొండ పోలీసులు అరెస్టు చేసిన ఇద్దరు ప్రధాన నిందితులైన ఎమ్.డి. ఆసిఫ్ ఖురేషి, వడ్లకొండ శ్రీనివాస్ లు ఆర్.టి.ఏ ఏజెంట్లుగా చెలామణి అవు తున్నారు. ఫైనాన్స్ ద్వారా వాహనాలు కొనుగోలు చేసిన వాటి వాయిదాలు తిరిగి చెల్లించని పక్షంలో ఫైనాన్స్ సంస్థలు స్వాదీనం చేసుకున్న వాహనాలను సదరు వాహన ఫైనాన్స్ సంస్థలు తిరిగి విక్రయించే సమయంలో తప్పనిసరిగా ప్రేష్ రిజిస్ట్రేషన్ కార్డు కొసం ఆర్.టి.ఓ కార్యాల యానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకో వాల్సి వుంటుంది. కాని వాహన ఫైనాన్స్ సంస్థలు అలా చేయకుండా స్వాధీనం చేసుకున్న వాహనాలను నేరుగా స్థానికంగా వున్న వాహన కన్సల్టెన్సీ వ్యాపారస్తులకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లతో పాటు ఓరిజినల్ వాహన రిజిస్ట్రేన్ కార్డు లేకుండా వాహ నాన్ని విక్రయించేవారు. దీనితో వాహన కన్సల్టెన్సీ వ్యాపారస్తులు వాహనాలను విక్రయించేందుకుగాను అవసరమైన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ పత్రాల కొసం ప్రధాన నిందితులను సంప్రదించే వారు. దీనితో నిందితులు కన్సల్టెన్సీ ద్వారా విక్రయించే వాహనాలకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్లైన్ ద్వారా సేకరించి, ఆన్లైన్ లో కొనుగొలు చేసిన పి.వి.సి. కార్డ్ లపై మరియు ఆర్.టి.ఓ కార్యాలయముల నుండి అక్రమంగా వివిధ మార్గాల్లో సేకరించిన ఓరిజినల్ కార్డులపై థర్మల్ ప్రింటింగ్ మిషన్ ద్వారా ఒరిజినల్ తరహాలో రిజిస్ట్రేషన్ కార్డులను తయారు చేసి కన్సల్టెన్సీ వ్యాపారస్తులకు అందిం చడంతో కన్సల్టెన్సీ వ్యాపారస్తులు వాహన ఫైనాన్స్ సంస్థల నుండి కొనుగొలు వాహ నాలను ప్రజలకు విక్రయిస్తూ బోగస్ రిజిస్ట్రేషన్ పత్రాలను ఉపయోగించి ఆన్లైన్ లో ఫ్రెష్ రిజిస్ట్రేషన్ లను ఆర్.టి.ఏ నుండి జారీ చేయిస్తున్నారు. మరో సంఘటనలో కె.యూ.సి మరియు మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు అరెస్టు చేసిన నిందితులందురు ఆర్.టి.ఏ బ్రోకర్లుగా పనిచేస్తూ ఫిట్నెస్ సర్టిఫికేట్ రెన్యూవల్ అవసరం ఉన్న వాహనాలకు ఓనర్ షిప్ ట్రాన్స్ఫర్ సమయంలో ఆర్.టి.ఏ నిబంధనల ప్రకారం వాహన భీమ పత్రాలు తప్పనిసరి కావున దానిని ఆసరాగా చేసుకొని, అవసరమైన భీమా పత్రాల కొసం ఈ ముఠా సభ్యులు ముందుగా ఒక ఓరిజినల్ భీమా పాలసీని తీసుకొని, వారికి వున్న పరిజ్ఞానంతో పాలసీపై ఉన్న వివరాలను మార్చి వాటి స్థానంలో వారికి కావల్సిన వాహన వివరాలు, కావాల్సిన పాలసీ గడువు తేదీలతో కూడిన బోగస్ వాహన పాలసీలను రూపోందించేవారు. ఈ విధంగా రూపొందించిన భీమా పత్రాలను ఆర్.టి.ఓ కార్యాలయానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసి ఫిటెనెస్ రెన్యూవల్ సర్టి ఫికెట్ పొందే విధంగా నిందితులు వాహనదారులకు సహకరిస్తూ వారి వద్ద నింది తులు పెద్ద మొత్తంలో డబ్బు వసూళ్ళుకు పాల్పడేవారు.రెండు వేర్వురు సంఘటనల్లో హన్మకొండ పోలీసులు ఆరుగురుని అరెస్టు చేయగా, మీల్స్ కాలనీ పోలీసులు ఆరుగురుని, కెయూసి పోలీ సులు మరో ముగ్గురుని అరెస్టు చేసారు. ఈ రెండు సంఘటనల్లో నిందితులు బోగస్ రిజిస్ట్రేషన్ కార్డ్స్, బోగస్ భీమా పత్రాలను అందజేయడం ద్వారా పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగింది. అలాగే ఆర్.టి.ఓ విభాగానికి సంబంధించి ఎవరైన ఉద్యోగులు నిందితులకు సహ కరిం చానే కోణంపై పోలీసులు విచారణ జరుపుతు న్నట్లుగా సెంట్రల్ జోన్ డిసిపి వెల్లడిం చారు. నిందితులను పట్టు కొవడంలో ప్రతిభ కనబరిచన వరంగల్ ఏసిపి శుభంప్రకాశ్, హన్మకొండ ఏసిపి నర్సింహ రావు, టాస్క్ఫోర్స్ ఏసిపి మధుసూధన్, ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ రెడ్డి, శ్రీధర్, బాబులాల్, పవన్ కుమార్ కెయూసి, మిల్స్ కాలనీ, హన్మకొండ ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్, రమేష్, శివకుమార్ తో పాటు, టాస్క్ఫోర్స్, కెయూసి, మిల్స్ కాలనీ, హన్మకొండ పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బం దిని సెంట్రల్ జోన్ డిసిపి అభినందించారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గీసుగోండ మండలం కొమ్మల శ్రీ లక్ష్మినర్సింహా స్వామి గుడి.ఆర్చి గేట్ నుండి గుట్ట వరకు నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు.(కోటి 45 లక్షలు) కొమ్మల ఆర్చ్ వద్ద మరియు బొడ్డుచింతలపల్లి నుండి నాగయ్యపల్లి వరకు( ఒక కోటి 93 లక్షలు రూపాయలు) ఆలాగే.బొడ్డుచింతలపల్లి నుండి బాలయ్యపల్లి వరకు (కోటి యాభై లక్షలు) నిర్మించనున్న బీటి రోడ్డు పనులకు బొడ్డు చింతలపల్లి గ్రామంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల చేతుల్లో గ్రామాల్లో అభివృద్ధి నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.రాబోయే రోజుల్లో ప్రజలందరి సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాలు మరింత అభివృద్ధి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేద ప్రజలు ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి

## కడియం శ్రీహరి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే.

నీలగిరి వార్త స్టేషన్ ఘనపూర్.



ఐనవోలు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన రుషగాని రాజేశ్వర్ రావుకి 2లక్షల 50వేల రూపాయలు వేలేరు మండల కేంద్రానికి చెందిన నోముల ప్రతాప్ కి 2లక్షల 50వేల రూపాయలను మొత్తం 5లక్షల రూపాయల విలువల ఎల్ఓసీ లను మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి కుటుంబ సభ్యులకు అంద జేశారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్న విషయం ఎమ్మెల్యే దృషికి రావడంతో వెంటనే స్పందించి తమకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా అందించిన ఎమ్మెల్యే కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారికి శ్రీ లక్ష్మీ శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో.

## శ్రీ భద్రకాళి అమ్మవారికి చీర, సారే, 51 రకాల స్వీట్లు సమర్పించారు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కోరిన కోర్కెలకు కొంగు బంగారమగుచూ తన కరుణారస వీక్షణంతో ఓరుగల్లు ప్రజల ఇలవేల్పుగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి అమ్మవారికి శ్రీ లక్ష్మీశ్రీనివాస సేవా ట్రస్ట్, మహబూబాబాద్ అధ్యక్షులు బి. కృష్ణా రెడ్డి అధ్వర్యంలో పోచమ్మమైదాన్ రత్నా హోటల్ నుండి భద్రకాళి దేవస్థానం వరకు మేళతాళాలతో సుమారు 300 మంది భక్తులు ర్యాలీగా విచ్చేసి శ్రీ భద్రకాళి అమ్మవారికి చీర, సారె తో పాటు 51 రకాల స్వీట్లు వివిధ రకాల పండ్లు సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం చైర్మన్ డా? బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తాగరు క్రాంతి, బింగి సతీష్, మోతుకూరి మయూరి రాము, గాండ్ల స్రవంతి, శ్రీమతి నార్ల సుగుణ, పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస రావు, ఈఓ శేషభారతి ప్రధానార్చకులు భద్రకాళి శేషులు తదితరులు ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి భట్టి శ్రీనివాస్ భార్గవి దంపతులు, కార్పోరేటర్లు చాడ స్వాతిరెడ్డి, దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, శ్రీ లక్ష్మిశ్రీనివాస సేవాసమితి కార్యదర్శి ప్రేమలత, వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి నాగజ్యోతి, సభ్యులు శ్రీమతి రజనీ రెడ్డి, శ్రీమతి వనజ 300 మంది సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# సర్కిల్ కార్యాలయంలో మరమత్తు పనులు చేపట్టండి.

## నగర మేయర్ గుండు సుధారాణి.

## కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మేయర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయంలో మర మ్మతు పనులను వెంటనే చేపట్టా లని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళ వారం కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయం ను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి కార్యాల యంలో గల వివిధ విభాగాల ఛాంబర్ లను తిరిగి నిర్వహిస్తున్న విధి నిర్వహణను సిబ్బం దిని అడిగి తెలుసుకొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్యాలయ పై ఫ్లోర్ కు వాటర్ ప్రూఫ్ నిర్వహిం చాలని తగినంత లైటింగ్ సదుపాయం ఉండేవిధం గా చూడాలని రికార్డ్ రూమ్ ను పరిశీలించి మాట్లాడుతూ దస్త్రాల పైన దుమ్ము ధూళి పేరుకుపోయి ఉందని సానిటేషన్ సిబ్బందితో శుభ్రం చేయించి ర్యాక్ లలో వరుస క్రమం లో అమర్చాలని రికార్డు రూమ్ లో ఉన్న వాష్ రూమ్ కు మరమ్మత్తులు చేయించాలని ఈ ఈ నీ ఆదేశించారు.సర్కిల్ పరిధి లో పేరుకు పోయిన ఉన్న ఆస్తి, నీటి పన్ను లను వసూలు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కార్యాలయానికి అవసరమైన ఫర్నిచర్ ను కొనుగోలు చేయాలని కార్యాలయం ముందు భాగంలో దెబ్బతిన్న డ్రైనేజీని భాగాన్ని పునరుద్ధరించి ఆ ప్రాంతంలో గ్రీనరీ ఏర్పాటు చేయాలని హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు.ఈ కార్య క్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఈ ఈ శ్రీనివాస్ ఎం.హెచ్.ఓ డా.రాజేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి ఏ సి పి లు ఖలీల్ శ్రీనివాసరెడ్డి ఆర్ ఓ లు శ్రీనివాస్ షహజాది బేగం సూపరింటెంట్ హాబిబ్ ఏ ఈ లు నరేష్ హాబిబ్ ఆర్ ఐ లు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఆగస్టు 7న గోవాలో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ.

గోడ పత్రికలను ఆవిష్కరించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ గోడ పత్రికలను పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నర్సంపేట పట్టణంలోని నియోజకవర్గ కార్యాలయం ఆవరణలో బీసీ నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆగస్టు 7వ తేదీన గోవా రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ లను జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. గోవా యూనివర్సిటీ దగ్గరలో ఉన్న శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియం లో జరిగే గోడ పత్రికలను నర్సంపేట పట్టణంలో ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో మేమెంతో మాకంత వాటా దక్కాలని, దేశవ్యాప్తంగా తక్షణమే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బిసి కులగణన నిర్వహించి జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో బీసీల రిజర్వేషన్లు పెంచాలని డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శులు చెన్నూరి రవి ముదిరాజ్, బొనగాని రవీందర్ నర్సంపేట మండల ఉపాధ్యక్షులు భేతి విశ్వబందు, దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్ యాదవ్ సంకటి శ్రీనివాస్ గౌడ్ పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, గుండు బాబ్జీ, మద్దెల కొమురయ్య యాదవ్, గుంటుక రాజ్ కుమార్ తడిగొప్పుల ప్రవీణ్ కుమార్, కామిశెట్టి రమేష్, బోళ్ల రవీందర్, కందికొండ సురేష్ భవ్య లలిత, శ్రావ్య, జ్యోతి, అంకిత అశ్విని తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ సంచుల కు ప్రత్యామ్నాయంగా బయో డిగ్రేబుల్ సంచులు.

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.**

**వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అవగాహన ర్యాలీ....**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్లాస్టిక్ సంచుల కు ప్రత్యామ్నాయంగా బయో డిగ్రేబుల్ సంచులను వినియోగించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగం గా హన్మకొండ పరిధి 59 వ డివిజన్ లో మంగళ వారం నిర్వహించిన శానిటేషన్ కార్యక్రమంలో భాగం గా నిర్వహించిన ర్యాలీ లో కమిషనర్ పాల్గొన్నారు.

ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ 59వ డివిజన్ లో గల ఎక్సైజ్ కాలనీ రైతు బజార్ మార్కెట్ ను ప్లాస్టిక్ రహిత మార్కెట్ గా తీర్చిదిద్దాలని వర్నరెబుల్ పాయింట్ల లో చెత్త కనిపిస్తే జవాన్లకు పెనాల్టీ లు తప్పవని హెచ్చరించారు. హార్టికల్చర్ విభాగానికి సంబంధించి రాజీవ్ కాలనీ పార్క్, కనకదుర్గ కాలనీ పార్కులను కమిషనర్ క్షేత్రస్థాయిలో సందర్శించి అధికారులకు సూచనలు చేస్తూ పార్కులను సిబ్బంది సక్రమం గా నిర్వహించాలని, సానిటరీ ఇన్స్పెక్టర్లు జవాన్లు క్షేత్రస్థాయిలో ఎవరైనా సానిటేషన్ ఉల్లంఘనలకు పాల్పడితే పెనాల్టీలు విధించాలని, ఎక్సైజ్ కాలనీ మార్కెట్ ను ప్లాస్టిక్ రహిత మార్కెట్ గా తీర్చిదిద్ది ఈ ప్రాంతంలో బయో డిగ్రేబుల్ ఉత్పతులకు అమ్మకానికి సంబంధించిన అవుట్ లెట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి ఇంటి నుండి వంద శాతం. చెత్త సేకరణ చేయాలని ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా బయో డిగ్రేబుల్ సంచులను వినియోగించేలా చూడాలని తెలిపారు. డివిజన్ లో చెత్త లేకుండా ఎప్పటికపుడు తొలగించేలా ప్రణాళిక బద్ధంగా కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అన్నారు. వంద శాతం పారిశుధ్య సిబ్బంది విధులకు హాజరు అయ్యేలా చూడాలని, యాజమాన్యాలు నిర్మాణ సంబంధ వ్యర్థాలు తొలగించకుంటే జరిమానా విధించాలని, జరిమానాలు విధించనీ జవాన్ల పైన చర్యలు తప్పవని అన్నారు. హార్టికల్చర్ విభాగానికి సంబంధించి పార్కులను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని స్థానికుల ఫిర్యాదు మేరకు డివిజన్ లో ఉన్న మూడు ఖాళీ స్థలాలను పరిశీలించి వాటికి ఫెన్సింగ్ ల ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు హెచ్ ఓ రమేష్ డి ఈ సారంగం తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సుల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలి.

**లోక్ సభలో ప్రస్తావించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



తెలంగాణ రాష్ట్రానికి 2,800 ఎలక్ట్రిక్ బస్సులు మంజూరు ప్రతిపాదనను ఆమోదించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ ప్రశ్నించారు. ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పర్యావరణ రక్షణతో పాటు, తెలంగాణ రవాణా రంగానికి నూతన శక్తినిస్తాయని ఎంపీ పేర్కొన్నారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్నకు కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ స్పందిస్తూ, ప్రామాణిక మోడల్‌ను మాత్రమే కేంద్రం ఆమోదిస్తోందని తెలిపారు. రాష్ట్రం సూచించిన హైబ్రిడ్ మోడల్ ప్రస్తుతం పథకంలో లేనందున, ఇంకా పరిశీలనలో ఉన్నదని చెప్పారు.ఈ సందర్భంగాఎంపీ డాక్టర్ కావ్య మాట్లాడుతూ రాష్ట్రం తరపున మరిన్ని అంశాలు లేవనెత్తుతూ కేంద్రం రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా విధానాల్లో మార్పులు చేయాలని అభ్యర్థించారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం తరపున 2,800 ఎలక్ట్రిక్ బస్సుల ప్రతిపాదన కోరారు. హైబ్రిడ్ %+జజ% మోడల్ ద్వారా ఉపాధికి మద్దతు కల్పించాలన్నారు. %జజుూా% ఆధ్వర్యంలో బస్సుల కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# 40వ డివిజన్లో వనమహోత్సవ కార్యక్రమం.

**పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ మధుపల్ల రవి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పచ్చదనంతో నిండి ఉన్న ప్రదేశాల లో నివసించే ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండటం వలన సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తారని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు వరంగల్ మహానగర పాలక సంస్థ హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా డివిజన్లోని మంకీ ఫుడ్ కోర్ట్ వద్ద కార్పోరేటర్ మరుపల్ల రవి ముఖ్యఅతిథి గా హాజరై పలు మొక్కలను నాటినారు మంకీ ఫుడ్ కోర్ట్ నుండి ఉర్సు బైపాస్ రోడ్డు వరకు రోడ్డు కిరువైపులా 104 చెట్ల మొక్కలను నాటినారు కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ రోడ్ కు ఇరువైపున నాటిన మొక్కలను సంరక్షించుకోవలసిన బాధ్యత కాలనీవాసులదేఅని ఆయన అన్నారు చెట్లు పెద్దగా అయిన తర్వాత నీడతోపాటు ఆ ప్రాంతంలో నివసించే ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందిస్తుందన్నారు చెట్లు ఎక్కువ ఉన్నచోట వర్షపాతం ఎక్కువగా ఉంటుందన్నారు మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో త్వరలోనే ఇంటింటికి పండ్ల మొక్కలు పూల మొక్కలు అందించడానికి అధికారులు తగు ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు ఇట్టి వన మహోత్సవ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్ మధుమోహన్ రెడ్డి నాయకులు మరుపల్ల గౌతం జగదాంబ కాలనీ ప్రతినిధులు చెంచు పాపయ్య శ్రీపాద హరిప్రసాద్ పోతుల రామ్ శ్రీకాంత్ రెడ్డి గణేష్ స్వప్న స్వాతి రజిత పి స్వప్న ముకుంద కాలనీ ప్రతినిధులు ఉల్లి కవిత ముత్తినేని రజిత హెడ్ మాలీ సుభాన్ అడుప ఏక దర్శనం శంకేశి వెంకటేశ్వర్లు పద్మ రాజ్యలక్ష్మి జవాన్లు ఆదాం కృష్ణ లు ఉన్నారు.



# నాగుల పంచమి సందర్భంగా పుట్టలో పాలు పోయడానికి పోటెత్తిన భక్తులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నాగుల పంచమి సందర్భంగా నర్సంపేట్ రోడ్ లోని శ్రీ కనకదుర్గ మాత దేవాలయంలో నాగేంద్ర స్వామి పుట్టలో మహిళా భక్తులు భక్తులు పెద్ద ఎత్తున పుట్టలో పాలు పోసి మొక్కులు సమర్పించుకున్నారు కనకదుర్గ దేవాలయ కమిటీ అధ్యక్షులు మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన సందర్భంగా మాట్లాడుతూ మీసాల ప్రకాష్ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం గా విరాజిల్లుతున్న నాగేంద్ర స్వామికి భక్తులు పుట్టలో పాలు పోసి మొక్కులు సమర్పించుకొని అనంతరం కనకదుర్గ అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వెంకటేశ్వర శర్మ ఆలయ కమిటీ సభ్యులు సింగిరికొండ వెంకటేశ్వర్లు సర్వరియా సురేష్ కుమార్ పప్పు వేణు కొప్పుల శేఖర్ కొంక వెంకటేశ్వరరావు జంగం ప్రభాకర్ గూడ శారద శ్రీకాంత్ తదితర భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# చెట్లతోనే పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టవచ్చు.

**ప్రొఫెసర్ నారాయణ కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

స్థానిక ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ గారు చెట్లు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగము సమాజ రుగ్మతలపై ముఖ్యంగా పర్యావరణహితమైన కార్యక్రమంలో చేయుటలో ముందు ఉంటదని అందులో భాగంగానే ఈరోజు ఏవీవీ ప్రాంగణంలో సుమారు 20 మొక్కలను నాటడం జరిగినది చెట్లను నాటడం వల్ల ముఖ్యంగా వాయు కాలుష్యాన్ని ఇతర కాలుష్యాల నుండి బావి తరాలను కాపాడిన వాళ్లము అవుతామని ముఖ్యంగా భూతాపం నుండి ప్రజలను కాపాడవచ్చని వాతావరణ మార్పులు వాన కాలంలో ఎండలు కొట్టడం, ఎండాకాలంలో వానలు వానలు పడడం చలికాలంలో ఎండలు కొట్టడం రకరకాల వాతావరణంలో నీ మార్పులను ఈ చెట్లు పెంచడం ద్వారా నియంత్రించవచ్చని కావున ప్రతి ఒక్కరు ఒక సందర్భానుసారంగా బర్త్డే కావచ్చు ,మ్యారేజ్ డే కావచ్చు, ఏదైనా ఒక రోజు ప్రతి ఒక్కరు ఒక చెట్టు నాటే ఒక మంచి అలవాటు నేర్చుకొని పచ్చని తెలంగాణను మంచి వాతావరణాన్ని భావితరాల వారికి అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ముఖ్యంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పై ఉన్నదని అన్నారు . కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భుజంగ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ పై ఏవివిఎన్ఎస్ఎస్ విభాగము ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ముఖ్యంగా సింగిల్ ఇస్ ప్లాస్టిక్ నిషేధంపై" ప్లాస్టిక్ వద్దు పర్యావరణము ము ద్దు :అనే స్లోగంతో ముందుకు వెళ్తున్నామని అలాగే పర్యావరణంలో భాగంగా చెట్టు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఇది పర్యావరణానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిత, డాక్టర్ శ్రీధర్, చండీశ్వర్, జి శ్రీనివాస్, డిగ్రీ కాలేజీ ఎన్ ఎస్ ఎస్ అధికారి శ్రీనివాస్ ,సీనియర్ వాలంటీర్లు మన్మిత ,చందన, స్వాతి ,మినిమం, స్వాతి, మీన్ను, దేవిశ్రీప్రసాద్, సాయి హర్షిత్, రాజ్ కుమార్ ,చిరంజీవి, భరత్ తదితరులు పాల్గొన్నారు.




# భారత్ వికాస్ పరిషత్ అవగాహన సదస్సు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఎటువంటి లాభా పేక్ష లేకుండా సమాజోద్దరణ కు ఆవిర్భవించినదే భారత్ వికాస్ పరిషత్ అని డాక్టర్ డి. అనిల్ కుమార్ అన్నారు. భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నయీమ్ నగర్ లోని పయనీర్ పబ్లిక్ స్కూల్ లో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన ఓరుగల్లు శాఖ బి వి పి అధ్యక్షులు డా సుదీర్ కుమార్ మాట్లాడుతూ, భారత్ వికాస్ పరిషత్ కు ఏ పార్టీతో సంబంధం లేని స్వచ్ఛంద శాఖగా పేర్కొన్నారు. సమాజంలోని ఉన్నత విలువలు పెంపొందిస్తూ దేశ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడమే బి వి పి ధ్యేయం అన్నారు. ఈ సదస్సులో భాగంగా, ఇటీవల బి వి పి రాష్ట్ర శాఖ వారిచే తూర్పు తెలంగాణ కో-ఆర్డినేటర్ గా నియమింపబడిన బి వి పి ఓరుగల్లు శాఖ మాజీ అధ్యక్షులు కే యు ప్రొఫెసర్ గుర్రపు దామోదర్ ను కాలువతో ఘనంగా సన్మానించారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించే పోటీల గురించి బి వి పి బాధ్యులు కే. సత్యనారాయణ,బి వెంకట్ రెడ్డి,గోవిందరాజు, రామారావు, దామోదర్,కమల మనోహర్ వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో హనుమ కొండ వడుస్సా తక్కల్లపల్లి బుచ్చిబాబు, వరంగల్ నగరంలోని ప్రవేటు పాఠశాలల కస్పాండెంట్లు రామచంద్ర మూర్తి, కృష్ణకర్ రాజు,వెంకటరమణ,సంపత్ రెడ్డి,డి శంకర్, నవీన్ రెడ్డి, మధుకర్ రెడ్డి రమణారెడ్డి,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 31నుండి రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభం.

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**




వరంగల్ కమిషనరేట్ పోలీసుల అధ్వర్యంలో ఈ నెల 31వ తేది నుండి మూడురోజుల పాటు తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ 2025 నిర్వహిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రకటించారు. మామూనూర్ పి.టి.సి వేదికగా నిర్వహిస్తున్న ఈ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లకు తెలంగాణ రాష్ట్రంలోని ఏడు పోలీస్ చేందిన జోన్లతో పాటు సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ కమిషనరేట్లు, సిఐడి ఇంతెలిజెన్స్,యాంటీ నార్కోటిక్ బ్యూరో,సైబర్ సెక్యూరిటీ వింగ్, జి. ఆర్. పి, ఐటీ అండ్ టి, అక్టోపస్, గ్రేహౌండ్స్ విభాగాలకు చెందిన సూమారు వెయ్యికి పైగా పోలీస్ అధికారులు, సిబ్బంది సైటిఫిక్ ఎయిడ్, యాంటీ సబటేజ్ చెక్,కంప్యూటర్,డాగ్ స్వ్కాడ్, ప్రోపెషనల్ ఫోటో గ్రాఫీ, వీడియో గ్రఫీలకు సంబంధించిన 25 విభాగాల్లో పోటీ పడుతారు. ఈ పోటీలను 31తేదిన ఉదయం 9గంటలకు రాష్ట్ర స్థాయి పోలీస్ ఉన్నతాధికారి చేతుల మీదుగా ఈ రాష్ట్ర స్థాయి డ్యూటీ పోటీలను ప్రారంభించబడుతుందని. అలగే ఆగస్టు 2వ తేదిన ఈ పోటీల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు ముఖ్య అతిధిల చేతుల మీదుల విజేతలకు పతకాలను అందజేయడంతో పాటు, ఛాంఫియన్ షీప్ ట్రోఫీలను అందజేయడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు అయ్యేలా చూడాలి

**వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు (వెనుకబడిన తరగతులకు) కనీసం 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ప్రభుత్వాన్ని, అన్ని రాజకీయ పార్టీలను గట్టిగా డిమాండ్ చేశారు. వరంగల్ నగరంలో పత్రికా సమావేశంలో మాట్లాడిన ఆయన రాష్ట్రంలోని బీసీ వర్గాలు పౌరసేవలు రాజకీయాలలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారికి న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించడంలో అధికార, విపక్ష పార్టీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.శ్రీహరి మాట్లాడుతూ బీసీలను కేవలం ఓటు బ్యాంకులుగా మాత్రమే చూస్తున్నారు ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం,తర్వాత మర్చిపోవడం అధికారి పార్టీల ధోరణి అయిపోయింది.ఈసారి బీసీ సమాజం మోసపోవడానికి సిద్ధంగా లేరని . రాజకీయ పార్టీలన్నీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించినప్పుడే మేము మద్దతు ఇవ్వడం జరుగుతుంది అని హెచ్చరించారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని గుర్తుచేసిన ఆయన, తెలంగాణలోనూ అదే తరహాలో ముందడుగు వేయాలని ప్రభుత్వాన్ని కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు బీసీల సామూహిక శక్తిని చాటిచెప్పే అవకాశమని పేర్కొన్నారు. బీసీ సంఘాలు,నేతలు ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు,బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నాగుల పంచమి సందర్భంగా పుట్టలో పాలు పోసిన. స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శ్రావణమాసం నాగుల పంచమి సందర్భంగా 40 వడివిజన్లో ఉన్న మంకీ ఫుడ్ కోర్ట్ లో పుట్ట ను భక్తులు దర్శించుకుని నాగదేవతకు పాలు పండ్లను నైవేద్యం పూలను సమర్పించి టెంకాయలను సమర్పించారు. నాగుల చవితి సందర్భంగా 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి దర్శించుకుని పుట్టలో పాలను పోసి పండ్లను సమర్పించినారు పుట్టలో ఉన్న నాగదేవత అనుగ్రహంతో ప్రజలందరూ సుఖంగా ఆరోగ్యంగా జీవిస్తారన్నారు భక్తులు కోరుకున్న కోరికలు నాగదేవతనెరవేర్చడం వలన కట్న కానుకలను సమర్పించుకున్నారు దర్శించుకున్న వారిలో హ ర్టికల్చర్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్ మధుమోహన్ రెడ్డి మరుపల్ల గౌతం అడుప ఏక దర్శనం కేడల శేఖర్ సుష్మ శ్రీదేవి రాజ్యలక్ష్మి పద్మ శారద స్వప్న స్వాతి రజిత ఆదాంలు ఉన్నారు.



# తిప్పాపూర్ గోశాలలో వన మహోత్సవం

-ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి వాటిని సంరక్షించాలి-ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

-మొక్కలు నాటిన ప్రభుత్వ విప్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలలో మంగళవారం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు వన మహోత్సవాన్ని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని వాటిని సంరక్షించాలని ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గోశాల ఆవరణలో కదంబ ఇతర మొక్కలు నాటారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రాను రాను అడవుల విస్తీర్ణం తగ్గుతుండడంతో వాతావరణ కాలుష్యం పెరుగుతుందని, ఆక్సిజన్ పర్యావరణ ఇబ్బం దులు తలెత్తుతున్నాయని వివరిం చారు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తమ తమ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు ఖాళీ స్థలాల్లో పండ్ల, పూల మొక్కలు నాటాలని గోడల వద్ద పెట్టవద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం.. సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ రాజన్న ఆలయం, నియోజకవర్గం, పట్టణ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని, భారీగా నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. వేములవాడ ఆలయం, పట్టణ అభివృద్ధి పై సీఎం ప్రత్యేక దృష్టి పెడుతున్నారని పేర్కొన్నారు. అలాగే తిప్పాపూర్ గోశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో నాలుగు అధునాతన పద్ధతిలో విశాలమైన గోశాలల నిర్మాణానికి సీఎం అధ్యక్షతన కేబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు. వేములవాడ ఆలయానికి సంబంధించి కూడా ఆధునాతన వసతు లతో గోశాల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని దీనికి సంబంధించి స్థలం కూడా గుర్తించామని వెల్లడించారు. వన మహోత్సవంలో భాగంగా అటవీ శాఖ, ఇతర శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం కొన సాగు తుందని తెలిపారు. పౌరుల oదరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడంతో ప్రస్తుతం తో పాటు భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొ న్నారు. కదంబ మొక్కలకు మొక్కలు దేవత మూర్తులకు ఎంతో ప్రీతి పాత్రమైనవని వివరించారు.

**ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ కోసం కృషి: కలెక్టర్**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చేలా కృషి చేస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. తిప్పాపూర్ గోశాల ఆవరణలో సివిల్ వర్క్స కొనసాగు



తున్నాయని వాటిని విప్ తో కలిసి పరిశీలించామని తెలిపారు. కోడెలకు పచ్చి గడ్డి సరఫరాలో ఇబ్బంది కలగ కుండా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళు న్నామని తెలిపారు. మర్రి పల్లిలో 40 ఎకరాలు, నాంపల్లిలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో పచ్చి గడ్డి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పెంచేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టామని వివరిం చారు. మూడు నెలల్లో పచ్చి గడ్డి అందు బాటు లోకి రానుందని వెల్లడిం చారు. కోడెలకు అవసరమైన పచ్చిగడ్డి ఎప్పుడూ అందు బాటులో ఉంటుందని కాంట్రాక్టర్లపై ఆధారపడే ఇబ్బంది ఉండదని ఈ విషయం లో స్వయం సమృద్ధి సాధిం చామని స్పష్టం చేశారు. ఆ మేరకు డబ్బులు ఆదా అవుతాయని వెల్లడించారు. గోశా లలో ఒక్కో సమస్య ప్రణాళిక ప్రకారం పరిష్కరిస్తున్నామని తెలిపారు. మొరా దాబాద్ లోని గోశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చిందని గుర్తు చేశారు. తిప్పాపూర్ గోశాల కూడా ఐఎస్ఓ సర్టిఫికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవాన్ని నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల వాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈవో రాధాబాయి మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ మున్సిపల్ ఆలయ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజ పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ ను కలిసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త డిసిసి అధ్యక్షుడు కైలా శ్రీనివాసరావు.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ హిమాయత్ నగర్ లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యొక్క సమావేశం ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు ఏఐసిసిసి సెక్రెటరీ విశ్వనాథ్ గారు పాల్గొన్న ఈ సమావేశంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంఛార్జి అజ్మతూల్లా హుస్సేన్ గారు జహీరాబాద్ పార్లమెంట్ ఇన్చార్జ్ బండి రమేష్ గారు ఉప్పల శ్రీనివాస్ గారు యాదయ్య గారు డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, మానాల మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు, నరేష్ నాయక్ గార్లు పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో వుండాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు..



## తెలంగాణ జాగృతి పార్టీలో చంద్రగిరి గ్రామానికి చెందిన 70 మంది కవిత ఆధ్వర్యంలో పార్టీలో చేరిక

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పూసల వినయ్ మంద అనిల్ కుమార్ గర్రిపెల్లి సాయి ఆధ్వర్యంలో గ్రామస్తులు 70 మందితో పార్టీలో చేరారు తెలంగాణ జాగృతి పార్టీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ చంద్రగిరి గ్రామానికి చెందిన పూసల వినయ్ కుమార్ మంద అనిల్ కుమార్ మరియు గర్రిపెల్లి సాయి ఆధ్వర్యంలో గ్రామస్తులు మరియు తన అనుచరుల 70 మందితో హైదరాబాద్ లో కవిత అక్క ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా పూసల వినయ్ మాట్లాడుతూ కవితక్క నాయకత్వంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో జాగృతి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామ గ్రామాన విస్తృత స్థాయిలో తిరిగి యువకులను పెద్దలను జాగృతి పార్టీలో చేర్చడానికి సహాయ శక్తుల కృషి చేస్తానని తెలియజేశారు. కవితక్క నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశల కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెర్ల రాజు చెర్ల అజయ్ బూర శ్రీకాంత్ మాదాసు బబ్లూ బూర అరవింద్ బూర అంకిత్ జలేందర్ సందెల ప్రణయ్ గుండం వంశీ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ సి.నారాయణరెడ్డి 94వ జయంతి వేడుకలు

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం వేములవాడ ప్రధాన కార్యాలయం లో కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ రాజన్న సిరిసిల్ల జిల్లా సాంస్కృతి కళా సంస్థల సమాఖ్య తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ నందు ఘనంగా డాక్టర్ సి నారాయణ రెడ్డి జయంతి వేడుకలను కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి కేక్ కట్ చేసి మిఠాయిలను కళాకారులకు అందజేశారు ముందుగా సినారే చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించనైనది డాక్టర్ సి నారాయణ రెడ్డి వ్రాసిన సినీ గీతాలను పాటలను కళాకారులు అల పించారు అనంతరం కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ హనుమాజీపేట ముద్దుబిడ్డ జ్ఞానపీఠ పురస్కార గ్రహీత మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ సి.నారాయణరెడ్డి గారి 94వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనైనది దక్షిణ కాశీగా పేరుగాంచిన కళలకు నిలయమైన వేములవాడ పట్టణము నందు డాక్టర్ సినారె ఎంపీ నిధులతో నిర్మించబడిన కళాభవన్ ఇప్పుడు శిథిలావస్థలో ఉన్నందున గత కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు జరగడం లేదని అన్నారు డాక్టర్ సి నారాయణ రెడ్డి ఆలోచన విధానం ఈ కళామందిరంలో నిత్యము నృత్యాలు ఆటలు పాటలు సంస్కృతి కార్యక్రమాలు జరగాలని చెప్పారని గుర్తు చేశారు కళాకారుల కళాబంధువైన గౌరవ వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సినారె కళామందిరంను పునః నిర్మాణం కొరకు ప్రత్యేక కృషి చేయాలని కళాకారుల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల గౌడ్ కళాకారులు కనపర్తి హనుమాన్లు బుర్రి శంకరయ్య మిద్దె వినీత్ దొంగరి లక్ష్మీరాజ్యం పుల్కం లచ్చయ్య కాసారం లక్ష్మణ్ మామిళ్ళ సత్తయ్య ఎర్ర రవి రాజు డి లక్ష్మణ్ తదితర కళాకారులు పాల్గొన్నారు




## బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ కు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఎం.ఏ అంజత్ పాషా అన్నయ్య ఎం.ఏ రహ్మత్ మరణించగా భగవంత రావునగర్ లో అకస్మాత్తుగా మరణించిన పబ్బ అఖిల (30) గార్ల కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఎస్కే పర్వేజ్ ఉమర్ రఫీ షాహేద్ బియాబాని అసద్ పెద్ది రాజు పరశురామ్ సాయి విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-18 నెలల కాలంలో హాస్టల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

-40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంపు

-అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా వసతి గృహ హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పేద విద్యార్థులకు మెరుగైన విద్య, అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యతా లక్ష్యంగా పని చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పిఎం ఉషా పథకం క్రింద 9 కోట్ల 20 లక్షల నిధులతో మహిళా వసతి గృహము హాస్టల్ భవనం నిర్మాణం కి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత తొలిసారి అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పర్యటించిన సందర్భంగా బాలికలు హాస్టల్ వసతి లేక పడుతున్న ఇబ్బందులను గమనించి సీఎం దృష్టికి తీసుకుని వెళ్ళానని అన్నారు విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రాముఖ్యత పేదలు చదువుకునే పాఠశాలలు కళాశాలలు రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తూ పనిచేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం హాస్టల్ నిర్మాణానికి 10 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. 2005 సంవత్సరంలో అగ్రహారం డిగ్రీ కళాశాలలో సైన్స్ వింగ్ ఏర్పాటు కోసం అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి సహకారంతో ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు హాస్టల్ వసతి కారణంగా ఎక్కువమంది బాలికలు ఉన్నత చదువులు చదువుకుంటారని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు రెసిడెన్షియల్



విద్యార్థులు చదువుకునే పేద పిల్లల కోసం ప్రజా ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంచామని అన్నారు పేద పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని లక్ష్యంతో కామన్ డైట్ మేన్యూ ప్రవేశ పెట్టామని అన్నారు నూతనంగా 11 వేల టీచర్ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలో నియమించామని అన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన బదిలీలు పదోన్నతులు పారదర్శకంగా చేశామని అన్నారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నామని, ఐటిఐ కళాశాలను రతన్ టాటా కంపెనీతో అనుసంధానం చేసుకొని అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్లుగా మారుస్తున్నామని అన్నారు 200 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 20 నుంచి 25 ఎకరాల స్థలంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు ప్రభుత్వం చేపట్టిందని అన్నారు మేడిపల్లి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేసుకున్నమని అన్నారు వేదాలకు సంబంధించిన ఆల్ ఇండియా పరీక్షలు వేములవాడ రాజన్న ఆలయంలో జరగాయని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విద్యాసంస్థలను వేములవాడ ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, నాగ పంచమి రోజు పీఎం ఉష పథకం క్రింద 9 కోట్ల 20 లక్షల రూపాయలతో అగ్రహారం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద బాలికల వద్ద గృహ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 18 నెలల కాలంలో ఈ భవన నిర్మాణ పనులు పూర్తి చేసి విద్యార్థినులకు అందుబాటులో ఉంచుతామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు స్థానిక నాయకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ డంక మోగించాలి

### కేంద్ర మంత్రిని కలిసిన పైడి ఎల్లారెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త**



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించి విజయ డంఖ మోగిస్తానని రాష్ట్ర బిజెపి నాయకులు పైడి ఎల్లారెడ్డి అన్నారు. మంగళవారం ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ చంద్ర రావు లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపిం చాలని వారు సూచించారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అన్ని జెడ్పిటిసి, ఎంపీపీ స్థానాలను బిజెపి కైవసం చేసుకునేలా కృషి చేస్తానని పైడి ఎల్లారెడ్డి ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డికి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలిచేలా కృషి చేయాలని వారు ఈ సందర్భంగా సూచిం చినట్లు పైడి ఎల్లారెడ్డి తెలిపారు.




## బీసీ ఓట్లతో గెలుపొంది రిజర్వేషన్లను వ్యతిరేకించే పార్టీలను నేతలను పై నున్న ఆ భగవంతుడు కూడ వారిని క్షమించడు

డిక్లరేషన్ కోటా కాంగ్రెస్ మోసమని రిజర్వేషన్లకు బీజేపీ అఖిలపక్షంతో రాష్ట్రపతిని ప్రధానికి కలవాలని విజ్ఞప్తి

పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలను రాజకీయంగా ఆర్థికంగా విద్య ఉపాధి ఉద్యోగ పరంగా తదితర అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని అనేకమైన వాగ్దానాలను చేసి,వాటి అమలుతో చిత్త శుద్ధి కనబడడం లేదు అని పొలాస నరేందర్ అన్నారు ఉభయ సభల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లులు 4 నెలల నుండి పెండింగ్లో ఉన్నవని, కేంద్రంలో పెండింగ్లో ఉన్న బిల్లుల ఆమోదం అసాధ్యమని కులగణన సర్వే శాస్త్రీయంగా జరుగలేదని 42 శాతం బీసీ రిజర్వేషన్లలో10 శాతం ముస్లీమ్ బీసీలకు కేటాయించిన రిజర్వేషన్లు తొలగించాలని,42 శాతం పూర్తిస్థాయిలో అలాచేస్తేననే కేంద్ర ఆమోదం లభిస్తుందని రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడం సాధ్యపడుతుందని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు చెందిన బీసీ నేతలు బాహాటంగా చెబుతున్నారని నరేందర్ అన్నారు కాంగ్రెస్ బీజేపీ నేతలు పరస్పర విమర్శలు మాని సమన్వయంతో సమిష్టిగా సమాలోచనలతో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విద్య ఉపాధి ఉద్యోగాల్లో రాజకీయాల్లో చట్టబద్ధంగా శాస్త్రీయంగా 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ముస్లింలను అడ్డం పెట్టి బీసీలకు అన్యాయం చేస్తే బీసీ వర్గాలుఆ భగవంతుడు కూడ క్షమించడని బీసీ ఓట్లతో నేతలై,బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడడం ఎంతవరకు సమంజసమని,రిజర్వేషన్లకు అడ్డుపడే వారికి,వారి పార్టీలకు స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెబుతామని నరేందర్ అన్నారు. ఎన్నికలొస్తే బీసీలు గుర్తొస్తారు ఎరుధాటాక తేప్పను తగులబెట్టినట్లుగా రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్నారని బీసీ ఓట్లతో గెలుపొంది రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న సమిష్టిగాసమన్వయంతో బీసీ వర్గాలను అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుకెళ్ళి ప్రధానిని రాష్ట్రపతిని పలువురు కేంద్ర మంత్రులను కలవాలని బీసీ రెండు బిల్లులు ఆమోదం పొందేదాక ఢిల్లీలోనే మకాం పెట్టాలని నరేందర్ విజ్ఞప్తి చేశారు.

# టీమిండియా గొప్ప పోరాట పటిమ ప్రదర్శించింది

## 2-2తో సిరీస్ ను సమం చేస్తాం - ధీమా వ్యక్తం చేసిన కోచ్ గౌతం గంభీర్



ఇంగ్లాండ్ తో ఈనెల 31 నుంచి లండన్ లోని ద ఓవల్ మైదానంలో జరిగే ఐదో టెస్టు కోసం టీమిండియా ప్లేయింగ్ లెవన్ గురించి చర్చ నడుస్తోంది. ముఖ్యంగా జట్టులో స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఆడతాడా..? లేదా అనే దానిపై సందిగ్ధత నెలకొంది. నిజానికి ఈ టెస్టు ప్రారంభానికి ముందే బుమ్రా కేవలం మూడు టెస్టులు మాత్రమే ఆడతాడాని టీమ్ మేనేజ్మెంట్ ప్రకటించింది. అందుకు తగ్గట్టుగానే తొలి టెస్టులో ఆడిన బుమ్రా.. రెండో టెస్టులో పెవలియన్ కు పరిమితమయ్యాడు. మూడు, నాలుగు టెస్టులో తను ఆడాడు. దీంతో తనకు కేటాయించిన మూడు టెస్టులు ముగిశాయి. అయితే జట్టు ప్రాధాన్యత రిత్యా ఐదో టెస్టులో తను ఆడతాడా... లేదా అన్న దానిపై జట్టు హెడ్ కోచ్ గౌతం గంభీర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం జట్టులో పేసర్లంతా ఫిట్ గా ఉన్నారని, అయితే బుమ్రా ఆడటంపై మాత్రం నిర్ణయం తీసుకోలేదని చెప్పాడు. సిరీస్ లో మూడు టెస్టులే ఆడినప్పటికీ, బుమ్రా మాత్రం అదరగొట్టాడు. టీమిండియా తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. ఇప్పటివరకు 14 వికెట్లను కేవలం 26 సగటుతో మాత్రమే తీశాడు. ఇందులో రెండుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన ఉండటం విశేషం. ప్రత్యర్థి జట్టు కూడా బుమ్రా బౌలింగ్ ను ఆచితూచి ఆడుతుండగా, మిగతా వారిపైన మాత్ర విరుచుకుపడుతుంది. ఐదో టెస్టుకు సంబంధించి గంభీర్ మాట్లాడుతూ.. తమ జట్లు అనుభవ రహితంగా ఉందని, అయినప్పటికీ గొప్ప పోరాట పటిమ ప్రదర్శించిందని కొనియాడాడు. ఇదే స్ఫూర్తితో ఐదో టెస్టును గెలిచి, 2-2తో సిరీస్ ను సమం చేస్తామని ధీమా వ్యక్తం చేశాడు.గంభీర్ మాటలను బట్టి, ప్లేయింగ్ లెవన్ లో మార్పులు తప్పేలా కనిపించేటట్లు లేదు. బుమ్రా, మహ్మద్ సిరాజ్ తమంతట తాము తప్పుకుంటే తప్పా, వారు ప్లేయింగ్ లెవన్ లో ఆడతారు. ఒకవేళ ఈ ఇద్దరిలో ఎవరు ఆడకపోయినా, అర్షదీప్ సింగ్ ను ఆడించే అవకాశముంది. మూడో పేసర్ గా విఫలమైన అన్షుల్ కాంబోజ్ ను తప్పించి, అతని స్థానంలో ఆకాశ్ దీప్ ను ఆడించవచ్చు. బ్యాటింగ్ లైనప్ లో ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ ఆడతారు. మూడోస్తానంలో సాయి సుదర్శన్ కు మరో ఛాన్స్ దక్కుతుంది. నెం.4లో కెప్టెన్ శుభమాన్ గిల్ ఆడతాడు. గాయంతో రిషభ్ పంత్ దూరం కావడంతో అతని స్తానంలో ధ్రువ్ జురెల్ ఆడటం ఖాయంగా మారింది. అయితే తను ఏడో నెంబర్లో బ్యాటింగ్ చేసే అవకాశముంది. దీంతో ఐదు, ఆరు స్తానాల్లో వరుసగా వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజాలను ఆడించే చాన్స్ ఉంది. ఒకవేళ వికెట్ స్పిన్ కు అనుకూలిస్తే శార్దూల్ ఠాకూర్ స్తానంలో కుల్దీప్ యాదవ్ ను ఆడించొచ్చు. ఏదేమైనా పిచ్ పరిస్థితి, ఆటగాళ్ల లభ్యతను బట్టి టీమిండియా మేనేజ్ మెంట్ ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది.

# మహేష్ తాంబే సరికొత్త వరల్డ్ రికార్డు..



క్రికెట్ అభిమానులంతా ఆశ్చర్యపోయే విధంగా ఫిన్‌లాండ్ క్రికెట్ జట్టుకు చెందిన బౌలర్ మహేష్ తాంబే అద్భుతమైన రికార్డును నెలకొల్పాడు. ఎస్టోనియా క్రికెట్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 8 బంతుల్లో 5 వికెట్లు తీసి చరిత్ర సృష్టించాడు. దీంతో టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యంత వేగంగా 5 వికెట్లు తీసిన బౌలర్‌గా మహేష్ తాంబే ప్రపంచ రికార్డును తన పేరున లిఖించుకున్నాడు. ఈ ఘనత సాధించడానికి ఆయన కేవలం 2 ఓవర్లలో 19 పరుగులు మాత్రమే ఇచ్చాడు. గతంలో ఈ రికార్డు బహ్రెయిన్‌కు చెందిన జునైద్ అజీజ్ పేరిట ఉండేది. ఆయన 2022లో జర్మనీపై 10 బంతుల్లో 5 వికెట్లు పడగొట్టారు. కానీ, మహేష్ తాంబే అంతకంటే తక్కువ బంతుల్లోనే ఈ రికార్డు పూర్తి చేశాడు.ఆదివారం జరిగిన ఫిన్‌లాండ్ వర్సెస్ ఎస్టోనియా మూడో టీ20 మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఎస్టోనియా 19.4 ఓవర్లలో 141 పరుగులు చేసింది. ఒకానొక దశలో ఎస్టోనియా 14.3 ఓవర్లలో 104 పరుగులు చేసి, 8 వికెట్లు చేతిలో ఉండటంతో మంచి స్థితిలో ఉంది. కానీ మసూద్ మూడో వికెట్‌గా వెనుదిరిగిన తర్వాత వికెట్లు వరుసగా పడిపోయాయి. మహేష్ తాంబేతో పాటు జునైద్ ఖాన్ 2 వికెట్లు తీయగా, అమ్జాద్ షేర్, అఖిల్ అర్జునం, మాధవ ఒక్కో వికెట్ పడగొట్టారు.తాంబే కేవలం 8 బంతుల్లోనే 5 వికెట్ల ఘనత సాధించి చరిత్ర సృష్టించాడు. అతను 5 వికెట్లు పడగొట్టిన బ్యాట్స్‌మెన్‌లు %-% స్టెఫెన్ గోచ్, సాహిల్ చౌహాన్, ముహమ్మద్ ఉస్మాన్, రూపమ్ బారువా, ప్రణయ్ గీవాలా. ఫిన్‌లాండ్ జట్టు 142 పరుగుల లక్ష్యాన్ని 18.1 ఓవర్లలో 5 వికెట్ల తేడాతో ఛేదించి విజయం సాధించింది. అరవింద్ మోహన్ 60 బంతుల్లో 1 సిక్స్, 6 ఫోర్లతో అజేయంగా 67 పరుగులు చేసి విజయంలో కీలక పాత్ర పోషించాడు. 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇది నిర్ణయాత్మక మ్యాచ్. ఈ విజయం ఫిన్‌లాండ్‌కు 2-1 తేడాతో సిరీస్‌ను అందించింది.39 ఏళ్ల మహేష్ తాంబే 2021లో ఫిన్‌లాండ్ తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇప్పటివరకు అతను 28 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి మొత్తం 28 వికెట్లు పడగొట్టాడు.

# 95 ఏళ్ల రికార్డు పై కన్నేసిన శుభమన్ గిల్

భారత్-ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో భారత యువ సంచలనం శుభమన్ గిల్ పరుగుల సునామీ సృష్టిస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన 4 టెస్టుల్లో 8 ఇన్నింగ్స్‌లలో ఏకంగా 722 పరుగులు సాధించి ఈ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇక్కడితో ఆగకుండా ఇప్పుడు 95 ఏళ్ల నాటి డాన్ బ్రాడ్‌మాన్ అజేయ టెస్ట్ రికార్డును బద్దలు కొట్టేందుకు రెడీ అవుతున్నాడు. సిరీస్‌లోని చివరి టెస్టులో రెండు అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడితే, క్రికెట్ చరిత్రలో ఎవరికీ సాధ్యం కాని ఘనతను గిల్ సాధించగలడు. అంటే, ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా డాన్ బ్రాడ్‌మాన్‌ను వెనక్కి నెట్టి చరిత్ర సృష్టిస్తాడు. ఇంగ్లాండ్‌తో ఓవల్‌లో జరిగే చివరి టెస్ట్‌లో శుభమన్ గిల్ ఒకసారి కాదు, ఏకంగా నాలుగు సార్లు డాన్ బ్రాడ్‌మాన్‌ను అధిగమించే అవకాశం ఉంది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక సిరీస్‌లో అత్యధిక పరుగులు (974) సాధించిన రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన దిగ్గజ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మాన్ పేరిట ఉంది. ఈ రికార్డును ఆయన 1930లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన యాషెస్ సిరీస్‌లో నెలకొల్పారు. ఇప్పుడు శుభమన్ గిల్ ఈ 95 ఏళ్ల పాత రికార్డును బద్దలు కొట్టడానికి కేవలం 253 పరుగులు దూరంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ప్రస్తుత సిరీస్ చివరి టెస్ట్‌లో గిల్ ఈ అద్భుతాన్ని చేయగలడు. ఒకవేళ శుభమన్ గిల్ ఈ రికార్డును సాధిస్తే, ఓవల్ టెస్ట్‌లో అతను మొత్తం 4 సార్లు డాన్ బ్రాడ్‌మాన్ రికార్డులను బద్దలు కొట్టినట్లు అవుతుంది.ఒక టెస్ట్ సిరీస్‌లో బ్యాట్స్‌మెన్ చేసిన అత్యధిక పరుగులు 974. ఇది డాన్ బ్రాడ్‌మాన్ పేరుతో ఉంది. అయితే, గిల్ ఈ రికార్డును చేరుకోవడానికి ముందు, డాన్ బ్రాడ్‌మాన్ సృష్టించిన మరో మూడు పరుగుల రికార్డులను కూడా దాటాల్సి ఉంటుంది. డాన్ బ్రాడ్‌మాన్ 1934లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన యాషెస్ సిరీస్‌లో 758 పరుగులు సాధించారు. ఆ తర్వాత, 1931-32లో సౌత్ ఆఫ్రికా జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వచ్చినప్పుడు డాన్ బ్రాడ్‌మాన్ 806 పరుగులు చేశారు. మళ్ళీ 1936-37లో ఇంగ్లాండ్ జట్టు యాషెస్ కోసం ఆస్ట్రేలియాకు వచ్చినప్పుడు, డాన్ బ్రాడ్‌మాన్ ఆ సిరీస్‌లోని 5 టెస్టుల 9 ఇన్నింగ్స్‌లలో 810 పరుగులు చేశారు.శుభమన్ గిల్ టార్గెట్ డాన్ బ్రాడ్‌మాన్ 974 పరుగుల రికార్డును ఛేదించడమే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు కూడా అతడు అలా చేయాలని ఆశిస్తున్నారు. అయితే, గిల్ ఆ మార్కును అందుకుంటున్నప్పుడు, డాన్ బ్రాడ్‌మాన్ గతంలో సృష్టించిన మరో 3 రికార్డులను కూడా బద్దలు కొట్టబోతున్నాడని అర్థం. అంటే, ఇంగ్లాండ్‌తో ఓవల్‌లో జరిగే చివరి టెస్ట్‌లో గిల్ కేవలం 2 ఇన్నింగ్స్‌లు ఆడినప్పటికీ, బ్రాడ్‌మాన్ పరుగుల రికార్డులను 4 సార్లు బద్దలు కొట్టే అవకాశం ఉంది.ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో శుభమన్ గిల్ 4 టెస్టుల 8 ఇన్నింగ్స్‌లలో 90.25 సగటుతో 722 పరుగులు సాధించాడు. ఇందులో 4 సెంచరీలు కూడా ఉన్నాయి. అతని మిగిలిన ఇన్నింగ్స్‌లు కూడా అదే దూకుడుతో ఉంటే, బ్రాడ్‌మాన్ ప్రపంచ రికార్డు అయిన 974 పరుగుల మార్కును మరింత దగ్గరవుతాడు. అయినప్పటికీ, ఇంకా అవకాశం ఉంది. ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగుల రేసులో తన కంటే 4 సార్లు ముందున్న బ్రాడ్‌మాన్‌ను గిల్ ఎన్నిసార్లు అధిగమిస్తాడో చూడాలి. ఒకటి, రెండు, మూడు లేదా మొత్తం 4 సార్లు అలా చేసి 95 ఏళ్ల ప్రపంచ రికార్డును బద్దలు కొడతాడా అనేది ఆసక్తికరంగా మారింది.



# టెస్ట్ క్రికెట్‌లో రికార్డుల వర్షం కురిపిస్తున్న జడేజా



రవీంద్ర జడేజా మోకాలికి 2022 ఆగస్టులో గాయం అయింది. కానీ, ఇప్పుడు ఆయన పూర్తిగా కోలుకుని, టీమిండియాలోకి తిరిగి వచ్చి దాదాపు రెండున్నరేళ్లు అవుతోంది. తిరిగి వచ్చినప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో జడేజా ప్రదర్శన గురించి మాత్రమే అందరూ మాట్లాడుకుంటున్నారు. పరుగులు, వికెట్లు, హాఫ్ సెంచరీలు.. ఇలా ఎన్నో రికార్డుల్లో ఆయన పేరు ముందున్నాయి. గాయం నుంచి కోలుకున్నాక జడేజా పెద్ద పెద్ద ఆటగాళ్లపైనే పైచేయి సాధించడం విశేషం. 2022 ఆగస్టులో గాయపడిన జడేజా, 5 నెలలు ఆటకు దూరమయ్యాడు. 2023 ఫిబ్రవరిలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీతో మళ్ళీ టీమిండియాలోకి వచ్చాడు. గాయం తర్వాత ఎంత బాగా ఆడతాడో, దానికి ట్రైలర్‌గా రంజీ ట్రోఫీలో ఒక మ్యాచ్ ఆడాడు. తమిళనాడుతో జరిగిన ఆ మ్యాచ్‌లో 8 వికెట్లు తీశాడు. అందులో 7 వికెట్లు ఒకే ఇన్నింగ్స్‌లో వచ్చాయి.ఆ ట్రై మ్యాచ్‌లో బాగా ఆడిన జడేజా, టీమిండియా తరఫున టెస్ట్ క్రికెట్‌లో బరిలోకి దిగినప్పుడు కూడా తన పవర్ ఏ మాత్రం తగ్గలేదని నిరూపించాడు. గాయం నుంచి తిరిగి వచ్చి రెండేళ్లకు పైగా అవుతోంది. ఈ సమయంలో ఎప్పుడూ తన ప్రదర్శనలో తగ్గలేదు. గాయం తర్వాత అతని ఆటలో స్థిరత్వం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ స్థిరమైన ప్రదర్శన వల్ల రవీంద్ర జడేజాకు చాలా లాభం చేకూరింది. గాయం నుంచి తిరిగి వచ్చాక టెస్ట్ క్రికెట్‌లో ఆయన మూడో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్, రెండో అత్యంత విజయవంతమైన బౌలర్. అత్యధిక అర్ధ సెంచరీలు సాధించడంలో రెండో స్థానంలో ఉన్నాడు. ఒక మ్యాచ్‌లో 10 వికెట్లు తీసిన వారిలో నెంబర్ వన్గా ఉన్నాడు. అంతేకాదు, జడేజా ఇప్పుడు టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో కూడా నెంబర్ 1గా నిలిచాడు.2022 ఆగస్టులో గాయం నుంచి కోలుకున్న తర్వాత రవీంద్ర జడేజా టెస్ట్ క్రికెట్‌లో 24 మ్యాచ్‌లు ఆడాడు. వాటిలో 1301 పరుగులు చేయడంతో పాటు 88 వికెట్లు తీశాడు. ఈ సమయంలో ఆయన 11 సార్లు అర్ధ సెంచరీకి పైగా స్కోర్లు సాధించాడు (2 సెంచరీలు కూడా ఉన్నాయి). అలాగే, 2 సార్లు ఒకే టెస్ట్ మ్యాచ్‌లో 10 వికెట్లు తీసి అద్భుతం చేశాడు. గాయం నుంచి తిరిగి వచ్చిన తర్వాత, రవీంద్ర జడేజాను టెస్ట్ క్రికెట్‌లో ఆపడం కష్టంగా మారింది. అతని బ్యాటింగ్ సగటు విరాట్ కోహ్లీ, ట్రావిస్ హెడ్, బాబర్ అజామ్, మార్నస్ లబుషేన్, కేఎల్ రాహుల్, బెన్ స్టోక్స్ వంటి గొప్ప ఆటగాళ్ల కంటే మెరుగ్గా ఉంది. అలాగే, అతని బౌలింగ్ సగటు కూడా మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్, మార్క్ వుడ్, క్రిస్ వోక్స్, బెన్ స్టోక్స్ వంటి బౌలర్ల కంటే తక్కువగా ఉంది.

# భారత మహిళా చెస్‌లో నూతన అధ్యాయం

జార్జియాలోని బటూమిలో జరిగిన ఫిడే ప్రపంచ కప్ 2025 ఫైనల్స్‌లో 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్ భారత చెస్ చరిత్రలో అద్భుతమైన అధ్యాయాన్ని లిఖించింది. ఈ చారిత్రాత్మక విజయంతో కేవలం ఒక టైటిల్ గెలవడమే కాకుండా.. భారత మహిళా చెస్‌కు సరికొత్త దిశానిర్దేశం చేసింది. దివ్య సాధించిన ఈ విజయం మహిళా చెస్ రంగంలో మరింత మంది యువ ప్రతిభావంతులకు స్ఫూర్తినిస్తుందని గ్రాండ్ మాస్టర్ ఆర్బీ రమేష్ అభిప్రాయపడ్డారు.దివ్య దేశ్‌ముఖ్ ఫిడే మహిళల ప్రపంచ కప్ 2025 టైబ్రేకర్స్‌లో దిగ్గజ క్రీడాకారిణి కోనేరు హంపిని ఓడించి, ఈ టైటిల్‌ను గెలిచిన మొదటి భారతీయురాలిగా నిలిచింది. అంతే కాదు ఆమె దేశానికి 88వ గ్రాండ్‌మాస్టర్‌గా అవతరించింది. ఈ ఘనత సాధించిన నాలుగో భారతీయ మహిళగా (కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక, ఆర్. వైశాలి తర్వాత) ఆమె చరిత్ర సృష్టించింది.ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ పూర్తిగా భారతీయ క్రీడాకారిణుల మధ్య జరిగింది. ఇది భారతీయ చెస్ క్వీన్ కోనేరు హంపి, నాగ్‌పూర్ నుంచి వచ్చిన యువ ఛాలెంజర్ దివ్య దేశ్‌ముఖ్ మధ్య జరిగింది. రాపిడ్ గేమ్స్‌లో ఒక డ్రా కాగా.. రెండో గేమ్‌లో దివ్య నల్లపావులతో అద్భుత విజయాన్ని సాధించింది. వరల్డ్ నంబర్ 5, ప్రస్తుత వరల్డ్ రాపిడ్ ఛాంపియన్ అయిన కోనేరు హంపి చేసిన చిన్న పొరపాట్లను దివ్య తెలివిగా ఉపయోగించుకుంది."దివ్య దేశ్‌ముఖ్ టాన్ జోంగ్యీ, హారిక, ఇప్పుడు హంపిని ఓడించింది. ఈ విజయం సాధించడానికి ఆమె అత్యుత్తమ ఆటగాళ్లను ఓడించింది" అని ప్రపంచ చెస్‌లో అత్యంత గొప్ప కోచ్‌లలో ఒకరైన గ్రాండ్‌మాస్టర్ ఆర్‌బీ రమేష్ మైఖేల్‌తో ప్రత్యేకంగా మాట్లాడుతూ అన్నారు. ఇంత చిన్న వయస్సులో ఈ విజయాన్ని సాధించడం నిజంగా అద్భుతమన్నారు. అనేక మంది భారతీయ చెస్ ప్రతిభావంతుల ఎదుగుదలను పర్యవేక్షించిన రమేష్.. దివ్యలో వచ్చిన మార్పు పట్ల గర్వం వ్యక్తం చేశారు. ఆమె ఇక కేవలం దూకుడుగా ఆడే క్రీడాకారిణి కాదన్నారు. ఆమె ఇప్పుడు పటిష్టమైన స్థానాలను ఆడుతోంది, ఎండ్‌గేమ్‌లను అన్వేషిస్తోందని చెప్పారు. ఒక యూనివర్సల్ ప్లేయర్‌గా మారుతోందని.. ఇది పరిపక్వతకు నిదర్శనమని కొనియాడారు. ఫిడే మహిళల ప్రపంచ కప్ 2025 విజేతగా దివ్య దేశ్‌ముఖ్ 50,000 డాలర్లు (సుమారు ?41.6 లక్షలు) ప్రైజ్ మనీ గెలుచుకుంది. రన్నరప్‌గా నిలిచిన కోనేరు హంపికి 35,000 డాలర్లు (సుమారు ?29.1 లక్షలు) లభించాయి. అయితే ఓపెన్ విభాగంలో విజేతకు 110,000 డాలర్లు లభిస్తుండగా.. మహిళా విభాగంలో సగం కంటే తక్కువ ప్రైజ్ మనీ ఉండటం గమనార్హం."టై-బ్రేక్‌లో, ఆట ఏ వైపుకైనా వెళ్లి ఉండవచ్చు, ఎందుకంటే ఇద్దరూ మంచి ఆటగాళ్లు, చాలా అలసిపోయారు. ఎవరైనా కుప్పకూలి తప్పులు చేసే అవకాశం ఉందని రమేష్ వ్యాఖ్యానించారు. "కాబట్టి దివ్య తన ఆలోచనలను అదుపులో ఉంచుకుని, చివరి తప్పు చేయకపోవడం చాలా మంచి విషయం. అటువంటి పెద్ద టోర్నమెంట్‌లో, కీలకమైన ఆటలో ఇది చాలా ముఖ్యం." అని పేర్కొన్నారు. ఆమె విజయం భారత చెస్ చరిత్రలో ఒక ముఖ్యమైన మలుపు అని కోచ్ రమేష్ స్పష్టం చేశారు.ఇంతకు ముందు కేవలం ముగ్గురు భారతీయ మహిళలు మాత్రమే గ్రాండ్ మాస్టర్ టైటిల్ ను సాధించారని.. ఇప్పుడు ఒక టీనేజర్ ఈ ఘనతను సాధించిందని కోచ్ రమేష్ వెల్లడించారు. ఇది ఒక కీలక క్షణమని.. కేవలం వ్యక్తిగత మైలురాయి మాత్రమే కాదని, దేశంలో మహిళా చెస్‌కు ఒక జ్యోతిని వెలిగించిన క్షణమని ప్రశంసలు కురిపించారు. ఏళ్లుగా పురుషుల విభాగంలో గుకేష్, అర్జున్, ప్రజ్ఞానంద వంటి



టీనేజ్ సంచలనాలను భారత్ తయారు చేసింది. అయితే రమేష్ చెప్పినట్లుగా, మహిళల విభాగంలో అలాంటి స్ఫూర్తి కనిపించలేదు. "ఈ విజయం ఆ పరిస్థితిని మార్చగలదు," అని ఆయన అన్నారు. ఇది ఎక్కువ మంది బాలికలను 18 ఏళ్లు నిండకముందే గ్రాండ్‌మాస్టర్‌లుగా మారాలని కలలు కనేలా ప్రోత్సహిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అహ్మదాబాద్‌లో ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌గా నిలవడం నుంచి బుడాపెస్ట్‌లోని చెస్ ఒలింపియాడ్‌లో బంగారు పతకానికి సహకరించడం వరకు, దివ్య ఎదుగుదల స్థిరంగా, అద్భుతంగా ఉంది. అయితే, బటూమి 2025 ఆమెకు ఒక పట్టాభిషేకం లాంటిది. ఒక ప్రపంచ కప్ ఛాంపియన్, ఒక గ్రాండ్‌మాస్టర్, ఒక టీనేజ్ ట్రెయిల్‌బ్లేజర్‌గా దివ్య దేశ్‌ముఖ్ కేవలం ఒక ట్రోఫీని గెలవడమే కాకుండా - కొత్త తలుపులను తెరిచింది.


# మహావతార్ నరసింహ అద్భుతం

ప్రస్తుతం భారతీయ బాక్సాఫీస్ వద్ద పురాణగాథలకు మంచి డిమాండ్ ఉంది. తెలిసిన కథే అయినా ఆసక్తికరంగా తీర్చిదిద్ది అందిస్తే ప్రేక్షకులు ఆదరిస్తున్నారని ఇటీవల పలు సినిమాలు నిరూపించాయి. ఇప్పుడు ఇదే బాటలో పయనిస్తోంది 'మహావతార్ నరసింహ', ప్రముఖ నిర్మాణసంస్థ హోంబలే ఫిల్మ్స్ నుంచి వచ్చిన ఈ విజువల్ వండర్‌కు చిన్నా, పెద్దా అందరూ ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా 3డీలో సరికొత్త అనుభూతిని పంచుతోంది. తాజాగా మూవీని చూసిన అగ్ర కథానాయకుడు ప్రభాస్ చిత్ర బృందాన్ని మెచ్చుకున్నారు. పవర్‌ఫుల్ విజన్‌తో 'మహావతార నరసింహ'ను వాస్తవంలోకి తీసుకొచ్చిన హోంబలే ఫిల్మ్స్‌కు శుభాకాంక్షలు. సినిమా నాకెంతో నచ్చింది. యానిమేషన్ రూపంలో తీర్చిదిద్దిన యాక్షన్ సన్నివేశాలు, కథాగమనం అద్భుతంగా ఉన్నాయి. ఈ అపురూప విజయం సాధించిన దర్శకుడు అశ్విన్‌కుమార్, చిత్ర బృందానికి అభినందనలని పేర్కొన్నారు. ప్రభాస్ పోస్ట్‌కు హోంబలే చిత్రబృందం స్పందించింది. సినిమాపై ఆయన అభిప్రాయంపై కృతజ్ఞతలు తెలిపింది.




# ఉస్తాద్ భగత్ సింగ్ క్లైమాక్స్ పార్ట్ పూర్తి

పవన్ కల్యాణ్ అభిమానులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఒకటి. పవన్ కల్యాణ్ - హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న ఈ సినిమా షూటింగ్ అప్‌డేట్‌ను నిర్మాణసంస్థ తాజాగా షేర్ చేసింది. దీని -క్లైమాక్స్ పూర్తయినట్లు- తెలిపింది. పవన్ కల్యాణ్ ఎంతో అంకితభావంతో దీని షూటింగ్‌లో పాల్గొన్నారంటూ ఆయనకు కృతజ్ఞతలు చెప్పింది. ఎన్నో భావోద్వేగాలతో కూడిన ఉస్తాద్ భగత్‌సింగ్ క్లైమాక్స్ పూర్తయింది. నబకాంత మాస్టర్ పర్యవేక్షణలో యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరిగింది. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎంగా బాధ్యతలను నిర్వర్తిస్తూనే.. మరోవైపు 'హరి హర వీరమల్లు' ప్రచారంలో పవన్ కల్యాణ్ భాగమయ్యారు. అదే మెరుపు వేగంతో 'ఉస్తాద్ భగత్‌సింగ్' షూటింగ్‌లో కూడా పాల్గొన్నారు. ఇది ఆయన అంకితభావానికి, కష్టపడి పనిచేసే స్వభావానికి నిదర్శనమని నిర్మాణ సంస్థ తెలిపింది ఈ విషయాన్ని తెలుపుతూ సెట్‌లో పవన్, హరీశ్ శంకర్‌ల ఫొటోను పంచుకుంది. గబ్బర్ సింగ్' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో రానున్న చిత్రం కావడంతో దీనిపై సినీప్రియులు ఎన్నో అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, స్పెషల్ వీడియోలు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. ఇక పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.




# కింగ్డమ్ నుంచి రగిలే రగిలే లిరికల్ సాంగ్




## విడుదల
## తమిళంలో వాయిస్ ఓవర్ ఇచ్చిన సూర్య

విజయ్ దేవరకొండ ప్రధానపాత్రలో రానున్న 'కింగ్డమ్' గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కింది. భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా కనిపించనున్నారు. జులై 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా 'రగిలే రగిలే' అంటూ సాగే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు 'మృత్యువు జడిసేలా.. శత్రువు బెదిరేలా..పద పద..' అనే పవర్‌ఫుల్ లిరిక్స్‌ను కృష్ణకాంత్ రాయగా.. సిద్ధార్థ్ బస్రూర్ ఆలపించారు. ఈసందర్భంగా చెన్నైలో ప్రీ రిలీజ్ ప్రెస్‌మీట్‌ను ఏర్పాటు-చేశారు. అందులో విజయ్ మాట్లాడుతూ హీరో సూర్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టీ-జర్‌కు వాయిస్ ఓవర్ ఇస్తారా అని అడగ్గానే అంగీకరించారని తెలిపారు. కింగ్డమ్' కథ అనుకోగానే దీన్ని తమిళంలో కూడా కచ్చితంగా విడుదల చేయాలని భావించాం. ఈ సినిమా విడుదలకు ముందు ముఖ్యంగా ఇద్దరికి కృతజ్ఞతలు చెప్పాలి. వారిలో ఒకరు హీరో సూర్య. నాకు మొహమాటం ఎక్కువ. ఎవరిని సాయం అడగలేను. 'కింగ్డమ్' తమిళ టీజర్‌కు సూర్య వాయిస్ ఇస్తే బాగుంటుందని దర్శకుడు తెలిపారు. నేను ఈ మాట అడగ్గానే సూర్య ఓకే చెప్పారు. ఆయన పవర్‌ఫుల్ వాయిస్ టీజర్‌ను మరింత పవర్‌ఫుల్‌గా చేసింది. థాంక్యూ సూర్య అన్న అని అన్నారు. ఇక రెండో వ్యక్తి మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్.. అతడు ఈ సినిమాకు ప్రాణం పెట్టాడు. ఇప్పటికీ దీని పనుల్లోనే బిజీగా ఉన్నాడు. అతడిని కిడ్నాప్ చేసి నాతోపాటే ఉంచుకోవాలని ఉంది. ఈ సినిమా విషయంలో నేను చెప్పిన అప్‌డేట్స్ కంటే అనిరుధ్ చెప్పినవే వైరల్ అయ్యాయి. ఇటీ-వల జరిగిన ఈవెంట్‌లో కూడా ఈ చిత్రం మా అందరికీ మైల్‌స్టోన్ అవుతుందని అనిరుధ్ చెప్పాడు. ఆ మాటనే ఎంతోమంది షేర్ చేశారు. మరో రెండు రోజుల్లో 'కింగ్డమ్' మీ ముందుకురానుంది. మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను అని తెలిపారు.

# చందమామల కథ స్ఫూర్తితో విశ్వంభర

చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రానున్న సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర'కి సంబంధించిన ఆసక్తికర విషయాల కోసం చిరు అభిమానులతో పాటు- సినీప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా చిత్ర దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కొన్ని సంగతులు పంచుకున్నారు. దీని టీజర్ విడుదలయ్యాక 'అవతార్'కు కాపీ అంటూ వచ్చిన ట్రోల్స్‌పై మాట్లాడారు. టీజర్ నాకు నచ్చింది కాబట్టి నేను రిలీజ్ చేశాను. అందులో కనిపించిన పాప కాస్ట్యూమ్‌ను చూసి అందరూ నేను అవతార్ సినిమా కాపీ చేసి దాన్ని రూపొందించానని అన్నారు. టీజర్‌లో కనిపించిన కొండలు,ఆ పాప చెవులు చూసి అలా భావించారు. కానీ, కొండలను 'అవతార్' కంటే ముందు ఎన్నో సినిమాల్లో చూపించారు. ఇక చెవులు కూడా పెద్దగా ఉండడం గతంలో చాలా సినిమాల్లోని పాత్రల్లో చూపారు. నేను చందమామ కథలు చూసి స్ఫూర్తి పొంది అలా కాస్ట్యూమ్ డిజైన్ చేయించాను. అవతార్ చూసి కాపీ కొట్టాననే బదులు ఈ కథలను చూసి కాపీ కొట్టాను అంటే చాలా ఆనందించేవాడిని. చందమామ కథల్లో జ్వాలాదీపం అనే సిరీస్ ఉంటుంది. అందులో ఉన్నవే అవతార్‌లో చూపించారని అన్నారు. ఇందులో ఐదుగురు హీరోయిన్స్ ఉన్నారంటూ వార్తలు వస్తున్నాయి. మెయిన్ హీరోయిన్ త్రిష, సెకండ్ లీడ్ ఆషిక వాళ్లిద్దరు మాత్రమే ఉన్నారు. విడిగా నటీమణులు కొన్ని పాత్రల్లో కనిపిస్తారు. స్క్రీన్‌పై వీళ్లందరూ చాలా ఫ్రెష్‌గా ఉంటారు. వీఎఫ్ఎక్స్ వర్క్ కారణంగానే దీని విడుదల ఆలస్యమవుతుంది. ఇక ఇప్పటికే చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే ప్రకటించనున్నారు.




# సతీ లీలావతిగా లావణ్య త్రిపాఠి

లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి' తాతినేని సత్య ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. తాజాగా దీని టీ-జర్‌ను టీ-మ్ విడుదల చేసింది. సోషల్ మీడియాలో వచ్చే కౌంటర్స్, సరదాగా సాగే పంచ్‌లతో ఈ వీడియో నవ్వులు పూయిస్తోంది. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.



# తరుణ్‌కు హిట్ ఇచ్చిన నువ్వులేక నేను లేను..



2002లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అందమైన కుటుంభ ప్రేమకథ చిత్రం 'నువ్వు లేక నేను లేను'. హీరో తరుణ్‌కు మంచి బ్రేక్ ఇచ్చిన సినిమా ఇది. కానీ ఈ సినిమాలో అసలు మొదటగా మహేశ్ బాబు తో చేయాలనుకున్న విషయం ఆసక్తికరంగా మారింది. తాజాగా ఈ సినిమాకి దర్శకత్వం వహించిన కాశీ విశ్వనాథ్ ఒక ఇంటర్వ్యూలో ఈ ఆసక్తికర విషయం వెల్లడించారు.. సినిమా స్క్రిప్ట్ రెడీ అయిన తర్వాత, నిర్మాత సురేష్ బాబు ఈ కథను మహేశ్ బాబుతో చేద్దామా? అని అడిగారు. దానికి కాశీ విశ్వనాథ్ స్పందిస్తూ - 'మహేశ్ తో సినిమా అంటే ఇంకా ఆలస్యం అవుతుంది. ఆయన డేట్స్ కోసం పెద్ద లైన్ ఉంటుంది. ఇప్పటికే నాకు ఆలస్యమైంది. ఇదే తరుణ్‌కు బాగా సరిపోతుందని చెప్పారు. అలా చివరికి మహేశ్ బాబు అవకాశాన్ని వదిలివేయడంతో తరుణ్ ఛాన్స్ దక్కించుకున్నాడు. ఈ చిత్రం విడుదలై మంచి విజయాన్ని సాధించడంతో పాటు-, ఆయన కెరీర్‌కు మరో మైలురాయిగా నిలిచింది' అని తెలిపారు.. ఒక కథ, ఒక నిర్ణయం.. నటుడి భవిష్యత్తునే మార్చేస్తుంది అనడానికి ఇదే నిదర్శనం.

# వార్నర్‌కు బాహుబలి కిరీటం




డేవిడ్ వార్నర్.. క్రికెట్ అభిమానులకే కాదు.. సినీప్రియులకు ఎంతో ఇష్టమైన వ్యక్తి. తెలుగు సినిమా పాటలకు తనదైన ÷-టస్టైల్‌లో డ్యాన్స్ వేస్తూ అలరిస్తుంటారు. 'బాహుబలి' సినిమాపై ఆయన చేసిన వీడియోలు కూడా అప్పట్లో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ఇప్పుడీ క్రికెటర్‌కు మన దర్శకధీరుడు రాజమౌళి 'బాహుబలి' కిరీటాన్ని పంపనున్నారు. ఇండియన్ సినిమాను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లింది 'బాహుబలి'. ఈ చిత్రం విడుదలై 10 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో దీన్ని మరోసారి ప్రపంచ ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా డేవిడ్ గతంలో తాను ధరించిన బాహుబలి కాస్ట్యూమ్ లుక్స్‌ను తాజాగా మరోసారి పంచుకున్నారు. 'కిరీటం ఉన్న ఫొటో బాగుందా? లేని పిక్ నచ్చిందా?' అని క్యాప్షన్ పెట్టారు. దీనికి రాజమౌళి రిప్లై ఇచ్చారు. హాయ్ డేవిడ్.. మీరిప్పుడు మాహిష్మతి సామ్రాజ్యానికి నిజమైన రాజులా తయారవ్వండి. నేను ఈ కిరీటాన్ని పంపుతున్నానని అన్నారు. దానికోసం ఎదురుచూస్తుంటానని క్రికెటర్ చెప్పారు. 'మీరు ఆస్ట్రేలియాలో ఈ సినిమాను మరోసారి చూడండి' అని టీమ్ మరో కామెంట్ పెట్టింది. దీనికి వార్నర్ ఓకే అంటూ థంబ్ పెట్టారు. రెండు భాగాలుగా అలరించిన ఈ బ్లాక్‌బస్టర్ ఇప్పుడు ఒకే పార్ట్‌గా రానుంది. 'బాహుబలి: ది ఎపిక్ పేరుతో ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకురానుంది. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఇది విడుదల కానున్న విషయం తెలిసిందే.